Vol. I

No. 2

24th February, 1981.
(Tuesday)
5 Phalgun, 1902 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES. |
|---|---|
| Oral Answers to Questions. | .. 5 |
| Written Answers to Questions (Starred). | .. 22 |
| Election of Speaker. | .. 27 |
| Felicitations to Speaker. | .. 27 |
| Announcements : | |
| re : (1) Constitution of Business Advisory Committee. | .. 51 |
| re (2) Receipt of Amendments to the Motion of Thanks to Governor's Address. | .. 52 |
| re : (3) Arrest of the Sri N. Narasimha Reddy, M.L.A. | .. 52 |
| Point of Order : | |
| re : Postponement of Assembly Sessions from 16th to 20th February 1981. | .. 52 |
| Papers Laid on the Table. | .. 62 |
| Motion on Address by the Governor. | .. 63 |
| Appendix. | .. 78 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD.
1982

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : .. 1. Sri Ch. S. R. V. P. Murthy Raju.

2. Sri Kona Prabhakar Rao.

Panel of Chairmen : .. 1. Smt. D. Indira.

2. Sri A. Eswara Reddy.
3. Sri K. Govinda Rao.
4. Sri N. Ganapati Rao.
5. Sri P. Goverdhan Reddy.
6. Sri K. B. Siddaiah.

Secretary : .. Sri E. Sadasiva Reddy.

Joint Secretary : .. Sri D. L. Narasimham.

Deputy Secretary : .. Sri M. Ramanadha Sastry.

Assistant Secretaries: .. 1. Sri S. Purnananda Sastry.

2. Sri Md. Ghouse Khan.
3. Sri T. L. Balaram.
4. Sri M. Viswanatham.
5. Sri J. V. Ramana Murthy.
6. Sri P. Bashaiah.
7. Sri A. V. G. Krishna Murthy.
8. Sri M. Hanumantha Rao.
9. Sri K. Seshaiah.

Chief Reporter : .. Sri Habeeb Abdur Rahman.

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

~~Sixteenth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly~~

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 24th February, 1981.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Loosing of right eye sight of Kum. Bhagyavathi, student of Neredumetta Upper Primary School

1—

6539-Q.—Sarvasri M. Venkaiah Naidu (Udayagiri), M. Omkar, (Narasampet), Smt. M. Swarajyam (Thungathurthi), and M. Yerraiah Reddy (Bhadrachallam):—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Kumari Bhagyavati a student of Neredumetta Upper Primary School of Hyderabad has made a complaint with the Police of Malkajigiri Police Station and to the Government alleging that on account of the beating by a teacher of the same school her right eye was injured and later she lost her sight;

(b) if so, whether investigation was conducted into the said incident; if so, the findings of the enquiry;

(c) if not, the reasons therefor; and

(d) the action taken by the Government to restore the eye sight of the student ?

హోంశాఖామంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి:—(ఎ) కుమారిభాగ్యవతి తండ్రి శ్రీరాములు తన కుమార్తెను ఆమె తరగతి ఉపాధ్యాయిని అయిన శ్రీమతి బాలమణి ఒక చిన్న ఇనుప తీగెతో కొట్టడం మూలంగా ఆమె కంటి చూపు

* An asterisk before the name indicates confirmation by the Member.

పోయిందని ఆ సంఘటన జరిగిన తర్వాత 19 రోజులకు అనగా 8-5-80వ తేదీన ఫిర్యాదుచేశారు.

(బి) భారత శిక్షాస్మృతి 326వ విభాగం క్రింద 44/80 క్రైం నెంబరులో కేసు నమోదు చేసుకోబడి దర్యాప్తు చేయబడింది వేసవి సెలవులకు పాఠశాల మూసివేయబడినందున సదరు నిందితురాలైన ఉపాధ్యాయినిని ఆమె ఇంటి వద్ద కనుగొని అరెస్టుచేయడానికి వీలుపడలేదు. ఈ మధ్య కాలంలో, ఆమె 17-5-80 వ తేదీన సికిందరాబాదులోని అదనపు సెషన్సు జడ్జివారికోర్టు నుండి యాంటిసిపేటరీ బెయిలును పొందింది. అటుపిమ్మట దర్యాప్తు పూర్తిచేయబడి హైదరాబాదులోని జుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు (తూర్పు, ఉత్తర ప్రాంతపు) కోర్టులో కేసు నమోదుచేయబడింది. ఆ కేసు 25.2.81వ తేదీకి సాక్ష్యము తీసుకొనడా నికి గాను వాయిదా వేయబడిఉంది.

(సి) ఇది ఉత్పన్నం కాదు.

(డి) ఆ సంఘటన జరిగిన వెంటనే గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం మొదట సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తర్వాత సరోజినిదేవి ఆసుపత్రికి తరలించారు. ఆమెకు ఒక నెలా దిహేను రోజులపాటు చికిత్సచేసారు ఆ కాలంలో, సక్రమమైన వైద్య సహాయం అందజేయబడినప్పటికీ ఆమెకు కుడి కంటి చూపు పోయిందని తెలియజేయబడింది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :—కేసు నమోదు చేశారు. కోర్టులో విచారణలో ఉంది. డిపార్టుమెంటల్‌గా ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— టీచరును సస్పెండు చేశారు. డి.ఇ.ఓ ఎంక్వయిరీ చేసి ప్రిమఫేసీ కేసు ఉందని, ఇది ఎక్సిడెంటల్‌గా జరిగింది కనుక టీచరును సస్పెండు చేశారు కేసు పెట్టారు. కోర్టులో కేసు జరుగుతున్నది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇనుపచువ్వతో పంతులమ్మ పిల్లల్ని కొట్టడం ఇదే మొదటిసారి. ఆ అమ్మాయికి కన్ను చూపు పోయింది. అందుకు నష్టపరిహారం ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—వారు నష్టపరిహారం అడగలేదు. అయినా ప్రభుత్వం అవసరం అయిన సహాయం చేస్తుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—నష్టపరిహారం ఇవ్వడం ఒక విషయం కాని ఆ అమ్మాయికి కంటి చూపు పోయింది కనుక ప్రభుత్వం ఆమెను ప్రత్యేక కంటి నిపుణుల వద్దకు పంపించి ఆపరేషన్ చేయించి తిరిగి ఆమెకు కంటి చూపు వచ్చేట్టుగా చేయిస్తుందా?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి —ఆమెను ప్రభుత్వ కంటి ఆసుపత్రికి పంపించారు అక్కడ కంటి స్పెషలిస్టులు ఉన్నారు. వారు చికిత్స చేసి ప్రయత్నం చేసినా చూపు రాలేదు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా విచారిస్తున్నది అవకాశం ఉంటే ఇక్కడ మన రాష్ట్రంలో గాని లేక బయటి రాష్ట్రాలలో గాని పంపించి చికిత్స చేయించే విషయం ఆలోచించి చర్య తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్):— మంత్రిగారు తమ జవాబులో ఇన్‌ఫ్లుయన్స్ చేసే విధంగా చెప్పారు. ఏక్సిడెంటల్‌గా జరిగిన పొరపాటు అని చెపుతున్నారు. ఏ కేసులో అయినా మెస్సిరియా ముఖ్యం. ఈ కేసులో జుడిషియరీని ఇన్‌ఫ్లుయన్స్ చేసే విధంగా జవాబు చెప్పారు. దానివల్ల చివరకు ఆ బాలికకు నష్టం జరిగేట్లుగా కనిపిస్తున్నది. మంత్రిగారు ఏ ఆధారంగా ఏక్సిడెంటల్‌గా జరిగిందని, ఏ దర్యాప్తు చేసి ఆ నిర్ణయానికి వచ్చారు?

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :— ఆ టీచరు కూడా ఒక కన్నతల్లే. ఆ బాలిక కన్ను పోవాలని చేయదు. నిర్లక్ష్యం కావచ్చు. ఎంక్వయిరి జరగడం, ప్రియిమాఫాసీ ఉన్నట్లు కనుగొని కేసు పెట్టడం జరిగింది. కేసు కోర్టులో ఉంది. అందువల్ల లోతుగా పోవడం మంచిది కాదు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :— కేసు కోర్టులో ఉండడం వేరే విషయం. ఆమెకు చూపు వచ్చేందుకు వెంటనే ఏమి చర్యలు తీసుకున్నారు? ఆమెను ఆస్పత్రిలో చేర్పించి నిపుణులకు చూపించారా? ఆస్పత్రికి పంపితే ఎప్పుడు పంపించారు? ఆమెకు చూపు రావడం ముఖ్యం దానికి ఏమి చర్య తీసుకున్నారు.

శ్రీ కె. ప్రభాకర రెడ్డి:— ఈ సంఘటన జరగగానే రెండు గంటల లోపునే సరోజనీదేవి ఆస్పత్రికి ఆమెను హెడ్‌మాస్టరు పంపించారు. అక్కడి డాక్టర్ను, సివిల్ సర్జను చూడడం జరిగింది. అక్కడ నెం 15 రోజులు ఉంచి చికిత్స చేయడం జరిగింది. డిలే ఏమీ జరగలేదు.

శ్రీ పూల సుబ్బయ్య :— ఇనుపచువ్వతో కొడితే దెబ్బతగిలింది. చూపు తరువాత పోయింది. సరోజనీదేవి ఆస్పత్రిలో అని కాక వేరే ఆస్పత్రులకు నస్‌రీన్‌ను పంపించినట్లు ఈమెను కూడా పంపించాలి. ఆ విధంగా చర్యలు తీసుకోని ఇప్పటికైనా ఆ బాలికకు చూపు వచ్చేట్లు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? తగిన విధంగా వారికి నష్టపరిహారం కూడా ఇస్తుందా?

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :— నష్టపరిహారం ఇస్తాము. ఏ మాత్రం అవకాశం ఉన్నా చూపు తెప్పిస్తారు. సరోజిని దేవి ఆస్పత్రి మొత్తం భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని ఒక ప్రసిద్ధమైన కంటి ఆస్పత్రి. అక్కడ మంచి డాక్టర్లు ఉన్నారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అదే ఆస్పత్రిలో కుడి కన్నుకు బదులు ఎడమ కన్నును తీసివేశారు.

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :— దానిని ఒక ఉదాహరణగా తీసుకోకూడదు.

శ్రీమతి బి. ధనసూర్యవతి (నిడుమోలు) :— ఇది చాలా విచారకరమైన విషయం. పిల్లలు చదవుకోవడానికి స్కూలుకు వెడితే ఒక బిడ్డను దారుణంగా కొట్టడం వల్ల ఇది జరిగింది. బిడ్డను చువ్వతో గాని కర్రతో గాని రాష్ట్రవ్యాప్తముగా కొట్టడం అన్నది జరుగుతూ ఉంది. తప్పనిసరిగా నష్టపరిహారం ఇచ్చేలా చూడాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—నేను ఇదివరకే చెప్పాను. అన్ని విషయాలు ప్రభుత్వం చూస్తున్నది.

8-40 p. m. శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :—ఇది డిజేబుల్డ్ వారి ఇయర్. అటువంటి వారికి ఎంతో చేయాలని ప్రపంచ వ్యాప్తముగా చెప్పడం జరుగుతోంది. అయినప్పటికి కూడా ఇటువంటి సంఘటనలు ఎన్నో చూస్తున్నాము. విసుగుదలతో టీచర్సు పిల్లలను కొట్టడంవల్ల వారు ఆత్మహత్యలు చేసుకొన్న పరిస్థితులు కూడా వచ్చాయి. వీటిని అన్నింటిని సమగ్రంగా దర్యాప్తు జరిపించాలి. రెండవది గౌరవ సభ్యులు కన్ను వచ్చే మార్గం ఏదైనా చూడాలి. కాంపెన్సేషన్ ఇవ్వాలి అన్నారు. ముఖ్యమంత్రిగారి ఫండు నుంచి ఏమైనా ఫామిలి కాంపెన్సేషన్ ఇప్పించి కన్ను వచ్చే ప్రయత్నం చేసి ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—వారు తిరిగి రీఇటరేట్ చేస్తున్నారు. వారి ఆవేదన అర్థం అయింది. డిపార్టుమెంటు కేసు కోర్టులో ఉంది. ఒక అప్లికేషన్ పెట్టడం గాని, అడగడంగాని అ పేరెంట్సు చేయలేదు. నష్టపరిహారం అన్నది ప్రశ్న కాదు.

Sri Ch. Parasuram Naidu (Parvathipuram) :—In the course of investigation it was found that was occurrence was accidental and not intended; and in view of the context of teacher - pupil relationship there cannot be a bad intention to injure the girl. Would it not follow that there is no case made out under criminal law and no charge - sheet can lie at all. Other remidies may be there - compensation, etc. - all these are separate things. Would the Hon'ble Minister take immediate action to see that the charge-sheet is withdrawn and a criminal prosecution is made ?

శ్రీ బి. మచ్చీంద్రరావు (సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ ఎస్. సి.):—ఇది మల్కాజిగిరికి రెండు కిలో మీటర్ల దూరములో జరిగిన సంఘటన. హాస్పిటలు తీసుకు వెళ్లడానికి నాలుగు గంటల సేపు అయింది. హెడ్‌మాస్టరు మీద కఠిన చర్య తీసుకోమని నేను మనవి చేస్తున్నాను.

Sri M. Venkaiah Naidu :—A basic question arises. The cane which the teacher used is an iron cane- నిర్లక్ష్యము వల్లనో లేక పొరపాటు వల్లనో టీచర్సు కేన్ ఉపయోగించడం ఎప్పటినుంచి మొదలు పెట్టారు ? కనీసం ఈ సంఘటన దృష్ట్యా నయినా వెంకటరామిరెడ్డిగారు జోక్యం చేసుకొని ఈ కేన్ ఉపయోగింగడం నిలుపుదల చేస్తారా ? ఈ టీచర్‌కి ఖాగల్పూరు పోలీసులకు ఏమైనా సంబంధము ఉందా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—ఇదివరకే ఉత్తరువులు ఉన్నాయి. ఉపాధ్యాయులు అలా చర్య తీసుకోకూడదు. ఇది నిజంగా క్షమించరాని విషయం. ఒక అమ్మాయిని కొట్టబోతే ఆ అమ్మాయి ప్రక్కకు తప్పుకోవడం వల్ల ఈ అమ్మాయికి తగిలింది. అన్ని విషయాలు కోర్టులో డిసైడు అవుతాయి కాబట్టి ఇక్కడ ఇప్పుడు చెప్పడం న్యాయం కాదు.

మినిస్టరు స్పీకరు :—పిల్లలను అలా కొట్టకూడదని ఉత్తరువులు ఇస్తారా ?

Sri K. Prabhakar Rebdy:—Orders are already issued.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):—ఇల్లా కొట్టినదానికి ఆ టీచర్ ను డిపార్టుమెంటల్ గా సస్పెండు చేశారు అన్నారు. ఆమె జీతములో కొంత భాగం తగ్గింది ఈ అమ్మాయికి ఇప్పిస్తారా ? ఆమె ఉద్యోగములో ఉన్నంత కాలం ఆమె జీతములో కొంత భాగం తగ్గించి ఈ అమ్మాయికి ఇస్తారా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—కలక్టరుతో కూడా మాట్లాడాను. మూడు ఇంక్రిమెంట్లు విత్ డ్రా చేయబడ్డాయి.

శ్రీ పి. సుందరయ్య:—అలా చేయడం వల్ల ప్రభుత్వానికి లాభం చట్టానికి వ్యతిరేకంగా ఇలా కొట్టడం అన్యాయం. ఆమెను వార్నింగు ఇచ్చేది కాకుండా జీతములో కొంత భాగం-ఈ టీచర్ బ్రతికి ఉన్నంత కాలం, ఈ అమ్మాయి బ్రతికి ఉన్నంత కాలం-ఈ అమ్మాయికి నష్టపరిహారం శాశ్వతంగా ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందా ? ఇలా వీలుకావడానికి ఒక బిల్లు అయినా ప్రభుత్వం తెస్తుందా ?

Sri K. Prabhakar Reddy:—I do not know how far it is possible. Anyway, we will get it examine. తప్పనిసరిగా నష్టపరిహారం ప్రభుత్వం తరపున ఆమె తల్లిదండ్రులకు ఇవ్వబడుతుంది.

Giving Of Quarters To Govt. Employees On Hire Purchase Basis

2—

*6801–(J)–Q.—Sri M. Omkar:— Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the residents of Malakpet, Kaladera Madannapeta, Uppuguda, Udyoganar, Irrum-Manzil and Patigadda have been agitating for giving the quarters on hire purchase basis for the last several years;

(b) if so, the action taken by the Government in this regard;

(c) whether it is a fact that the Government withdrew the Memo. No. 1682/ Accommodation–B/78-2 dt. 12-1-79 by issuing another Memo 1682/Accom. B/78-10 dt. 16-6-80, thereby cancelled some facilities (i.e.) assuring the retired employees not to be vacated from their existing quarters; and

(d) if so, the reasons therefore. ?

న్యాయశాఖమంత్రి (శ్రీ ఇ. అయ్యపురెడ్డి):— ప్రభుత్వకాలనీల నివాసులు. అద్దె కొనుగోలు ప్రాతి పదికం పై ప్రభుత్వక్వార్టర్లను తమకు అమ్మ వలసిందిగా విన్నపం చేసుకొంటున్నారు.

(బి) ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారు.

(సి) అవునండి.

(డి) ఇప్పుడు ఉద్యోగంలోవున్న సిబ్బందికి వసతి కొరత గావున్న కారణంగా ప్రభుత్వం ఈ విషయాన్ని పునః పరిశీలించి, 12-1-1979 తేదిగల మెమోలలో జారీచేసిన ఉత్తరువులను రద్దు చేయాలని నిర్ణయించింది.

శ్రీ యం. ఓంకార్ :— "ఏ" కి సమాధానము చెపుతూ విజ్ఞప్తులను పరిశీలిస్తున్నాము అన్నారు. వెర్టిసెంటు క్వార్ట్సను ఏమిటంటే మనకు వాటి మీద వస్తున్న ఆదాయము కంటె మెయిన్‌టినెన్సు ఖర్చు పెరుగుతున్నది. ఆదాయము రు. 9 లక్షలు అయితే రు. 15 లక్షలు ఖర్చు అవుతున్నది. దీని దృష్ట్యా చూసి నప్పుడు ఉపయోగం లేదు. ఇస్తే లాభము ఉంది. ఆ విషయం ఆలోచిస్తారా? 'డి' కి సమాధానములో మిగతా సిబ్బందికి వసతి కొరతగా వున్న కారణంగా వారికి వసతి కల్పించేందుకు ఈ జి. వో ను ఉపసంహరించాము అన్నారు. మొత్తం 100 మందిలో 5 మంది ప్రభుత్వ ఉద్యోగస్తులకే క్వార్టర్సు ఇచ్చారు. మిగతా 95 మంది బైటనే ఉంటున్నారు. పెద్ద స్కేలులో వీరందరికి గృహవసతి కల్పించే ఏర్పాటు చేసుకోవాలి. ఆ జి. వోను ఉపసంహరించుకోవడం న్యాయం కాదు. ఆ జి. వోను అలాగే అమలులో ఉంచుతారా?

8-50 a. m. శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఈ విషయాలు వారు వినతి పత్రములో పెట్టారు. ఈ విషయములు అన్నీ పరిశీలనలో ఉన్నాయి. ఓంకార్ గారు పి.ఏ.సి. ఛైర్మన్, అన్యాక్రాంతము చేసే సమయములలో ప్రభుత్వము పాటించ వలసిన నిబంధనలు ఏవో కూడా వారికి తెలిసి ఉంటాయి. ఆ నిబంధనలు పాటించకపోయినట్లయితే ఆడిట్ అబ్జక్షన్సు చేస్తారు. రు 2 లక్షల ఆస్తిని అన్యాక్రాంతం చేసేదానికి విధిగా కేబినెట్ డెసిషన్ తీసుకోవలసి ఉంటుంది. అంతకు ముందు కొన్ని డిపార్టుమెంటులు వివరాలు సేకరించవలసి ఉంటుంది. అందువల్ల ఇది కొంతకాలం జరుగుతూ వచ్చింది. లాభం, ఆదాయం విషయం పైనాన్సు డిపార్టుమెంటు, ఆర్ అండ్ బి వారు అంతా పరిశీలన జరుపుతున్నారు. దీని ఇంప్లికేషన్సు మేము చూస్తున్నాము. కోర్టుకు వెళ్ళిన వారికి కోర్టులో మానవతా దృష్ట్యా వారిని ఎవిక్టు చేయవద్దని చెప్పారు. మేమో 15 మందికి ఎవిక్టు చేయమని చెప్పడం జరిగింది. దీని విషయంలో ఇప్పుడు మెరిట్స్‌లోకి పోవడం సముచితముగా ఉండదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— మెరిట్స్‌లోకి పోకూడదని మంత్రిగారు సలహా ఇస్తున్నారు. ఉద్యోగులు తాము రిటైర్ అయిన తరువాత ఆ ఇళ్ళు తమ స్వంతం కావనే అనుమానంతో, ఏరోజు ఎవిక్టు అయిపోతామో అన్న భయంతో కాలక్షేపం చేస్తున్నారు. కాబట్టి ఉద్యోగులు వుంటున్న అద్దె ఇళ్లను వారికి హైర్-పర్చేస్ బేసిస్ మీద ఇవ్వడానికి ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీస్తుందా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— పరిశీలనలో ఉందని చెప్పాను మెరిట్స్‌లోకి పోకూడదని కాదు. అన్ని నిబంధనలు పాటించకుండా అన్యాక్రాంతంచేస్తే ఆడిట్ అబ్జక్షన్ వస్తుంది. కనుక ఆర్.అండ్.బి డిపార్టుమెంటు పరిశీలనలో వుంది. ఫైనాన్స్ మరియు లా డిపార్టుమెంటులలో పరిశీలనకు రావాలి. వారి అభిప్రాయాలను సేకరించిన తరువాత కేబినెట్ లో డిసిషన్ తీసుకోవలసివుంటుంది.

ప్రభుత్వోద్యోగుల గురించి నాకు కూడా ఆదుర్దా వుంది. ప్రభుత్వానికి కూడా వుంది. ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగం, వారు కీలక స్థానాలలో ఉన్నారు, ఇంక్లూడింగ్ పై పిప వారిని గురించి ప్రభుత్వానికి తప్పక ఆలోచన వుంటుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—మేము అన్ని ప్రొసీజర్స్ ఫాలో అవుతాము, వాళ్లకు సహాయం చేస్తామని మా ప్రశ్నకు పాజిటివ్ గా సమాధానం చెపితే బాగుంటుంది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—వేరియస్ స్కీమ్స్ ఎగ్జామిన్ చేస్తున్నాము, ఇంప్లికేషన్స్ కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము ఏ విధమైన ఇంప్లికేషన్స్ ఉంటాయో ఉదాహరణకు చెపుతున్నాను. కర్నూలులో ఏ.బి.సి కేంప్స్ కట్టారు, వారు కూడా అడగవచ్చు అంతే కాకుండా ఒక ఆఫీసరుకు ఇచ్చినప్పుడు ఆయనతో సమానంగా గ్రేడ్ కలిగిన మరొక ఆఫీసరు తనకు కూడా అలాంటి వసతి కల్పించమని అడిగవచ్చు. అందువల్ల ఇది తొందరపడి నిర్ణయం చేసే విషయం కాదని చెప్తున్నాను.

శ్రీ యం వెంకయ్యనాయుడు:—మంత్రిగారు సమాధానం చెపుతూ చాలా ఇంప్లికేషన్స్ ఉన్నాయన్నారు. కాని ఇంతకుముందు వెయ్యి గృహాలను ఇదే పద్ధతి మీద ప్రభుత్వం అమ్మిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అప్పుడు అవన్నీ పరిశీలన జరపకుండా, ఇంప్లికేషన్స్ చూడకుండా ఒకళ్లకు అమ్మివేసారు ఇప్పుడు మిగతా వాళ్ళకు ఇవ్వడానికి అభ్యంతరం ఎందుకు. కర్నూలు మరియు నెల్లూరులో ఉండే పరిస్థితి వేరు, ఇక్కడి పరిస్థితి వేరు? ఎందువల్లనంటే జిల్లాలో వుండే క్వార్టర్సు ఏ కొద్ది మందిలో ఉంటాయి. కాబట్టి జిల్లాలతో దీనిని ముడిపెట్టడం సరైన విషయం కాదు. ఇంతకు ముందు లేని అభ్యంతరాలు ఇప్పుడెందుకు వస్తున్నాయి? పాజిటివ్ గా మీ ఇంప్లికేషన్స్ అన్నీ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ప్రభుత్వం అమ్మలేదు. హౌసింగ్ బోర్డు అట్లా చేస్తుంది. హౌసింగ్ బోర్డు ఈజ్ ఎ డిఫరెంట్ స్టాట్యుటరీ అథారిటీ, హౌసింగ్ బోర్డు వాళ్లు అలాట్ చేసారు. ఇప్పుడు అనేక హౌసింగ్ స్కీమ్సు తీసుకురావాలని ప్రభుత్వ దృష్టిలో వుంది. రిటైర్ అయిన ఆఫీసర్సుకు గృహ వసతి కల్పించడానికి ఎలాంటి స్కీమ్సు తీసుకురావాలని విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్స్ అనేదికూడా పరిశీలనలో వుంది. దాని గురించి కూడా ప్రభుత్వం పూర్తిగా జాగ్రత్తతో పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వేదాంతరావు (దుగ్గిరాల) :— సుప్రీంకోర్టు తీర్పు కూడా వచ్చింది. ఇవన్నీకూడా ఏ రూపంలో వున్నా గవర్నమెంట్ ఏజన్సీలే, కొంత మంది మంత్రులకు, మాజీ మంత్రులకు తన ఇష్టం వచ్చినట్లు హౌసింగ్ బోర్డు అలాట్ చేయడం అనేది జరుగుతున్నది. కాని నాలుగవ తరగతి, మూడవ తరగతి

ఉద్యోగులకు ఏమైనా లాభం వచ్చేట్లు ప్రభుత్వం చేస్తుందా లేదా ? హౌసింగ్ బోర్డు మీద వంక పెట్టడం అన్నది కేవలం కొంటెతనమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— హౌసింగ్ బోర్డుకూ, ప్రభుత్వానికి వ్యత్యాసం లేదంటే నేను ఏం చెప్పగలను ?

శ్రీ పూల సుబ్బయ్య :— హౌసింగ్ బోర్డుతో ప్రభుత్వం, ముఖ్య మంత్రి గారు నెగోషియేట్ చేసి వాళ్ళకు గృహాలు వచ్చేట్లు చేయడం జరిగింది. ఇక్కడ ఉద్యోగం చేసి ఇక్కడే రిటైర్ అయిన వాళ్ళ పిల్లలు ఒకవేళ వాళ్ళ ప్రాంతానికి పోతే అక్కడ నేటివిటీ పోతుంది. కాబట్టి ఇక్కడ ఉద్యోగం చేసి రిటైర్ అయిన ఉద్యోగులకు గృహాలు ఇవ్వకపోతే వాళ్ళ గతి ఏమి కావాలో ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఆలోచన చేస్తున్నాం. ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ క్రింద వివిధ స్కీములు పరిశీలనలో వున్నాయి. అందులోనూ ప్రభుత్వోద్యోగులు కీలక స్థానాలలో ఉన్నారు. వాళ్ళకు కావలసిన స్కీమ్సు వారికి తెలియనివి కావు, వారు అశక్తులు కారు.

శ్రీ పూలసుబ్బయ్య :— 1956 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉద్యోగులు ఇక్కడికి వచ్చారు, వాళ్ల పిల్లలు ఇక్కడ నేటివిటీ ఎక్వైయిర్ చేసుకుంటున్నారు గృహాలు లేకుండా పోతే నేటివిటీకి కష్టం అవుతుంది, ఉద్యోగాలకు కూడా ఇబ్బంది వస్తుంది, కాబట్టి వాళ్లకు హౌసెస్ ఇవ్వకుండా మీరు తప్పించుకోలేరు కదా.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— సుబ్బయ్యగారి సలహా కూడా దృష్టికి ఉంచుకొంటాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— ఈ మధ్యనే కాలనీ వాసులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపారు. ప్రొసెషన్ తీసారు. వారి పట్ల ప్రజలలో సానుభూతి ఏర్పడింది. చట్టాలు, రూల్స్ వుండవచ్చు. కాని మానవత అనేది చాలా ముఖ్యమైంది. రూల్స్ మార్చాలంటే పెద్ద కష్టం కాదు. రాజు తలచుకొంటే దెబ్బలకు కొదవలేదు ఇంతకుముందే పరిశీలనలో వుంది గనుక త్వరగా చేయవచ్చు, హౌసింగ్ బోర్డుతో చేయించాలన్నా చేయించవచ్చు. కాని పరిశీలనలో వున్నాయి అంటే ఎన్ని సంవత్సరాలు అలా పరిశీలనలో ఉంటాయి ? వాళ్ళు కష్టాలు పడుతూనే వుంటారు. భయాందోళనలతో ఒక అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. వాళ్ళ బ్రతుకంతా అంతే. ఇక ఆందోళనలు చేస్తున్న వారికి మనం జీతాలు పెంచుతున్నాం, కాని పింఛన్‌దారులకు ఏమైనా పెంచుతున్నామా ? వీళ్ళు బ్రతకాలి ? ఎక్కువ రెంట్స్ ఇచ్చుకోవాలి. కాబట్టి రిటైర్ అయిన ఆఫీసర్లను తొలగించమని ఈ సభలో హామీ ఇవ్వాలని, వాళ్లలో ఉన్నటువంటి భయాందోళనను కూడా తొలగించాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— హౌసింగ్ బోర్డు ఒక రకంగా స్టాట్యుటరీ బాడీ, గవర్నమెంట్ ఆధీనం క్రింద ఉండేది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—నేను వేసిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ప్రశ్న వేసిన తరువాత దానికి సమాధానం చెప్పి తరువాత మరొకరు ప్రశ్న వేయాలి. ఏదైనా సబ్జక్టు అయితే దానిమీద 10 మంది మాట్లాడిన తరువాత సమాధానం చెపుతారు. రెండు ప్రశ్నలు జోడించి సమాధానం చెప్పడం అనేది నేను ప్రథమంగా చూస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—జి. ఓ. ఎమ్. ఎస్. నం 180-ది. 28-12-74 న జారీ చేశారు. యాకుత్‌పూరాలోను, దోమలగూడాలోను ఉన్న గవర్నమెంట్ క్వార్టర్సు హౌసింగ్ బోర్డు తీర్మానం ప్రకారం అమ్మడం కోసం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ యిచ్చిన జి. ఓ. హౌసింగ్ బోర్డు స్టాట్యుటరి బాడి. అయినప్పటికి అది చేస్తున్న నిర్ణయాలకు చట్టరూపం యిచ్చే అధికారం గవర్నమెంట్‌కు వున్నది. ఇంప్లికేషన్స్ ఏమి వున్నప్పటికి ఖచ్చితంగా ఒక హామీ యిస్తారా ? అన్ని ఇంప్లికేషన్స్ పరిశీలించిన తరువాత లీగల్ కాంప్లికేషన్స్ లేకుండా సరిచూసుకోడానికి రెండు నెలలు, మూడు నెలలు తీసుకోండి. 1981 సంవత్సరం జూన్ నెల లోపల ఫార్మాలిటీస్ కంప్లీట్ చేసి వారికి యివ్వడానికి నిర్ణయం తీసుకుంటారా ? 9-00 a. m.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—లక్ష్మీకాంతమ్మగారు చెప్పినట్లు ప్రభుత్వోద్యోగులు దీని విషయంలో ప్రొటెషన్ తీశారని విన లేదు. ఆర్థోపెడిక్ హాస్పటల్‌ను అప్‌గ్రేడ్ చేసి వారికి యిస్తారనే విషయంలో ప్రొటెషన్ తీశారనే అభిప్రాయం. లక్ష్మీకాంతమ్మగారు చెప్పిన అభిప్రాయాలను సలహాలను జ్ఞాపకంలో పెట్టుకుంటాను. ఓంకార్ గారు చెప్పిన దానికి సెపరేట్ క్వశ్చన్ వేస్తే బాగా ఉంటుంది. దానికి తగిన భోగట్టా లేదు పరిశీలనలో ఉన్నదని చెపుతున్నాను. పదే పదే హామి అన్నప్పుడు కాబినెట్ డెసిషన్ తీసుకోవలసి ఉంటుంది. కాబినెట్ యొక్క డెసిషన్ యాంటిసిపేట్ చేసి చెప్పడానికి వీలు లేదు. కాబినెట్ డెసిషన్ త్వరలో వస్తుందని అనుకుంటాను.

## Filling Up Of Vacancies Of Secondary Grade Teachers In Panchayat Samithis

3—

*7713-Q.—Sri Poola Subbaiah:— Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the State Government have decided to fill up the vacancies of the Secondary Grade Teachers existing in various Panchayat Samithis of the State kept vacant since abolition of Samithis; and

(b) if not, the reasons for the delay and how are the boys taught ?

విద్యాశాఖమంత్రి (శ్రీ భవనం వెంకట్రామ రెడ్డి):— అవునండి. కాని గౌరవ సభ్యులు అనుకున్నట్లు సమితులు రద్దు కాలేదు.

(ఆ) ఉత్పన్నము కాదు.

శ్రీ పూల సుబ్బయ్య:— సమితులు లేవని కాదు. సమితి అధ్యక్షుల పద్ధతి రద్దు అయిన తరువాత హయ్యర్ గ్రేడ్, సెకండరీ ఖాళీలు భర్తీ చేయకుండా అలాగే నిలబడి పోయినాయి. ప్రకాశం జిల్లాలో 100 సెకండరీ గ్రేడ్, 110 హయ్యర్ గ్రేడ్ ఉద్యోగాలలో ఖాళీలను ఆ సమితులలో భర్తీ చేయలేదు. విద్యార్థులకు బోధన లోపించింది. చాల కుంటువడింది. అది వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఖాళీలు ఉన్నా ఎందుకు ఉపాధ్యాయులను వేయలేదు.

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి:— సమితులను రద్దు చేసినప్పటినుంచి అని ప్రశ్న ఉండడంవల్ల ఆ మాట చెప్పడం జరిగింది. సమితి అధ్యక్షులను తీసివేసినప్పటి నుంచి అని ఉంటే బాగా ఉండేది. వారు చెప్పిన సమాచారం బట్టి ఒంగోలు జిల్లాలో గాని, ఇంకా ఎక్కడైనా గాని ఉన్నట్లయితే సమాచారం తెప్పించుకొని త్వరలో ఖాళీలు భర్తీ చేసే ఏర్పాటు చేస్తాము. 1973-74 వరకు సమితులలో రిక్రూట్‌మెంట్ ఆపాలనే బాన్ ఉండడంవల్ల జరగలేదు. డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీస్ కన్వీన్ చేయకపోవడంవల్ల ఆలస్యం జరిగింది. 1980 మేలో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు తప్పనిసరిగా ప్రతి జిల్లాలో ఖాళీలు భర్తీ చేయాలని చెప్పాము. జూన్ 1980 నాటికి భర్తీ చేయమని చెప్పడం జరిగింది. సుబ్బయ్య గారు చెప్పిన సమాచారం కరెక్టు అయినట్లయితే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎస్.టి.ఎస్.సి. కాండిడేట్స్ ఉర్దూ, హిందీ, తెలుగు టీచర్స్ - కమ్యూనల్ రొటేషన్‌లో యివ్వవలసి ఉన్నందున సరైన కాండిడేట్స్ లేనందు వల్ల ఖాళీలు ఉండడం జరిగింది. ఖాళీలు అలాగే ఉంచడమా, లేక టెంపరరీగా వేసుకోవడమా అనే విషయం ఆలోచన చేయవలసి వున్నది వారి కోసం వెయిట్ చేస్తూ కొన్ని ఖాళీలు అట్టే పెట్టడం జరుగుతున్నది.

శ్రీ కోరటాల సత్యనారాయణ (రేపల్లె) :— మంత్రిగారు తెలుగులో వ్రాసి వున్నది అంటున్నారు. ఇంగ్లీషులో ఇచ్చిన దానిలో "Whether the State Government have decided to fill up the vacancies of the Secondary Grade Teachers existing in various Panchayat Samithis of the State kept vacant since abolition of Samithis".

అందుచేత టెక్నికల్‌గా తీసుకోకూడదు. ప్రధానంగా సమితులలో స్థానిక సంస్థలలో చాల కాలంగా వేకెన్సీలు ఉన్నాయి. దానివల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. అనేక చోట్ల పంతుల్లు లేకుండా విద్యాలయాలు సమితులలో జిల్లా పరిషత్‌లలో కనబడుతున్నాయి. ఎంతకాలం పెడతారు? వెంటనే వేసే దానికి చర్య తీసుకుంటారా? 1980-81లో అదనంగా సెకండరీ గ్రేడ్ పోస్టులు యిచ్చారా?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—అంతకుముందు ఉండే జి. ఒ. ప్రకారం ఆపినప్పటికి తరువాత 1980 మే లో జిల్లా కలెక్టర్స్ అందరికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. సెలక్షన్ కమిటీస్ అన్నీ ఫిట్ అయినాయి. సెలక్టు చేసుకొని ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే సరిదిద్దుతామని చెప్పాను. ఎస్. సి., ఎస్. టి. కాండిడేట్స్ రాని చోట్ల వారి కోసం ఆ ఖాళీలు భర్తీ

చేయకుండా ఉంచడం జరిగింది. దానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు పరిశీలనలో ఉన్నదని మనవి చేశాను. వాటికి స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్ తెలిసినట్లయితే తప్పకుండా ఆ పోస్ట్ శాంక్షన్ చేయబడుతుంది.

శ్రీమతి జి. ధనసూర్యవతి :—సమితులలో విద్యావిధానం సరిలేకపోగా పై పెచ్చు టీచర్స్ లేకపోవడం జరుగుతున్నది. ఎస్.సి. ఎస్.టి., బి.సి. ల యొక్క విద్యా విధానం డెవలప్ కావాలని ప్రభుత్వం ఆదేశించింది. కాని ప్రతి స్కూల్‌లో టీచర్స్ కొరత ఉన్నట్లు గ్రామస్థాయిలో వినిపిస్తున్నది. విద్యా విధానం డెవలప్ అయితేగాని సమస్యలు తీరవు. జాప్యం ఎందుకు జరుగుతున్నది? ఖాళీగా ఉన్న చోట్ల క్రొత్తగా టీచర్సును వేసి ఈ కొరత తీరుస్తారా ?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—గౌరవసభ్యురాలి సూచన నోట్ చేయబడుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రకల్) :—సమితులలో రెండువందల మంది విద్యార్థులు వున్నా ఇద్దరే ఉపాధ్యాయులు వున్న ఉదాహరణలు వున్నాయి. అలాగే కొన్నిచోట్ల 150 మంది విద్యార్థులు వున్నా ఒక్కరే ఉపాధ్యాయుడు వున్న ఉదాహరణలు కూడా వున్నాయి. ఈ పోస్టులు పెంచమని పదే పదే కోరడం జరుగుతున్నది. ఉపాధ్యాయులు లేకుండా విద్యావిధానం కొనసాగించాలని ఎట్లా అనుకుంటున్నారు ? బందెలదొడ్లో పశువులను పెట్టి కాపలా పెడుతున్నట్లు వున్నది తప్ప యిది విద్యావిధానంగా గనబడడం లేదు. ఈ పాఠశాలలు విద్యా బోధనకు ఉపయోగిస్తున్నట్లు లేదు. ఎక్కువ స్ట్రెంత్ ఉన్న స్కూల్సులో అవసరమైనంత మంది ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తారా ? రాష్ట్రవ్యాపితంగా ఇటువంటి స్కూల్సు ఎన్ని వున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది ? ఎంతమంది ఉపాధ్యాయులు అవసరమని ప్రభుత్వ దృష్టికి వచ్చింది ? అందులో ఎంతమందిని ఇప్పటికి ప్రొవైడ్ చేయగలిగారు ? 9-10 a.m.

మిస్టర్ స్పీకర్ :—ఉన్న పోస్టులు భర్తీ కాలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అటువంటప్పుడు యీ స్కూల్సును యీ విధంగా ఎందుకు నడపడం ? రద్దు చేయవచ్చునుగదా. 200 మంది విద్యార్థులకు ఒకరిద్దరు ఉపాధ్యాయులను పెట్టి నడపడం కంటే యీ స్కూల్సును రద్దు చేయవచ్చునుగదా, తమరు ఆ విధంగా అనడం సరికాదు, మీరు కూడ స్కూల్సు, ఇన్‌స్టిట్యూషన్స్ నడుపుతున్నారు, తమరి విషయాన్ని తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదు, ఇప్పుడు రిక్వయిర్‌మెంట్ ఎంత అని వచ్చింది ? అందులో ఎంతవరకు ఫుల్‌ఫిల్ చేయడానికి ఆలోచిస్తున్నారు ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—గౌరవసభ్యులు చెప్పినట్లు కొన్నిచోట్ల ఉపాధ్యాయులు లేకుండా స్కూల్సు వున్న మాట వాస్తవమే. అట్లాగాకుండా, విధిగా ప్రతిచోట సెలక్షన్స్ చెయ్యమని మే 1980 లో ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ఖాళీలు వున్నచోట వెంటనే భర్తీ చెయ్యడానికి ఏర్పాట్లు చేస్తామని మనవిచేస్తున్నాను.

గౌరవసభ్యులు చాలా చక్కటి సూచన చేశారు. అది మనసులో పెట్టు కుంటాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఉపాధ్యాయులు ఖాళీలు వున్నట్లు తమ దృష్టిలో లేదని, హిందీ, ఉర్దూ ఇటువంటి కొన్ని పోస్టులకు మాత్రం ఖాళీలు వున్నవని, వీటి విషయంలో కూడా కాండిడేట్స్ లేకపోవడం వలన ఖాళీగా ఉండడం జరుగుతున్నదని, నార్మల్‌గా ఎటువంటి ఖాళీలు లేవని వారు అభిప్రాయపడుతున్నట్లుగా ఉన్నది. ఇది వాస్తవానికి భిన్న మైన విషయం. రాష్ట్రవ్యాపితంగా చూస్తే-పందల, వేల మంది ఉపాధ్యాయుల ఖాళీలు వున్నవి. ఉపాధ్యాయులు నియమించవలసిన అవసరమున్నది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే కొన్ని వందల మంది ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా-ఉన్నాయి. జిల్లా పరిషత్తులు, సమితులలో అడిగితే, ప్రభుత్వం పోస్టులు క్రియేట్ చెయ్యడం లేదు అని చెబుతున్నారు. మరి, మంత్రిగారు చెప్పిన ప్రకారం-వీరు ఎన్నిసార్లు జి.ఓస్ ఇచ్చినా ఎందుకని పోస్టు క్రియేట్ చేయడం లేదు? ఫైనాన్స్ అడ్డం ఏమైనా వస్తున్నదా? మరేమైనా కారణమున్నదా? లేక ప్రభుత్వానికే మైనా జబ్బు ఉన్నదా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఇది ప్రత్యేక ప్రశ్నగా వెయ్యవలసినటు వంటిది. పోస్టులు ఎందుకు క్రియేట్ చెయ్యలేదు? అన్నారు. ఎక్కడ, ఎప్పుడు ఎందుకు క్రియేట్ చెయ్యలేదో గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా అడిగితే నేను సమా ధానం చెబుతాను. జనరలైజ్ చేసి చెప్పడం కష్టం. అయితే, ఇలాంటి పరిస్థితి వున్న చోట తప్పకుండా రెక్టిఫై చెయ్యడానికి ప్రయత్నిస్తాము. గౌరవసభ్యులు స్పెసిఫిక్ ఇన్‌స్టెన్‌సెస్ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటిపై చర్య తీసు కుంటాము. పూల సుబ్బయ్యగారు ఒంగోలు విషయం చెప్పారు. తప్పకుండా, తక్షణమే ఆ విషయమై తెలుసుకొని, చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. అప్పారావు (రామచంద్రపురం) :— స్కూల్సు తెరిచి, విద్యార్థు లను తీసుకుని, ఉపాధ్యాయులు లేకుండా చెయ్యడం మంచిది కాదు. ఫలానా ఉపాధ్యాయులు, ఫలానా అర్హతలున్నవారు, ఫలానా-ఎస్.సి. ఎస్.టి. యీ విధంగా చూస్తూ అసలు విద్యార్థులకు ఉపాధ్యాయులు లేకుండా స్కూల్సు నడపడం మంచిది కాదు. దీనివలన, విద్యార్థులకు విద్యాబోధన ఏమాత్రం లేకుండా జరిగిపోతున్నది. వెంటనే ఆయా స్కూల్సులో ఉపాధ్యాయులను నియమించి ఆ విద్యార్థులకు నష్టం జరుగకుండా చూస్తారా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—వారి ప్రశ్నలోనే జవాబు కూడా ఉన్నది.

శ్రీ చిన మల్లయ్య (ఇందుర్తి) :—ఈ విధంగా జరగడానికిగల కారణాలు తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. ప్రతి పల్లెకు ఒక పాఠశాల ఇవ్వాలని ప్రభుత్వ విధానం. దానిని దెబ్బతీస్తూ మరొకటి కూడా ఉన్నది. అందువలన పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చెయ్యడం లేదు. ఒకవైపు ప్రతి పల్లెలో ఒక పాఠశాల అన్నారు దానిని విఫలం చేస్తూ, మరొకవైపున 40 మంది పిల్లలు వున్నచోట ఒక ఉపాధ్యాయుడు పని చెయ్యాలి అన్నారు. చిన్న

పల్లెలలో పదిమంది, ఇరవై మంది పిల్లలు వుంటే, అక్కడ 40 మంది లేరు కాబట్టి అక్కడ ఉపాధ్యాయులను వెయ్యడం లేదు, వున్నచోట నుంచి వారిని వేరేచోటికి పంపించెయ్యడం జరుగుతున్నది. ఈ విధంగా ప్రతి పల్లెకు ఒక స్కూలు అనే జి.ఒ. ను, 40 మంది వుంటేనే అనే మరొక జి ఒ దానిని తోసివేస్తున్నది. 40 మందికి తక్కువగావున్న అనేక పల్లెలలోని స్కూల్సును దృష్టిలోకి తీసుకోకుండా, టీచర్స్ కొరత లేదు అని ప్రభుత్వం చెబుతున్నది. అందువలన, ఆ రెండవ జి.ఒ.ను రద్దు చేసి, ప్రతి పల్లెలోను పదిమంది పిల్లలు వున్నా, ఇరవై మంది వున్నా ఉపాధ్యాయులను ఏర్పాటుచేసి విద్యాబోధన చేయిస్తారా ?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—దానికి జి.ఒ రద్దు చెయ్యవలసిన అవసరం లేదు. ఆ జి.ఒ వల్ల అటువంటి ఇబ్బంది వుంటే తప్పకుండా పరిష్కారం అవుతుంది.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (పెందుర్తి) :— ప్రతి పంచాయితీ సమితిలో వున్న పాఠశాలలో వున్నటువంటి విద్యార్థుల సంఖ్య, ఆ నిష్పత్తిలోనే ఉపాధ్యాయులు వున్నారా ? 150 మందికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున వున్నారు, కొత్తగా కాలనీస్ ఏర్పాటు చేస్తున్నప్పుడు పాఠశాల భవనాలు కడుతున్నారు. ఉపాధ్యాయులు మాత్రం లేరు, ఒకచోట తొలగించి మరొక చోట అప్పాయింట్ చేస్తున్నారు. ఈ విధంగా కొన్నికోట్ల రూ. లు ఖర్చు పెడుతున్నా అదంతా నిరుపయోగము, నిష్ప్రయోజనము అవుతున్నది. ఈ విధానం వలన మనకు ఆశించిన ఫలితాలు రావు. ఇది ఏ ఒంగోలుకో, విజయ నగరం, విశాఖపట్నానికో పరిమితమైన సమస్య కాదు. రాష్ట్రం మొత్తం మీద యీ సమస్య ఉన్నది, అయా పంచాయితీ సమితులలో ఎంత ఉపాధ్యాయుల కొరత వున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది ? ఆ కొరతను తీర్చడానికి త్వరితంగా చర్యలు తీసుకుంటారా ? దీనిపై మంత్రిగారు స్పష్టమైన జవాబు యివ్వాలి.

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :— నేను దీనికి ఇంతకుముందు సమాధానం చెప్పాను. మే 80 లో కలెక్టర్సు అందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది, ఎక్కడ, ఎప్పుడు ఖాళీలు వున్నప్పటికీ, వెంటనే భర్తీ చేసే ప్రయత్నం చెయ్యమని చెప్పడం జరిగింది గౌ. సభ్యుల సూచన దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు వెంటనే తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రశ్నకు సమాధానానికి సంబంధం లేదు ?

శ్రీ పూల సుబ్బయ్య :— గత బడ్జెట్, సెషన్‌లోనే యీ విషయం నేను మంత్రిగారి దృష్టికి తెచ్చాను. తరువాత దీనికి సంబంధించి డైరెక్టర్, ఎడ్యు కేషన్‌ను కూడా కలిశాను. గవర్నమెంటు హయ్యర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటి ఎడ్యుకేషన్‌పై చూపిస్తున్నంత శ్రద్ధ ఎలమెంటరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి చూపించడం లేదు. రాష్ట్రం మొత్తం మీద యీ ఖాళీలు భర్తీ చెయ్యబడలేదు. మంత్రిగారు దీనిని కప్పిపుచ్చుకొనడానికి, తెలుసుకోకుండా వుండడానికి ప్రయత్నిస్తున్నారు పిల్లలు అక్కడ చదువు కోల్పోతున్నారు. ప్రభుత్వ విధానమే దీనికి కారణం, మంత్రిగారు దీనికి జవాబు ఇవ్వాలి. 9-20 a m

శ్రీ బి. వెంకటరామ రెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఎలిమెంటరి ఎడ్యుకేషన్‌కు ప్రాముఖ్యత ఇవ్వకపోవడం అనేది లేదు. పూర్తి శ్రద్ధతో ఆదేశాలు ఇచ్చామని మనవి చేస్తున్నాను. జిల్లాలన్నింటిలో ఎక్కడెక్కడ ఖాళీలున్నాయో వాటిని భర్తీ చేసే మార్గం, ఎస్‌సి, ఎస్‌టి కాండిడేట్సు దొరకని చోట్ల కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే ఉద్దేశంతో ప్రయత్నం చేస్తున్నామని చెప్పినప్పుడు ఈ ఆపాదన న్యాయం కాదని గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

## Protected Water Supply Scheme To Tatipamula Village, Suryapeta Taluq.

4—

*5763-(B)-Q-Smt. M. Swarajyam, Smt. G. Dhanasuryavathi, Sarvasri A. Lakshminarayana (Miryalaguda) and N.Ragahva Reddy:— Will the Minister for Rural Water Supply be pleased to state:

(a) whether it is a fact that the protected water supply scheme taken up 6 years ago, in Tatipamula village in Suryapeta taluk of Nalgonda district is not completed till today;

(b) whether it is also a fact that the inhabitants are subjected to hardships in fetching water from a distance of two miles;

(c) if so, the reasons for delay in completing the said protected water supply scheme;

(d) what is the estimated expenditure and the amount so far spent; and

(e) the time by which the above scheme will be completed and the steps proposed to be taken by the Government thereon?

గ్రామీణ నీటిసరఫరా మంత్రి (శ్రీ పి. వెంకట్రావు) :—

(ఎ) కాదండీ. ఆ పథకం 1971 లో పూర్తి అయింది.

(బి) ప్రభుత్వానికి అట్టి నివేదిక ఏదీ అందలేదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) అంచనా వ్యయం రూ. 80,000, ఖర్చు చేసిన మొత్తం రూ. 81,836.

(ఇ) ఈ పథకాన్ని ఇదివరకే పూర్తి చేసి నిర్వహణ నిమిత్తం 19-7-1971 న పంచాయతీకి అప్పగించడం జరిగింది.

శ్రీమతి జి. ధన సూర్యావతి:—మానవునికి నీరు ఎంత అవసరమో అందరికి 9-30 a. m.
తెలిసినదే. నీరుంటే ఏమీ లేకపోయినా పదిహేను రోజులు ప్రాణం నిలువుకో గలుగుతాడు. అభివృద్ధి కార్యక్రమాలంటూ ఎన్ని చెప్పినప్పటికి, రెండు మూడు మైళ్లు వెడితేనే నీరు దొరకని పరిస్థితి అనేక చోట్ల ఉంది. గోచిలు పెట్టుకుని మైళ్లకు మైళ్లు వెళ్లి మంచి నీరు దొరికితే బంగారం మాదిరి భావించే స్థితి ఉంది. గతంనుంచి మంచినీటి సదుపాయం తప్పనిసరిగా అన్నిచోట్ల కావాలని అడుగుతున్నాం. ఇప్పుడైనా చర్య తీసుకుంటారా?

శ్రీ పి. వెంకటాావు:—ఇది 1973 లో ప్రారంభమైనది. తరువాత పైకి రాకుండా ఉండిన మాట నిజమే. తరువాత 25 వేలు రూపాయిలు ఖర్చు చేసి బాగు చేసారు. ఐనా పూర్తి కాలేదు. ఇప్పుడు మరల తీసుకున్నారు. మార్చికి పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇంత ఖర్చు చేసినప్పటికి మంచి నీరు దొరక్క పోవడం బాధకరంగా ఉంది. ఉన్న స్కీములను ఉపయోగించుకోలేని పరిస్థితి ఎందుకు ఉండాలి? అక్కడ ఏమి ఆటంకాలు వచ్చాయి, ఎందుకు చేయరు అని అడుగుతున్నాను.

శ్రీ పి. వెంకటాావు :—పంచాయతీ మెయింటేన్ చేయలేని పరిస్థితి వచ్చింది. ఆ గ్రామంలో కరెంటు లేదు. ఆయిల్ ఇంజన్ ఉపయోగిస్తుంటే అది చెడిపోయింది. టాంక్ తుప్పు పట్టి చెడిపోవడం వల్ల మొదట పెట్టిన డబ్బు చాల లేదు. మరల డబ్బు ఇచ్చారు. మార్చికి పూర్తి చేస్తారు,

శ్రీ ఎన్, రాఘవరెడ్డి:—ఆయిలు ఇంజను తుప్పు పడితే గ్రామస్తులు నీళ్లు లేకుండా పోవాలా? మార్చి అయేవరకు మంచి నీళ్లు లేకుండా ఎట్లా ఉంటారు?

స్పీకర్ ప్రొ౹ పెం:—తొందరలో అయేట్లు చూడండి.

శ్రీ పి. వెంకటాావు :—తొందరగానే అవుతుంది. మార్చి 15కు అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మంత్రిగారికి మంచి నీళ్ళు లేకుండా చేస్తే తెలుస్తుంది బాధ ఏమిటో. ఇది ఎప్పుడో వేసిన ప్రశ్న. శాసనసభ ముందుకు ప్రశ్న వచ్చిన తరువాత కూడా మార్చి 15 అంటే ఎట్లా? హామి ఇప్పించండి.

స్పీకర్ ప్రొ౹ పెం:—వారం రోజులలో చేయిస్తారా——

శ్రీ పి. వెంకటాావు:—మార్చి 15కు ఇవ్వడానికి హామి ఇస్తున్నాను. ఈ లోపల సాధ్యం కాదు. టాంక్ బాగు చేయాలి. ఈ లోపల మార్గం లేదు. అంతవరకు వెయిట్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ పి జనార్ధనరెడ్డి :— ఆంధ్ర దేశంలో అన్ని గ్రామాలలోను సారా దొరుకుతుంది కాని మంచినీళ్ళు దొరకవు. రెండు మూడు మైళ్ళు వెళ్ళి నీళ్ళు తెచ్చుకుంటున్నారంటే అటువంటి గ్రామాలను ప్రాబ్లం విలేజెస్‌గా తీసుకోవాలి. అటువంటి గ్రామాలకు భారత ప్రభుత్వం నుంచి డబ్బు హెచ్ వో మంచి సహాయం

వస్తుంది. దానిని మంత్రిగారు సద్వినియోగం చేసుకుని ఇటువంటి ప్రాబ్లం గ్రామాల విషయం పరిష్కారం చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. వెంకట్రావు :— జనార్ధనరెడ్డి గారు చెప్పింది నూటికి నూరు పాళ్ళు నిజం. ఆ విషయం దృష్టిలో పెట్టుకుని ప్రయత్నం చేస్తాను.

## Setting up of New Alcohol Distilleries

5—

*4558-Q.—Sri K.B. Siddaiah (Puttur):— Will the Minister for Excise be pleased to state;

(a) whether there are any proposals to set up new alcohol Distilleries in the State;

(b) if so, the particulars of the same; and

(c) the time by which the Distilleries will be set up?

Minister for Excise (Sri C. Jaganadha Rao):—(a) & (b):—Letters of intent have been issued by Government to the following private parties for the establishment of distilleries in the State for manufacture for Rectified Spirit:

(i) M/s O.R. Distilleries, Renigunta for establishment of a distillery at Sattepalli in Chittoor district.

(ii) M/s Hanumanth Kalivaraprasad Babu Chemicals Ltd., for establishment of a distillery at Hanuman Junction in Krishna district.

(iii) M/s Indra Distilleries (P) Ltd., for establishment of a distillery at Tanuku in West Godavari district.

(iv) M/s A.P.Met Engineering (P) Ltd., for establishment of a distillery at Zaheerabad in Medak district.

(v) M/s Vijayakumar Baldawa. Manneguda, Vikarabad taluk, for establishment of a distillery at Manneguda in RangaReddy district.

(vi) M/s A. Thimma Reddy, Bhaskarnagar, Kurnool for establish ment of a distillery at Kurnool district.

(vii) M/s Bhagavathi Distilleries, for establishment of a distllery at Patancheru in Medak district.

(viii) D.D. Reddy of M/s Sonali Distilleries for establishment of a distillery at patancheru in Medak district.

(ix) M/s Cuddapah Cooperative Sugars, Cuddapah for establishment of a distillery at Cuddapah.

(x) M/s Chittoor Coopreative Sugar Limited, Chittoor for establishment of a distillery at Chittoor.

The Commissioner of Excise has issued D2 licences to the following applicants for the manufacture of Rectified Spirit.

(i) M/s O.R. Distilleries, Renigunta.

(ii) M/s Hanumanth Kalivaraprasad babu Chemicals Ltd., Kolamuru.

(iii) M/s Indira Distilleries (P) Ltd., Tanuku.

(iV) M/s A.P.Met Engineering Private Limited, Zaheerabad.

(c):—M/s Indira Distilleries (Private) Limited Tanuku, have alone started distillation from 22.12.1980.

9-30 a.m

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—చాలా పేర్లు చదివారు. అన్ని పేర్లు వున్నప్పుడు చదువడానికి బదులు సభా సమక్షంలో పెడితే బాగుంటుంది. (సి)కి చెబుతూ ఒకే డిస్టిలరీ డిస్టిలేషన్ స్టార్ట్ చేసినట్లు చెప్పారు. మిగతా డిస్టిలరీస్ వివరాలు చెప్పలేదు. అవి ఏ స్టేజిలో వున్నవో చెబుతారా?

శ్రీ సి. జగన్నాథరావు :—వారు కోరిన ప్రకారం సమాధానమును సభా సమక్షములో పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు. ఎన్నో లైసెన్సులు యివ్వడం జరిగింది కాని వారంతా ప్రొడక్షనులోకి వెళ్లలేదు. ఇందిరా డిస్టిలరీ వారు ప్రొడక్షనులోకి వెళ్లారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—లైసెన్సులు యివ్వబడినాయి కాని ప్రొడక్షనులోకి రాలేదన్నారు. మందులు ఉత్పత్తిచేసే కంపెనీలకు ఆల్కహాలు లేక బాధ పడుతున్న సంగతి వారికి తెలుసు. లైసెన్సులు పొందిన ఫ్యాక్టరీలు నిర్మాణం కాకపోతే ప్రభుత్వ పక్షాన ఆల్కహాలు ఫ్యాక్టరీ పెట్టే ఆలోచన వున్నదా?

శ్రీ సి. జగన్నాథరావు:—ఇప్పుడున్న డిస్టిలరీస్ పుల్ కెపాసిటీతో పనిచేసే పరిస్థితి లేదు. మొలాసిస్ ని సప్లయి చేసే పరిస్థితిలో లేము. ప్రభుత్వం ఆల్కహాలు ఫ్యాక్టరీని పెట్టడానికి యిబ్బంది లేదు కాని మొలాసిస్ సప్లయి చేసే స్థితిలో లేము కనుక ప్రస్తుతం అటువంటి ఆలోచన లేదు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—ఆల్కహాలు ఫ్యాక్టరీలు మన నేటులో తగినన్ని లేనందువల్ల మద్రాసు, మొదలైన యితర ప్రాంతాలపైన ఆధారపడవలసి వస్తుంది. మన రాష్ట్రములో ఎన్నో ఖండసారి షుగర్ ఫ్యాక్టరీలు, సహకార చక్కెర ఫ్యాక్టరీలు వున్నవి. ఆల్కహాలు ఫ్యాక్టరీని పెట్టాలని ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు ప్రభుత్వం వాగ్దానం చేయడం జరుగుతుంది. మెదక్ జిల్లాలో 50 ఖండసారి ఫ్యాక్టరీలు వున్నవి. అక్కడ ఆల్కహాలు ఫ్యాక్టరీని ప్రభుత్వ పక్షాన పెట్టే దానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ సి. జగన్నాథరావు :—మెదక్ జిల్లాలో చాల ఖండసారి ఫ్యాక్టరీలు వున్నవి. ముఖ్యమంత్రి గారు ఆ జిల్లాలో పర్యటించినపుడు ఈ సమస్య గురించి

ఆలోచించారు. ఈరోజున ప్రొడక్షనులో వున్న డిస్టిలరీస్ కే మొలాసిస్ సప్లయి చేసే పరిస్థితిలో లేము. అదనంగా పెడితే వాటిని ఏ విధంగా నడపగలుగుతాము అనే ప్రశ్నవుంది. పరిస్థితి మెరుగు అయిన తరువాత ప్రభుత్వ పక్షాన పెట్టడానికి ఆలోచిస్తాము. ఎవరైనా ఇండస్ట్రియలిస్ట్స్ వచ్చి మొలాసిస్ బయటనుంచి తెచ్చుకొంటాను, డిస్టిలరీ పెట్టుకొంటాను అంటే వారికి లైసెన్సు యివ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—ఆల్కహాలు కొరత వుందనే విషయంలో బేధాభిప్రాయం లేదని మంత్రిగారి సమాధానమును బట్టి అర్థమవుతున్నది. స్వదేశీ సారా తయారు చేసుకోనడానికి సారా బట్టి పనికి వస్తుంది. కనుక స్వదేశీ సారాను తయారు చేసుకోనడానికి అవకాశం యిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పత్రికలలో వార్త వచ్చింది. అది నిజమా ? ఒకవేళ అబద్ధమైనా అటువంటి అవకాశమును కల్పిస్తారా ?

శ్రీ సి. జగన్నాదరావు :—ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ కె. బి. సిద్దయ్య :—ప్రభుత్వముయొక్క మొత్తము సారా ఉత్పత్తి ఎంత ? ప్రభుత్వ అంచనాల ప్రకారం ఎంత వినియోగంలో వుంది వినియోగానికి సరిపోయే ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొంటుంది ? ప్రభుత్వ సారా కన్న ఎక్కువగా నాటు సారా ఉత్పత్తి అవుతున్నది. దానిని క్రమబద్ధం చేసి, పంపిణీ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ సి. జగన్నాధరావు :—ప్రత్యేక ప్రశ్న వేస్తే చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :—స్పీకర్ ఎలక్షన్ యిపుడు జరుగవలసివుంది. కనుక మిగతా ప్రశ్నలు, సమాధానములు టేబుల్ పైన పెట్టబడినవి.

## Written Answers to Questions

### Dismissal of Police cases in the City on the Absence of Police at the time of trial

6—

*6824-Q.—Sarvasri P. Janardan Reddy and M. Omkar :—Will the Minister for Home be pleased to state :

(a) the number of police cases in the City which were dismissed as a result of absence of police at the time of trial although the cases were instituted by them;

(b) the action Government propose to take against such police officers.

A.—

(a) 35 cases were dismissed as a result of absence of Police at the time of trial during the years 1978-80.

(b) The Commissioner of Police, Hyderabad is taking desciplinary action against the Police personol concerned.

## Drought Prevailing in the State

7—

*6882–Q.- Sri G. Mallikarjuna Rao (Gurzada):—Will the Minister for Revenue be pleased to state :

(a) the names of the districts affected by drought during the year 1980 ;

(b) the estimated loss in terms of crops in each district ; and

(c) the steps taken by the Government to take up relief works in this regard?

A.–

(a)

| | | | | |
|---|---|---|---|---|
| 1. | Kurnool | 9. | Adilabad | |
| 2, | Cuddapah | 10, | Prakasam | (11 taluks) |
| 3. | Ananthapur | 11. | Medak | ( 8 taluks) |
| 4. | Chittoor | 12. | Karimnagar | (9 taluks) |
| 5. | Nellore | 13. | Warangal | (10 taluks) |
| 6. | Mahaboobnagar | 14. | Nizamabad | ( 4 taluks) |
| 7. | Nalgonda | | | |
| 8. | Rangareddy | | | |

(b)

| | Name of District | Loss in acres |
|---|---|---|
| 1. | Kurnool | 10,34,697 |
| 2. | Cuddapah | 2,19,183 |
| 3. | Ananthapur | 12,74,039 |
| 4. | Chittoor | 9,06,459 |
| 5. | Nellore | 2,91,880 |
| 6. | Mahaboobnagar | 2,45,937 |
| 7. | Nalgonda | 3,33.476 |
| 8. | Rangareddy | 86,494 |
| 9. | Adilabad | 7,62,775 |
| 10. | Prakasam | 5,39,612* |
| 11. | Medak | 1,58,286* |
| 12. | Karimnagar | 2,12,699* |
| 13. | Warangal | 52,701* |
| 14. | Nizamabad | 57,028* |
| | Total : | 61,75,066 |

(c) Orders have been issued for postponement of collection of land revenue, loans, ceses. drainage ceses, special land tax and all arrears there of in the above arrears as an immediate measures of relief. The students studying in Schools and Colleges in the

*Damaged area in the affected Taluks only.

areas have been exempted from payment of tuition fee, special fee, examination fee. Number of old age pensions has been increased by another 65,000. Orders have also been issued for sanction of Gratitutous relief at the rate of Rs. 30/- each per mensum from the 1st January to May, 1981 to the disabled and destitutes irrespective of their age who are not in receipt of old age pension in the districts of Ananthapur, Cuddapah, Kurnool, Chittoor, Nalgonda and Mahaboobnagar where distressis comparetively widespread and acute.

Government have released a sum of Rs. 24.94 crores for undertaking relief works, provision of drinking water and fodder etc., in the drought affected areas. Briefly the expenditure sanctioned against various items is as indicated below :—

| | Rs. in lakhs |
|---|---|
| Employment Generation works | 1680.00 |
| Rural water Supply | 540.00 |
| Urban Water Supply | 155.00 |
| Fodder | 219.60 |
| Public Health | 55.00 |
| Special Nutrition | 45.00 |
| Total : | 2694.60 |

### Misappropriation by Village Munsiff, Garikaparru Village Vijayawada Tq.

8—

*6750-Q.-Sri V. Sobhanadreswara Rao (Vuyyur):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the village Munesiff Garikaparru village, Vijayawada taluk, Krishna district took Rs. 100/- out of Rs. 1000/- each given to four Harijan families whose members died in 1977 November, cyclone;

(b) whether it is also a fact that the Anti-Corruption Bureau investigated into the matter and established the misappropriation by village Munsiff; and

(c) if so' the action taken by the Government against the corrupt village Munsiff?

A:—

(a) Four villagers of Garikaparru village sent petitions to the vigilance Commissioner alleging that Sri G. Koteswar Rao, Village Munsiff has collected illega gratification ranging from Rs.75 to Rs.100

from the relatives of the persons who died in the 1977 cyclone while paying death gratuity.

(b) The Director' Anti-corruption Bureau had enquired the allegations and held the allegations as subsantited against village Munsiff and recommended that he may dealt with departmentally.

(c) The Vigilance Commissioner while agreeing with the findings of Director, A.C.B., advised the Government however' to prosecute him as allegations are serious and the irregularities commited by him merit criminal prosecution. The Government accepted the recommendation of the Vigilance Commissioner and directed the collector to initiate prosecution. Subsequently the village Munsiff of Garikaparru, filed a representation before the Government alleging that he was being prosecuted without an opportunity of being heard that the Sub-collector, Vijayawada had already conducted a departmental enquiry and dropped further action. Government, therefore, directed, the collector in Memo. No. 1399/H2/80/-3/dt.25-7-1980, to stop all further proceedings and send a report on the representation. On recipt of the report of the collector' Krishna through C.L.R. letter No A6/2573/80/dt 29-1-81' the matter was further considered by Government and the orders issued in Government Memo.No. 1399/H2/80-3/dt. 25.7.80 directing the collector not to proceed further were revoked in Government. Memo. No. 1399/H2/80-9/dt. 20.2.1981.

9—

*5764-(P)-Q.—Sri A. Eswara Reddi (Tirupati):—Will the Minister for Major Industries be pleased to state:

(a) whether any survey was conducted to have a liquid rocket proepllant-Vikas project at Karakambadi near Renigunta in Chittoor district;

(b) whether it is a fact that the State Government are willing to part with 500 acres of forest land for the same; and

(c) if so, the stage at which the mini rocket launching station stands?

A—

(a) and (b) Yes, Sir.

(c) The Government of India have decided to set up the Rocket Testing Complex in Kanyakumari District of Tamilnadu taking into account the technical requirements, the environmental aspects as well as the cost involved in setting up the facility at different locations.

Ramapada Sagar Project

10—

*5739-Q.—Sri K.Narasaiah (Etcherla)—Sc:—Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether the Government have abandoned theRamapada sagar project;

(b) if so, the reasons therefor; and

(c) if not, the proposal before the Government for utilisation of the water available there?

A.—

(a)&(b) A modified project with a Barrage at Polavaram (nearr Ramapadasagar site) and a storage reservoir at Inchampalli instead of a single storage reservoir (Ramapadasagar) is under the consideration of the Government.

(c) It is now proposed to form a reservoir at Inchampalli for storing the waters of Godavari river for Hydro-Power generation and also Irrigation in Andhra Pradesh. The waters let down from Inchampalli including the intermediate flows below Inchampalli are proposed to be tapped at Polavaram for serving the existing irrigation in the Godavari Delta, and for providing water supply to visakhapatnam Steel Plant and new irrigation in upland areas on either side.

Linking of Krishna—Penna Basins
Through A Deep Cut

11—

*6480—Q.—Sri V. Sivaramakrishna Rao (Badwel):— Will the Minisiter for for Major irrigation be pleased to state:

(a) whether there is any proposal before the Government to link Krishna-Penna basins through a deep cut;and

(b) when the work will be commenced?

A.—

(a) Yes, Sir.

(b) Work relating to approach channel and head regulator of Srisailam Right Branch canal irrigation scheme which will go under submersion of Srisailam Reservoir has already been commenced as an advance action pending clearance Srisailam Right Branch Canal Irrigation scheme by the Planning Commission.

Widening of Railway Bridge on Shankarmutt-New Nallakuntta Road, Hyderabad

12—

*6071-Q.—Sri B. R. Doraswamy Naidu (Kuppam) : —Will the Minister for Roads & Buildings be pleased to state:

(a) whether the Government have taken up widening of the railway bridge on the Shankermutt-New Nallakunta road with the railway authorities;

(b) if so, when and the action taken so far; and

(c) if not the reasons therefor ?

A.—

(a) Yes, Sir.

(b) On 16-5-1979. The Municipal Corporation of Hyderabad requested the Chief Engininee (Construction), South Central Railways for taking up this work.

(c) Does not arise.

## Election of Speaker

స్పీకర్ ప్రోటెమ్:—ఆంధ్రప్రదేశ్ విధాన సభ కార్యక్రమ నిర్వహణ 7వ నిబంధన అనుసరించి స్పీకర్ పదవికి నామినేషన్స్ ఫైల్ చేసినవారి పేర్లు చదువవలసివుంది. దానికి శ్రీ కోన ప్రభాకరరావుగారి పేరు మాత్రమే వచ్చినది. 9 మంది గౌరవ సభ్యులు వారి పేరును ప్రతిపాదన చేశారు. ఇతర ప్రతిపాదనలు లేనందువల్ల శ్రీ కోన ప్రభాకరరావుగారు స్పీకరుగా ఏకగ్రీవముగా ఎన్నికయినట్లు ప్రకటిస్తున్నాను. శ్రీ కోన ప్రభాకరరావుగారిని సభాపతి స్థానానికి ముఖ్యమంత్రిగారు, లీడర్ ఆఫ్ ది హౌస్, ప్రతిపక్ష నాయకులు అందరూ కలిసి తీసుకురావాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యగారు, లీడర్ ఆఫ్ ది హౌస్ శ్రీ ఇ. అయ్యపురెడ్డి, ప్రతిపక్ష నాయకులు శ్రీ పి. సుందరయ్య, శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి, శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, శ్రీ కోన ప్రభాకరరావుగారిని అధ్యక్ష స్థానానికి తీసుకువచ్చిరి.

(శ్రీ కోన ప్రభాకరరావుగారు అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించిరి.)

## Felicitations to the Speaker

శ్రీ టి. అంజయ్య:—అధ్యక్షా, ఈ రోజు తమరు ఏకగ్రీవంగా స్పీకరుగా ఎన్నిక కావడం చాలా సంతోషం. మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ప్రతిపక్షాలవారు సహకరించినందులకు వారిని అభినందిస్తున్నాను. కౌన్సిల్ చైర్మన్, ఎసంబ్లి స్పీకర్ ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, అటువంటి మంచి ట్రెడిషన్ మనం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం. ఎవరిపైనా పగ సాధించుకోవాలనే తత్వం లేని మనిషి ప్రభాకరరావుగారు. అందరితోనూ మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కరించుకోవాలనే తత్వం గలవారు. వారు ఈ సభ యొక్క గౌరవ మర్యాదలను కాపాడుతూ అవసరమయితే ప్రతిపక్షాల వారికి ఎక్కువ సమయాన్ని ఇచ్చినా కూడా నేను చాలా సంతోషిస్తాను. ఈ సభలో ఏ సమస్య చర్చకు వచ్చినా వారు అన్నిటిని చక్కని రీతిలో పరిష్కరించగలరనే పూర్తి విశ్వాసం నాకు వుంది. వారు డ్రామాలలో, సినిమాలలో నటించారు. జీవితంలో అప్పుడప్పుడూ నటించడం కూడా చాలా అవసరమే. వారికి అన్ని విషయాలూ క్షుణ్ణంగా తెలుసు. అటువంటి వ్యక్తి సభాధ్యక్షులుగ ఎన్నికయినందుకు వారిని నా తరఫునా, మా పార్టీ తరఫున అభినందిస్తున్నాను. 9-40 a.m.

శ్రీ పి. మందరయ్య:—అధ్యక్షా, అధికార పార్టీచే సూచించబడిన మీరు సభాధ్యక్షులుగా ఎన్నికయినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. ఈనాడు మన పార్లమెంటరీ డెమోక్రసి, మన శాసనసభ ప్రజల తరపున మాట్లాడే పరిస్థితులు లేని ఈ కీలక సమయంలో మీరు అధ్యక్షులయ్యారు, శాసనసభా గౌరవాన్ని, పార్లమెంటరీ సాంప్రదాయాన్ని కాపాడటానికి తాము పూర్తి బాధ్యత వహించాలి. అధికార పక్షానికి మీరు నచ్చచెప్పినప్పుడే మీరు సభా హక్కులను, సభా మర్యాదను కాపాడటం సాధ్యమవుతుంది. మన శాసన సభలో చర్చలు సవ్యంగా జరగాలన్నా, ప్రజల అభిప్రాయాలు ప్రతిబింబించాలన్నా శాసనసభా సమావేశాలు తరచుగా జరుగుతూవుండేట్లు చూడాలి. ఆరునెలల కొకమారు కాకుండా తరచు కలుసుకొనేటట్లుగా వుండాలి. ఈ రోజు ప్రతిపక్షాలు చిన్న చిన్నవిగా వున్నప్పటికీ అందరకూ సమాన హోదా ఇచ్చి, సమాన సమయం కూడా ఇవ్వాలి. పార్లమెంటరీ సాంప్రదాయంలో అధికార పార్టీకి చాలా అధికారాలు వున్నాయి. కాని కొన్నిటిని మార్చుకోవాలి. వారు తెచ్చే ప్రతి శాసనం, వారు తీసుకునే ప్రతి చర్య శాసన సభ యొక్క పర్యవేక్షణ క్రింద, శాసన సభ్యుల సలహాల క్రింద జరిగేటట్లు చూడాలి. శాసన సభలోని ప్రతి సలహా కమిటి తరచు పని చేసేట్లు వుండాలి. శాసనాలు చేసే అధికారం శాసనసభకు వుంది.

కాని ప్రతి చిన్నదానికి ఆర్డినెన్సులు తీసుకురావడం మంచి సాంప్రదాయం కాదు. అత్యవసరమైన విషయమైనప్పటికీ మూడు రోజుల వ్యవధిలో శాసన సభను సమావేశ పరచి శాసనం చేసుకోవాలి కాని ఆర్డినెన్సులు తీసుకురావడం శాసన సభా గౌరవాన్ని కాపాడటం అనిపించుకోదు, శాసన సభపై ప్రజలకు వున్న విశ్వాసాన్ని నిలబెట్టటానికి తాము కృషి చేయాలి. అటువంటి విషయాలలో మా పూర్తి సహకారం మీకు ఎప్పుడూ వుంటుందని, శాసనసభను ప్రజా వేదికగా తీర్చిదిద్ది చిన్న చిన్న ప్రతిపక్షాలు వున్నా అన్నిటిని సమానరంగంతో చూస్తూ, సమాన అవకాశాలు ఇస్తారని ఆశిస్తూ తమను మరొక సారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, తమను ఏకగ్రీవంగా ఎన్నుకోని సభా సాంప్రదాయాన్ని ప్రజాస్వామ్య గౌరవాన్ని కాపాడి తమను ముఖ్యమంత్రిగారు అభినందించడం సంతోషకరమైన విషయం. తమను ఒక్క నాటక రంగంలోనే కాదు, రాజకీయ రంగంలో కూడా అరితేరిన వారు. రాజకీయ సిద్ధాంతాలలో, ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థపై తమకు చక్కని అవగాహన వుందనే విషయంలో ఎలాంటి సందేహమూ లేదు నాటక రంగంలో పాత్రధారి తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శిస్తూ తన కళను పోషిస్తున్నప్పుడు ప్రజలు శ్లాఘిస్తారు. శాసన సభ అనేది నాటక రంగం కాకపోయినా ప్రజాస్వామ్యంలో శాసనసభకు అధ్యక్ష స్థానం అనేది ప్రధానమైన స్థానం. ప్రజాస్వామ్యాన్ని రక్షించటానికి, కాపాడటానికి, ప్రధాన స్థానం అధ్యక్షస్థానం, అటువంటి అధ్యక్షస్థానానికి అనుభవం గల మీరు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. ఆ స్థానానికి వున్న పవిత్రతను తాము చక్కగా పోషించి ఆంధ్రప్రదేశ్‌కు భారతదేశంలో ప్రథమ స్థానం కల్పిస్తారని

ఆశిస్తున్నాను. ఇప్పుడు సుందరయ్యగారు చెప్పినట్లు తమకు ప్రతిపక్షాల సహకారము వుంటుందనడంలో సందేహం లేదు. శాసనసభా సాంప్రదాయాలను కాపాడటంలో మీకు అధికార పక్షం నుండి చిక్కులు వచ్చినా ప్రతిపక్షాలు సహకరించడంలో వెనుకంజ వేయవని మనవిచేస్తున్నాను. ఈ రోజు ఒక కొత్త సాంప్రదాయాన్ని సృష్టించారు. అందుకు ముఖ్యమంత్రిగారిని, సభానాయకుడుగా వున్న అయ్యపురెడ్డిగారిని అభినందిస్తున్నాను. అధ్యక్షులుగా ఎన్నికయినవారిని ప్రతిపక్షంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, ముఖ్యమంత్రి అధ్యక్షస్థానానికి తీసుకువెళ్ళే సాంప్రదాయం వుండేది. ఈనాడు అన్ని ప్రతిపక్షనాయకులనూ పిలిచి అందరకూ తమను అధ్యక్షస్థానానికి తీసుకువెళ్ళే సాంప్రదాయాన్ని నెలకొల్పారు. అట్లాగే ప్రతిపక్షాల నుండి డెప్యూటి స్పీకరును ఎన్నుకొనే సాంప్రదాయం నెలకొల్పితే ఉత్తమంగా వుంటుంది కనుక ప్రతిపక్షాల నుండి డెప్యూటి స్పీకరు ఎన్నిక కావడానికి తాము సహకరించాలని, అవసరమైతే ముఖ్యమంత్రిగారికి తాము అలాంటి సలహా ఇవ్వాలని మనవిచేస్తూ తాము ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మరొకసారి మిమ్మలను అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ 9-50 a. m
అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన మిమ్మలను భారత కమ్యూనిస్టుపార్టీ తరపున హృదయపూర్వకంగా అభినందిస్తూ చాలా సంతోషిస్తున్నాను. అనేక సాంప్రదాయాల సమీకరణవల్లనైతేనేమి అనుభవాలవల్లనైతేనేమి మీ ఎన్నిక ఏకగ్రీవంగా జరుపాలనే నిర్ణయానికి ప్రతిపక్షాలవారము వచ్చాము. తమకు తెలుసు, ప్రతిపక్షాల సంఖ్యాబలముపైననే గాక సూత్రభావముపైన ఎన్నికకు పోటీ పెట్టడానికి అభ్యంతరం లేదు. కాని యీ సందర్భంగా మీకు పోటి పెట్టడం అనవసరమని మీపైన బాధ్యతలు వుంచాము, ఉభయ పక్షాల బాధ్యతలు గుర్తించి వ్యవహరించగల శక్తి సామర్థ్యాలు మీకు వున్నవనే విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకోడానికి మేము చేతనైన సహాయం చేశాము. అయితే ఒక విషయం తమ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు దేశము ప్రజాస్వామ్యములో వున్నప్పటికి ప్రజల సమస్యలు పరిష్కరించడములో అనేక విధాల విఫలత చెందడం, దేశములో ఎలాంటి మార్పులు తీసుకువస్తే యీ దేశము యొక్క ఆర్థిక పురోభివృద్ధి, సాంఘిక పురోభివృద్ధి సాగుతుంది అనేది ఆలోచించడానికి తగిన విధంగా మార్పులు చేయకుండా వెనుకంజవేస్తూ భయపడుతూ సమస్యలను పరిష్కరించకుండా విపరీతమైన ఆందోళనతో త్వరపడి పార్లమెంటరీ వ్యవస్థ అడ్డుగా వుందని దానిని మారిస్తే మౌలికమైన సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆ చర్య తీసుకోవాలని పార్లమెంటరీ వ్యవస్థను మార్చాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నిజంగా పార్లమెంటరీ వ్యవస్థే యీ దేశ ఆర్థిక సాంఘిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందా అనే అనుమానంపై ఒక ప్రశ్న ఉదయిస్తున్నది. అందుకని దానిని రక్షించే మార్గాలు చూడాలి. ఈ పార్లమెంటరీ వ్యవస్థకు విపరీతమైనటువంటి ప్రమాదం రాలేదు గాని సూచనలు కనబడుతున్నాయి గానట్టి మీలాంటివారు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని జయప్రదం చేసి ప్రజా సమస్యలను పరిష్కరించ

డానికి అనేక విధాల యిది వుపయోగపడుతుందని రుజువు చేయడానికి ప్రతిపక్షాలు చేసే ప్రతిదానికి మీరు దోహదం చేయాలని, అధికార పక్షంవారు చేసే దానికి మేము దోహదం చేస్తామని, మా ఉభయుల ప్రయత్నాలకు మీరు కిరీటాన్ని పెట్టి పార్లమెంటరీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడములో అందరు కృతకృత్యులవుతారని రుజువు చేయాలని మనవి చేస్తూ ఏకగ్రీవంగా ఎన్నిక అయిన మిమ్ములను మరోసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri S. Jaipal Reddy: —Sir, at the outset I offer my heart-felt congratulations on your unanimous election as Speaker of the House. As a senior and sober legislator you are eminently qualified to preside over this August House. Like the tower of pisa, you may lean but do not fall, Although this choice was made by the rulling party I should say it was an excellent choice, on this occasion I would like to say that the office of the Speaker does not belong to any party. I am not very happy with the manner in which the choice was made. Since the office of the Speaker belongs to the whole House the opposition parties should have been taken into confidence even before the choice was made. We did not want to force the contest. As my other friends have said the tradition of Deputy Speakership being spared for the opposition parties should be held up, Even in the Lok Sabha the office of Deputy Speaker has been reserved for the opposition parties, though, the choice was made by the ruling party The one reason for denying this is that there is no recognised opposition party. You are aware Mr. Speaker Sir that there is no recognised opposition party even in the Lok Sabha either. So, this is not a very valid argument. Be that as it may, our own experience in the past has been that the Speaker is supposed to be neutral conceptually but he often leans towards the ruling party. I am sure with your experience as a legislator and an eminent public figure you would not do that. Thank you.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:-అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ విధాన సభ అధ్యక్ష పదవికి పేరును అధికార పక్షం ప్రతిపాదించినప్పటికీ, అధికసంఖ్యాకుల ఆమోదం బలం వున్నప్పుడు అధిక సంఖ్యాకులు సూచించినవారు సభాపతి కావడం ఏ పార్టీ అధికారములో వున్నప్పటికీ – సాంప్రదాయం. మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు భారతీయ జనతా పార్టీ తరపున మీకు అభినందనలు తెలుపుతున్నాను, మిమ్ములను అధికారపక్షం ప్రతిపాదించినప్పటికి కూడ యీ స్థానం స్వీకరించిన మరుక్షణం పార్టీ రాజకీయాలకు, పార్టీ పక్షాలకు అతీతంగా వుండి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి-ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు సభ్యులు ఉత్సాహంగా వుండాలంటే సభ సక్రమంగా జరుగాలన్నప్పుడు ప్రతిపక్షాలకు అవసరమైన అవకాశం యిప్పించే విధంగా చేసి సభా కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతున్నాను. ఒక విషయం చెప్పాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాకు అచంచలమైన విశ్వాసం వున్నప్పటికీ అనుభవం తక్కువ. అయినప్పటికి గత మూడు సంవత్సరాలుగా చూస్తున్నప్పుడు దేశంలోగాని రాష్ట్రములో గాని రోజు రోజుకు సభ పట్ల మనందరిపట్ల బయట జనంలో విశ్వాసం సన్నగిల్లి పోతున్నది. అది కాదనడానికి లేదు. దానికి ఎవరో ఒక వ్యక్తి లేక పార్టీ కారణం అని నేను చెప్పడం లేదు. ముఖ్యమంత్రిగారు అన్నట్లు సభ

ఉత్సాహంగా జరుగడానికి సభా అధ్యక్షుడిగా మీ మీద ఎక్కువ బాధ్యత వుందని మనవి చేస్తున్నాను. గతసారి అనేక సందర్భాలలో ఇక్కడ ముఖ్యమైన చర్చలు జరుగు తున్నప్పుడు కోరం లేకపోయిన ఘటనలు వున్నాయి. ముఖ్యవిషయాలు చర్చించే అవకాశం లేకుండా పోయింది. మంత్రులు సమాధానాలు చెప్పకుండా ఉన్న సందర్భాలు వున్నాయి. ఈడ్రాబాక్స్‌ను తమరు గుర్తించాలి. ఈపరిస్థితి మళ్లీ పునః్పునరం గాకుండా చూడాలి. ముఖ్యమంత్రి గారుఅన్నారు యాక్షన్ కాదు, డైరెక్షన్ అని. శాసనసభ కార్యక్రమాలకు ఆ డైరెక్షను అవసరం మీరు సక్రమ మైనటువంటి డైరెక్షన్ యిచ్చి ఉత్సాహవంతంగా కార్యక్రమాలు నడిపేదానికి మార్గదర్శకంగా వుండాలని కోరుతున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ మీద నమ్మకం పోతుందనేదె కాదు, ఆ వ్యవస్థను నడిపే మనుష్యుల మీద నమ్మకం లేదు. తాము యీ పార్లమెంటరీ వ్యవస్థను హుందాతనము ద్వారా రక్షిస్తూ యీ సభ యొక్క హుందాతనాన్ని పెంచడానికి కృషి చేయాలని, దానికి మా అందరి సహకారం వుంటుందని మరోసారి మీకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (వెంకటగిరి) :— అధ్యక్షా, విజ్ఞానవేత్త 10-00 a.m. అయిన మీరు ఈ న్యాయ పీఠానికి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నేను సంబరపడుతున్నాను, మురిసి పోతున్నాను. మీరు న్యాయ శాస్త్ర కోవిదులు కూడా. ఈ న్యాయ పీఠానికి మీరు న్యాయం చేకూరుస్తారనడంలో సందేహం లేదు. సత్సంప్రదాయాలను నెలకొల్పుతారనడంలో సందేహము లేదు. అటువంటి వ్యక్తి అయిన మిమ్ములను ఈ సభ ఎన్నుకున్నందులకు నేను మురిసిపో తున్నాను, గర్వపడుతున్నాను. ఈ సందర్భంలో నేను మిమ్ములను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. మీరు ఈ న్యాయ పీఠానికి న్యాయం చేకూ ర్చాలని కోరుతున్నాను. సామాన్యంగా స్పీకరు తమ దృష్టిని ప్రతి పక్షాలవైపే మరల్చడం అనే అలవాటు, ఆనవాయితి వేదనకానికి వీలు లేదు. ప్రతిపక్షాల వైపు నుంచే ఎక్కువగా పాయింటు ఆఫ్ ఆర్డర్లు కాని నోటిసులు కాని ఉంటాయి. ఆ వైపునుంచే చేతులు ఎక్కువగా ఉంటాయి. ఈ వైపున ఈనాడు ఎంతో మంది మాజీ మంత్రులు ఉన్నారు. అందుచే స్పీకరుగారు తమ దృష్టిని మా వైపుకూడా ప్రసరింపజేసి న్యాయం చేకూర్చాలి. మాకు కూడా ఆ విధంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మద్రాసు రాష్ట్రం ఒక ప్రెసిడెంటు క్రియేట్ చేస్తే మన శాసన సభలో ఒక ప్రెసిడెంటు క్రియేట్ చేసారు. మద్రాసు రాష్ట్రంలో ఒక కళాకారుడిని, సినీ నటుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్నారు. మన శాసన సభ కళాఖండాలను సృష్టించినటువంటి వ్యక్తిని న్యాయశాస్త్ర కోవిదుడైన టువంటి వ్యక్తిని ఈ న్యాయ పీఠాన్ని అధిష్టింపజేసారు. నేను 10వ తరగతి చదివేటప్పుడు మీరు నటించిన ద్రోహి అనే సినిమా చూసాను ద్రోహిలో జి.వరలక్ష్మి సరసన విలన్‌గా నటించారు, సినిమాలలో మొదట విలన్‌గా ప్రారం భించి తరువాత హీరోగా నటించి పేరు తెచ్చుకున్నారు. తరువాత రాజకీయ వాదిగా ఉండి వకీలు వృత్తిని చేబట్టి పేరు తెచ్చుకున్నారు. ఇక ముందు ఆ విలన్ వేషాలు మరచిపోయి సదా హీరోగా ఉండాలని ఆశిస్తున్నాను. భారత

దేశంలో ఉన్న శాసనసభల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేట్లు ఎల్లప్పుడూ హీరోగా మిగిలి పోవాలని ఆశిస్తున్నాను. ఈనాడు ఈపదవిలో ఉన్న వ్యక్తి రాజకీయాలను అంటరాదని, ముట్టరాదని కామన్‌మాన్ అనుకొంటున్నాడు. ప్రజలలో అటువంటి దురభిప్రాయం ఉంది అటువంటి అభిప్రాయాన్ని పోగొట్ట వలసిన అవసరం ఉంది. ఈనాడు న్యాయాన్ని గుమ్మం ముందు తీసుకొనిపోవాలి. ఈనాడు దారిద్ర్యం అనుభవిస్తున్న గ్రామాలు, పట్టణాలు ఎన్నో ఉన్నాయి. అచ్చటికి 20 పాయింట్సు ప్రోగ్రాంను అమలు చేయడానికి ఈపదవి ఉపయోగించాలని కోరుతున్నాను. కనుక మీరు ప్రభుత్వానికి, కామన్ మాన్ కు లైజాన్‌గా యాక్టుచేయాలని కోరుతున్నాను మీరుగ్రామాలలో పర్యటించి, అచ్చటి ప్రజానీకంయొక్క కష్టనిష్టురములను అవగాహన చేసుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మీ ఆధ్వర్యంలో, మీ అధ్యక్షతలో ప్రజలకు సంబంధించిన అతి ముఖ్యమైన శాసనాలు జరిగితే ఎంతో సంతోషముగా ఉంటుంది. ఈ 20 పాయింటు ప్రోగ్రాం ఎఫెక్టివ్‌గా అమలు జరగడానికి కావలసిన ఏ శాసనము అయినా మీ ఆధ్వర్యములో జరిగి అవి ప్రజానీకానికి ఉపయోగపడగలిగితే ఎంతైనా గర్వపడవలసిన విషయంగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

మా మిత్రులు శ్రీ జైపాల్ రెడ్డిగారు ఒక విషయం విజ్ఞప్తి చేసారు. with due apologies to Mr. Jaipal Reddy ఈనాడు రికగ్నైజ్డు అపోజిషను పార్టీ లేదనే సాకుతో డిప్యూటీ స్పీకరు పదవి ప్రభుత్వ పక్షానికి అంటగడుతున్నారని అన్నారు. పార్లమెంటులో రికగ్నైజ్డు అపోజిషను పార్టీ లేకపోయినా ప్రతిపక్షాలకు డిప్యూటీ స్పీకరు పదవి ఇచ్చారు, లోక్‌సభలో రికగ్నైజ్డు అపోజిషను లేదు. ప్రతిపక్షంగా వ్యవహరించే పార్టీకి అక్కడ ఇవ్వలేదు. డి. ఎమ్. కె. పార్టీకి ఆ డిప్యూటి స్పీకరు పదవి దక్కింది. అక్కడ ఇందిరా గాంధి పార్టీతో పోటిచేసి గెలిచింది. అందువల్ల అక్కడ ప్రతిపక్షానికి ఇచ్చినట్లు భావించడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను.

బైట ప్రజలు మన చర్యలను గమనిస్తున్నారు. కనుక మాతన సాంప్రదాయలను సృష్టించి చేయగలిగితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మీ పేరును ప్రతిపాదించిన ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారికి నమోవాక్కులు. మీకు భగవంతుడు ఆయురారోగ్యాభివృద్ధిని ప్రసాదించాలని, ఈ కార్యక్రమాలు నిరాటంకంగా సాగించడానికి శక్తిని, సామర్థ్యాన్ని, యుక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను,

శ్రీ బి. టి. ఎల్. ఎస్. చౌదరి (అనంతపూర్) :— ఠివ శాసన సభాపతిగా మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందిస్తున్నాను. శ్రీమతి ఇందిరా గాంధిగారి నాయకత్వంలో, అంజయ్యగారి నాయకత్వంలో నవ సమాజం వైపు వెళ్లే, ధనిక పేద వర్గాల మధ్య ఉన్న తారతమ్యాన్ని పోగొట్టే పథకాలను అమలు చేయడంలో మీ అమూల్యమైన శక్తి, యుక్తులను మాకు ప్రసాదిస్తారని

ఆశిస్తున్నాను. తమకున్నటువంటి అనుభవంతో ఈ శాసనసభ యొక్క హుందాతనాన్ని, విలువలను కాపాడతారని విశ్వశిస్తున్నాను. అందుకు తగి నటువంటి ఆయురారోగ్య ఐశ్వర్యాలను భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—తమరు ఈ శాసనసభకు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు నేను హృదయ పూర్వకముగా అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారు మీ పేరు సూచించడం, పార్టీ ఆమోదించడం, ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శాసనసభా గౌరవాన్ని ఎక్కువ చేసాయని నేను ఆశిస్తున్నాను. అభ్యుదయ కార్యక్రమాలు, పేద ప్రజలకు ఉపయోగించే చట్టాలు చేయడంలో మీరు తోడ్పడాలని, మీ ఆధ్వర్యంలో శాసన సభ గౌరవ ప్రతిష్టలు పెరగాలని ఆశిస్తూ ఇంకొకసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. వెంకటారావు (వేమూరు) :—అధ్యక్షా, తమరు సభాపతిగా ఏక 10-10 a.m. గ్రీవంగా ఎన్నిక కావడం హర్షదాయకమైన విషయం. తమపట్ల గౌరవ శాసన సభ్యులకు ఉన్న అభిమానానికి అది ప్రత్యక్ష సాక్ష్యమని నేను భావిస్తున్నాను. 1967వ సంవత్సరం నుంచి మీరు శాసనసభ్యుడిగా ఉండి మీ నియోజక వర్గంలోని ప్రజానీకానికి ఎంతో సేవ చేసారు. తమరు ఒక సాంప్రదాయన్ని కూడ నెల కొల్పారు. మీ తండ్రిగారు సుప్రసిద్ధ న్యాయవాది. మీరు కూడ న్యాయ వాదిగా పనిచేసి సుప్రసిద్ధ న్యాయవాదిగా పేరు గడించారు. మంచి సాంప్ర దాయాలు సృష్టించగల శక్తిసామర్థ్యాలు మీకు ఉన్నాయి. సభా సాంప్ర దాయాలను పాటిస్తూ సభను హుందాతనంగా స్వపక్షవాది, ప్రతిపక్షవాది అనే, తారతమ్యం లేకుండా నడపగల శక్తిసామర్థ్యాలు మీకు ఉన్నాయి. ప్రతి వారిని కూడా సమ దృష్టితో చూస్తూ ఎంతో కుతూహలముతో కృషిచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారికి నా చేయూత ఇస్తానని సునవిచేస్తూ మీకు నిండు ఆయురారోగ్యములు దేవుడు ప్రసాదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అధ్యక్ష మహాశయా, తమరిని ఏకగ్రీవముగా ఎన్నుకునే అవకాశము మాకు కల్పించినందుకు మాధన్యవాదాలు అర్పిస్తున్నాము. ప్రతిపక్షాలు ఈ ఏకగ్రీవంగా ఎన్నుకునే పద్ధతిని ఎప్పుడూ ఆలోచిస్తూనే వచ్చాయి. సభ యొక్క గౌరవ మర్యాదలను కాపాడడంలో అందరికన్న ఎక్కువ ప్రతిపక్షాలే సహకరిస్తూ ఉంటాయి. ఈ ప్రెసిడెన్సును అన్ని పక్షాలు కలిసికట్టుగా కాపాడాలని మా ఆశయము. ముఖ్యంగా ఈ రెండు సంవత్సరాలనుంచి ప్రజాస్వామ్యానికి పార్లమెంటరీ పద్ధతికి ప్రమాదం ఏర్పడిందని పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఈ దేశానికి నష్టదాయకమని మిత్రులు అంతూలేగారు అంటున్న ఈ సమయంలో తమరు అధ్యక్షులు కావడం మాకు చాల సంతోషం. మీరు వచ్చి మీరు వ్యతిరేకించే సమయం మీకు ఇక్కడ వస్తుంది దానిని మీరు ధైర్యముగా పట్టుకొని ప్రజాస్వామ్య సాంప్రదాయాన్ని కాపాడుతారని మాకు నమ్మకం ఉంది. మిమ్ము లను ఇక్కడనే ఏకగ్రీవముగా ఎన్నుకోవడం కాదు మీరు అసంబ్లీకి కూడా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడే సావకాశము మీరు ఇప్పుడు ఇక్కడ సృష్టించుకోవాలని

మనవి చేస్తున్నాను. మీ చక్కని సాంప్రదాయాలు ప్రేడిపన్సు ఇప్పుడు మీరు పూర్తివ్ చేసుకోవాలి. అక్కడ గూడా మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నిక చేసే అవకాశం మాకు కల్పించాలి. కొన్ని దేశాలలో ఆ సాంప్రదాయము ఉంది. ఎన్నికలలో కూడా స్పీకరుకి పోటీ ఉండదు. ఆయన పార్టీకి అతీతుడు. శ్రీనివాసులు రెడ్డిగారు పెద్దలు మనవి చేశారు. ఎక్స్ మినిష్టర్సుకి సావకాశం కల్పించాలని అన్నారు. సంతోషం. ఎంత పెద్ద సమస్యమీద అయినా సైలెంటుగా కూర్చునే అలవాటు మానుకొని ఇట్లా ఎక్స్ మినిష్టర్సు మాట్లాడడానికి తయారు కావడం చాలా సంతోషం. ప్రతిపక్షాలలోను స్వపక్షంలోనూ మీకుచాల గౌరవంఉన్నది. నాకు గౌరవదాహము లేదని మీరు చెప్పారు. మీరు ఈ సభా కార్యక్రమాలను బాగా హుందాగా నడుపుతారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి. ఇందిర (తెనాలి):— అధ్యక్షా, ఈ రోజున మీరు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నికైనందుకు చాల సంతోషం. దానికి నేను మిమ్ములను ప్రప్రధమంగా అభినందిస్తున్నాను. 1967వ సంవత్సరంనుంచే రాజకీయాలలో మీతో కలిసి పనిచేసే అవకాశం మాకు అందరికి లభించింది. ఆనాటినుంచి ఈనాటి వరకు ఇక్కడ కార్యక్రమాల్లోనే కాకుండా అక్కడ జిల్లాలో కూడా మాకు మీరు సహాయం అందిస్తూనే ఉన్నారు. కళారంగంలోనూ న్యాయశాస్త్ర రంగం లోనే కాకుండా రాజకీయాలలో కూడా నిపుణులు అయిన మీరు స్వపరభేదము లేకుండా అందరికి సమాన అవకాశాలు ఇచ్చిన మాట నిర్వివాదం. అదేవిధంగా మీరు సభాపతి స్థానానికి పేరుప్రతిష్టలు తెస్తారని ఆశిస్తూ మిమ్మల్ని అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— అధ్యక్షా, పూజ్యులు మహనీయులు పెద్దలు అయిన అయ్యదేవర కాళేశ్వరరావుగారి లాంటి వారు అలంకరించినటువంటి స్థానం ఈ సభాపతి స్థానం. ఈ సమయంలో కాళేశ్వరరావుగారిని కూడా గుర్తు చేసుకోవడం సముచితం. ఎందుకంటే వారి కాలములో పేనల్ ఆఫ్ చైర్మన్‌లో ఉండి సేవ చేసే అవకాశం నాకు కలిగింది. వారు ఎంతో ఒద్బుతో అభిమానంతో వారు స్త్రీలను గౌరవిస్తూ ఉండే వారు. వారు సంఘ సంస్కర్త. అదే విధంగా అటువంటి స్థానానికి మీరు ఈ నాడు ఎన్నిక అయ్యారు. వివాదములేని వ్యక్తిగా అందరికి కావలసిన స్నేహపాత్రులుగా మీరు ఎన్నికైనారు. జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు-వన్సు ఏ స్పీకర్ ఈజ్ ఆల్వేజ్ ఏ స్పీకర్ అని నేయింగు ఉన్నది. ఖచ్చితముగా మీరు పార్లమెంటరీ ట్రేడిషన్స్ కాపాడగలరనే విషయంలో సందేహం లేదు. మీరు మెంబర్సు యొక్క హక్కులకు రక్షకులు గద్దియను. ఎక్స్ మినిష్టర్సు అనే కాదు. ఏదైనా ఒక లోపము ఉంటే దాని మంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి మా శక్తిని వినియోగిస్తాము గాని ఏదో వారి చేతుల్లోకి పోవడానికి మాత్రం ఇప్పుడు ఎవరూ తయారుగా లేరు. ఎవరికి కష్టాలు వచ్చినా ఈ అసంబ్లీలో తేలడతాయి. ఇది ప్రజలకి ప్రతిబింబము. ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ఇక్కడ ప్రతినిధులద్వారా అవి తేలడుతాయి.

మీకు తెలుసు. స్త్రీలు అణచబడ్డ తరగతులు. ప్రజాస్వామ్యంలో వారి ప్రతి 10-20 a. m.
నిధులు ఇక్కడ కూర్చున్నప్పుడు, ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని అనుసరించి వారి కష్ట సుఖాలను ఇక్కడ చర్చించే అవకాశం కల్పించి, దానికి మీరు ఒక గార్డియన్‌గా నిలుస్తారని నేను ఆశిస్తున్నాను. స్త్రీల విషయంలో రోజూ పేపర్లలో చూస్తున్నాము. మన ఈ సెషన్ కూడా స్త్రీలపై అత్యాచారలతోనే ప్రారంభమైంది. వారు తమ గోడును ఎక్కడ చెప్పుకుంటారు? వారు తమ గోడును తమ ప్రతినిధుల ద్వారా ఇక్కడ చెప్పుకోడానికి వచ్చినప్పుడు మీరు అందుకు తగిన అవకాశం ఇవ్వగలరని ఆశిస్తున్నాను. స్త్రీల హక్కుల రక్షణకు, దానికోరకు తెచ్చే ప్రతిపాదనలకు మీరు అవకాశం ఇచ్చి వారిని కాపాడగలరని ఆశిస్తూ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (సహకారశాఖమంత్రి):— అధ్యక్షా, ఈనాడు ఈ విధానసభ అధ్యక్షులుగా మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, ముఖ్యమంత్రిగారు మీరు పేసూచించడం, పాలకపక్షం ప్రతిపక్షంకూడా కలిసి మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, జరిగినందుకు సభకు ముఖ్యమంత్రిగారికి నా వందనాలు. మీరు 15 సంవత్సరాలు శాసనసభ్యులుగా ఉండి, 40 సంవత్సరాల రాజకీయ జీవితం, గడిపి, ఎలాంటి పదవిని అశించకుండా, ఎంతో సహనంతో ఓర్పుతో ఇన్ని సంవత్సరాలు ప్రజాజీవితం గడిపినతరువాత మిమ్మల్ని గుర్తించడం అనేది చాలా ఆనందించదగ్గ విషయం. సమైక్య ఆంధ్ర పోరాటంలో మీరు చేసిన కృషి చూపించిన ధైర్యసాహసాలు చాలా విలువైనవి. ఆనాడు తెలుగువారు అందరు సమైక్యంగా ఉండటానికి మీరు ఎంతో త్యాగం చేశారు. ఆరు సూత్రాల పథకం రూపొందించడలో కేంద్ర నాయకులతో చర్చించి, ఈ ఆరుసూత్రాల పథకాన్ని సమన్వయపరచి రూపొందించేందుకు ఢిల్లీలో మీరు చేసిన కృషి మరువలేనిది. మీరు ఈ శాసనసభ గౌరవాన్ని, మర్యాదనుఇంకా బాగానిలుపుతారని. దేశంలో ఆంధ్రరాష్ట్ర శాసనసభకు ఉన్న ఒక గొప్ప కీర్తిని మీరు ఇంక ఇనుమడింపచేస్తారని ప్రజలకు ముఖ్యంగా బలహీనవర్గాలకు ఉపయోగపడే కార్యక్రమాలకు మీరు అధ్యక్షస్థానంలో ఉండివాటినిఇంక ఎక్కువగా ఉపయోగపడే విధంగా శాసనసభలోను బయటకూడా మీ అమూల్యమైన సలహాలు ఇస్తారని కోరుకుంటు మీకు ఆయురారోగ్యములు కలిగించమనితిరుపతి వెంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ, మి శక్తివంచన లేకుండా ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతారని ఆశిస్తూన్నాను.

శ్రీ జి రామచంద్రరాజు (యుండి):— అధ్యక్షా, ఈనాడు ఈసభకు మిమ్మల్ని గౌరవపురస్సరంగా అధ్యక్షులుగా ఎన్నుకొన్నందులకు నేనుహృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజాస్వామ్య ప్రధాన సూత్రాలననుసరించి ప్రజలమొక్క అభిప్రాయాలను మన్నించి మనం ఇక్కడికి వచ్చాము. అన్ని విషయాల మీద మా అభిప్రాయాలను చెప్పవలసి వుంటుంది. ఎవరూ కూడా వ్యక్తిగత విమర్శలకు దిగకుండా చూస్తు హుందాగా సభా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. అందరికి సమాన బాధ్యత వహించే విధంగా,

అందరికి సమయాన్ని సమంగా కేటాయిస్తూ ప్రజా సమస్యలను సభలో చర్చించే విధంగా చూడగలరని ఆశిస్తున్నాను. మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో పోటీ ఉండడం మామూలు. రాజాజీగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్రాసు శాసనసభకు సాంబమూర్తిగారు అధ్యక్షులుగా ఇలాగే ఎన్నికయ్యారు. పోటీలు నివారించాలి అనడం ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలకు విరుద్ధము. ఎవరికైనా స్వేచ్ఛగా పోటీ చేసుకునే అవకాశం ప్రజాస్వామ్యంలో ఉంది. ఒక ప్రముఖ స్వాతంత్ర్యయోధుడుగా మీరు బాపట్ల తాలూకాకు ఎంతో కృషి చేసిన చరిత్ర మీకు ఉంది ఒకస్వాతంత్ర్య యోధుడుగా మిమ్మల్ని అభినందిస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:— అధ్యక్షా, సభాపతి స్థానం అత్యంత గౌరవనీయమైనది. దానికి ఒక విశిష్టత ఉంది. ఇది ప్రజాస్వామ్య యుగంలో సంవత్సరాలుగా వస్తోంది. అప్పుడు ఈరోజు నుంచి మీరు మీపార్టీ సభ్యులు కారు. రాజ్యాంగం ప్రకారం ఇప్పటివరకు అధికారపక్ష సభ్యులే అయినా నేటినుంచి తమరు కాంగ్రెసుపక్ష సభ్యులు కారు. మీరు ఏపార్టీకి చెందినవారుగా ఉండకూడదు. అది అసలు సాంప్రదాయసిద్ధమైన విషయం. దానిని గ్రహించినప్పుడు తనపక్షం, పరపక్షం అనే భేదాలకు తావుండదు. దేశంలో అనేక ప్రజాసమస్యలు పరిష్కారం కాక అన్ని వర్గాల ప్రజానీకం ఆందోళన చెందుతున్న సందర్భంలో ఆ సమస్యలు ఈ సభా వేదిక పైన కూడా ప్రతిబింబిస్తూ ఉంటాయి. అటువంటి సమయంలో అధ్యక్షులు ఎంతో ఓర్పుతో, నేర్పుతో, వ్యవహరించి, తనపక్షం పరపక్షం భేదం లేకుండా వ్యవహారాల్ని పరిష్కారం చేస్తూ, ప్రజాస్వామ్య విలువల్ని ఇంకా ఎక్కువగా ఇనుమడింప చేస్తారని ఆశిస్తున్నాను. ప్రజాస్వామ్యములో ప్రతిపక్షాల స్థానం తమకు తెలియనిది కాదు. ఇంగ్లీషు పదాల్లో చెప్పాలంటే the role of a watch-dog- ప్రభుత్వ విధానం, ప్రభుత్వం లోపాలు వాటిని అంతా కూడా బట్టబయలు చేయడం మా కర్తవ్యం, విధి, ధర్మం, అలాంటి కర్తవ్య నిర్వహణలో తప్పనిసరిగా మా పాత్ర ఎలా ఉండాలో సభాపతిగా మీరు నిర్ణయం చేయాలి. అంతేకాదు. అసలు దేశములో ఈరోజు ప్రజాస్వామ్యమే ఒక ప్రమాదమైన పరిస్థితిలో పడుతోంది అంటే అటువంటి సన్నివేశాలు మనకు ఎదరవుతూంటే పార్లమెంటులో కానివ్వండి. వివిధ అసెంబ్లీలలో కానివ్వండి అట్లాంటి సంఘటనలకు ఈ సభలో తానివ్వకుండా మీరు నిర్వహిస్తారని భావిస్తున్నాము. Speaker is one who speaks the least

10-30a.m. తమరు సభాపతిగా సభను గైడ్ చేయడం. రెగ్యులేట్ చేయడం అంతేకాని మాటలు వచ్చినప్పుడు తక్కువ మాట్లాడాలి. మన పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో బ్రిటిష్ పార్లమెంటరీ ప్రేడిషన్నిబట్టి Speaker is he who speaks the least అని ఉన్నది. అందువల్ల మీరు మాటల కంటే మీ చేతులు, హైరక్షను తోటి ఈ కార్యకలాపాలను బాగా ఉన్నతంగా నిర్వహించాలని మనవిచేస్తున్నాను. తమకు కళా రంగానికి, రాజకీయరంగానికి సంబంధము ఉంది. ఆ అనుభవంతో ఆ పోత్రిది చేసుకున్న అనుభవంతో ఈ అసెంబ్లీని అత్యున్నతంగా నడుపుతారని మన సభ అన్ని సభల కంటె అత్యున్నతంగా గౌరవమర్యాదలతో, హుందాతనముతో

కొనసాగింపబడుతుందని మీరు గౌరవప్రతిష్టలు తెచ్చుకుంటారని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :—అధ్యక్షా, ఈనాడు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భముగా మిమ్ములను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. నా అభిప్రాయములో ఒక శాసనసభ కాలం ముగిసిన తరువాత చరిత్రలో మిగిలే వ్యక్తులు ముగ్గురేముగ్గురు; మొదటి వారు సభానాయకుడు, రెండవది సభాపతి, మూడవది పార్లమెంటేరియన్ గా ప్రదర్శన ఇవ్వగలిగిన శాసనసభ్యులు మంత్రులు ఎంతమంది ఉండనివ్వండి పోనివ్వండి, ఐదేళ్ళ చరిత్రలో మిగిలేది బెస్టు పార్లమెంటేరియన్, బెస్టు స్పీకర్, బెస్టు సి.యమ్ ఆ విధంగా మనకు చరిత్ర నిర్వచిస్తున్నది. మీరు కూడా మీ హయాములో ఉన్నత స్థాయిలో ఈ సభను నిర్వహించి ఉత్తమసభాపతిగా పరిగణింపబడతారన్న విశ్వాసం నాకు ఉన్నది. పెద్దలు చెప్పినట్లుగా న్యాయశాస్త్రవేత్తగా, రాజకీయవాదిగా, కళాకారుడిగా మీకు ఉన్న అనుభవం, అపారమైన దక్షతను గురించి వివాదము లేదు. అయితే ఈరోజున అతి క్లిష్ట సమయములో కీలకమైన పాత్ర మీరు నిర్వహిస్తున్నారు. ఒక ప్రక్క అధికార పక్ష అంతరంగాలు ఉంటే ఇటు ప్రతిపక్షాల బహు ప్రవృత్తిని-మా శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పినట్లుగా విలన్ గాను కాక, హీరో గాను కాక కారెక్టరు ఏక్టరు పాత్ర మీరు నిర్వహించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అలాగే ప్రతిపక్షం, మాజీ మంత్రులే కాదు, మంత్రులు మూడు తరహాల వారు ఉన్నారు. ఊహించిన మంత్రులు, ఊడిపోయిన మంత్రులు, ఉండిపోయిన మంత్రులు. ఊహించిన మంత్రులను కూడా దృష్టిలో ఉంచుకొని ఊడిపోయిన మంత్రులతోటి సమానమైన ప్రాతినిధ్యం ఇచ్చి అందరిని పరిరక్షించగలరనే విశ్వాసమును వ్యక్త పరుస్తున్నాను.

Sri M. Venkaiah Naidu :—Is Mr. Syamala Rao one amongst them we would like to know.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అది వెంకయ్యనాయుడు గారే ఊహించాలి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—నే నెప్పుడూ ఊహాగానాలతో నివశించను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—అందుగని వారికి ఆయుస్సు, ఉశస్సు. యశస్సు-నేను ఐశ్వర్యము అనడం లేదు-స్వామ్యవాదంలో ఐశ్వర్యము లేదు—ఆ భగవంతుడు కలుగచేయాలని, ఆ స్థానములోనే ఉండి మంత్రులయిన దివి కొండయ్యచౌదరి గారిని, ప్రభాకరరెడ్డి గారిని అభినందిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దివి కొండయ్యచౌదరి :—అధ్యక్షా, రెండున్నర సంవత్సరాల క్రితం నేను ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నుకోబడ్డాను. ఇప్పుడు తమరు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి మన సభకు మంచి సాంప్రదాయం ఏర్పడిందని నేను

భావిస్తున్నాను. అందులో ముఖ్యంగా నేను వదలివచ్చిన స్థానాన్ని నాతోటిచదువు కున్న నా క్లాస్‌మేట్ అయిన మీరు ఆ స్థానాన్ని అలంకరించడం నాకు ఎంతో సంతోషదాయకంగా ఉంది. మనము ఇద్దరము 1936 ను చి కూడా సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాము. అప్పటి నుంచి కూడా అనేక రంగాలలో మీరు రాణింపుకు వచ్చారు. రాజకీయాలలో ఇప్పటివరకు సాధారణ సభ్యులుగా ఉన్నారు. ఈ రోజున మిమ్ములను గుర్తించి మన ముఖ్యమంత్రి గారు మిమ్ము లను బలపరచారు. మిమ్ములను ఆలస్యంగా అయినా గుర్తించినందుకు నేను, చాలా సంతోషిస్తున్నాను.

10-40 a.m. నేను మిగతా సభ్యులకు కూడా చెప్పవలసిన మాట ఉంది. నేను రాజీ నామా ఇచ్చాక ఈ సభకు ఇదే ప్రథమ సమావేశం. నేను సభ్యులకు కృతజ్ఞతలు తెలియచ్చడానికి నాకు అవకాశం లేకపోయింది. అందువల్ల ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. రెండున్నర సంవత్సరాలు నాకు సహకరించినందుకు— అందులో ముఖ్యంగా ప్రతిపక్షాలకు—నాలో లోటుపాట్లు ఉన్నప్పుడు, అవి అన్ని సరిగా అర్థం చేసుకొని నాతో సహకరిస్తూ వచ్చారు. నేను సక్సెస్‌ఫుల్‌గా ఉన్నానో లేదో నాకు తెలియదు. అది సభ్యులకు తెలియాలి. నేను వారికి మాత్రము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అనేక మందికి అనేక సందర్భా లలో ఆవేశకావేశాలు వచ్చే అవకాశం ఉంది వాటికి లోను కాకుండా పరస్పరం అర్థం చేసుకొని సుహృద్భావముతోటి కార్యకలాపాలను నిర్వహించుకుంటూ వచ్చాము. ఒక విషయం ఇక్కడ చెప్పాలి. దేశములో ఇతర శాసనసభలతో పోల్చి చూసినట్లయితే మన శాసనసభ హుందాతనాన్ని, ఔదార్యాన్ని, ఎఫిసి యన్సీని చాలా చక్కగా రుజువు చేసుకోవడం జరిగింది. నేను చెప్పడంకాదు, అనేకమంది విదేశస్థులు పరిశీలించి మీ శాసనసభను మీరు చాలా చక్కగా నిర్వ హించుకుంటున్నారు అని చెప్పారు. ఇదే విషయం పార్లమెంటులో ఉండే పెద్దలు ఇతర రాష్ట్ర శాసనసభలతో పోల్చినట్లయితే మీ శాసనసభ చాలా హుందాతనంగా ఉందని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు కాని, కాంగ్రెసు సభ్యులు కానివారు ఎవరయినా కూడా నాతో ఎక్కువగా సన్నిహితంగా ఉంటూ నన్ను బాగా అర్థంచేసుకొన్నారని నా అభిప్రాయం. వారు నాకు ఎంతో చేదోడువాదోడుగా ఉంటూ సభా కార్యకలాపాలను నిర్వహించడములో నాతో సహకరించినందుకు వారందరికి కూడా ఈ సభాముఖంగా—ఈ రెండున్నర సంవత్సరాలు నాతో సహకరించినందుకు మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ మిగతా కాలములో నేను వారితో సహకరిస్తారని, సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు నాతో సహృద్భావముతో సహకరిస్తూ నన్ను ఈ కొత్త కార్యక్రమము నిర్వహించడానికి అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను.

ఏది ఏమైనా మనము ఇద్దరము కలిసి చదువుకొన్న మిత్రులం. మీరు కూడా నాకు తగు అవకాశాలు కల్పిస్తారని మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.రామారావు (కగ్గయ్యపేట)):—అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తమగురించి ఎందరో చెప్పారు. నేను రెండు ముక్కలు మాత్రం చెపుదామని అనుకొంటున్నాను. మీ నాటకాలు ఎక్కువగా చూడకపోయినా మీరు వేసిన దుర్యోధనుని పాత్ర మాత్రంచూశాను, అంతఃపురమందు ఉద్యానవనమా? ఏమీ ఈ మయుని కళా చమత్కృతి అని మీరు అన్నమాటలు చాలా వినసొంపుగా ఉన్నాయి. అయితే ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చిత్రించినటువంటి మయుని రచనా చమత్కృతిని గురించి తమరు అభినయించిన ఆ పాత్రను చూసి ఎంతో ఆనందపడేవాణ్ణి. అట్లాగే ఇక్కడకూడా కొంత నటన కూడ అవసరమేమో అనిపిస్తుంది అప్పుడప్పుడు, అది మీకు ఎక్కువగా చెప్పవలసినఅవసరం లేదనుకొంటాను. ఎందుకంటే తమకు తెలుసు, ఎన్నో సంవత్సరాలుగా చూస్తున్నారు. ఇక్కడ కూడా ఉన్నవిలేనట్లునా, లేనివి ఉన్నట్లుగా చెప్పేటటువంటివాళ్లు ఉండవచ్చునేమో తమరు అది గమనిస్తూ అందరికి కూడ అవకాశాలు ఇవ్వాలి ముఖ్యంగా మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో మనం చూసినట్లయితే గవర్నరుగారి ప్రసంగానికి అంతరాయం కలిగించే ప్రతిపక్షాలవారు ఈసారి అంజయ్యగారి హయాములో గవర్నరుగారి ప్రసంగానికి అంతరాయం కల్పించకుండా ప్రశాంతంగా సాగిపోయిన పరిస్థితిని కల్పించినందుకూ మిమ్ములనుకూడా ఏకగ్రీవంగా ఎన్నుకొనడానికి తగిన పరిస్థితిని కల్పించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ:—అధ్యక్షా, ఈరోజు మీరు శాసన సభాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సమయంలో మీకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్నటువంటి, ప్రత్యేకమైన స్థానంలో ఉన్నటువంటి మీకు ఒక ప్రత్యేకమైన బాధ్యత వుందని మీకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. కాని ఒక విషయం మాత్రం చెబుతాను. మీరు శాసనసభ్యులుగా చాలా అనుభవం కలిగిన వారు. రాజకీయ రంగంలో మీకు అనుభవం వుంది. గాలివాటంగా వున్నదానిని చూసి కొట్టుకుపోయే అలవాటు మీకు లేదు, కొన్ని క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు దృఢమైన అభిప్రాయాలతో మీరు నిబ్బరంగా నిలబడిన ఘటనలు కూడా నాకు తెలుసు. ముఖ్యంగా ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం తీవ్రమైన ఉద్యమం జరుగుతున్న సందర్భంలో తాత్కాలికంగా అనేక ఇబ్బందులు ఎదురై ప్రజలనుండి దూరమైన వాతావరణం ఏర్పడిన సమయంలోనూ మీరు సమైక్య ఆంధ్రకోసం ధృఢంగా, నిబ్బరంగా నిలబడిన విషయం కూడా తెలుసు. అందువల్ల అలాంటి అనుభవాలు కలిగి, సాంప్రదాయాలు కలిగి, నిర్దిష్టమైన భావాలూ, నూతన విలువలూ ఉన్నటువంటి మీకు ఈ సందర్భంలో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. కాని ఒక విషయాన్ని మాత్రం గుర్తుచేసి ముగిస్తాను. ఈనాడు ఉన్న ప్రత్యేకమైన పార్లమెంటరీ వ్యవస్థకు ఒక వైపున ప్రమాద సూచనలు కనపడుతున్నాయి. రెండవ వైపున బయట ఏ పేద ప్రజలకోసం మనం అంకితమైనామని చెప్పుకొంటున్నామో, ఆ పేద ప్రజల జీవితాలు సంక్షోభ స్థితిలో ఉన్నాయి. అందువల్ల అడుగడుగునా వున్న పేద ప్రజల అసంతృప్తి అనేక రూపాలలో బయటకువచ్చి ఆందోళనలకూ, పోరాటాలకూ

దారి తీస్తోంది. అందువల్ల బయట జరుగుతున్న అత్యాచారాలూ, ఆందోళనలూ శాంతిభద్రతల పరిస్థితులూ, వివిధ రంగాలలో జరుగుతున్న ఉద్యమాలూ తప్పని సరిగా ఇక్కడ ప్రతిబింబించక తప్పదు. అటువంటి సందర్భాలలో శాసన సభలో కూడా ఉద్రిక్త వాతావరణం ఏర్పడే పరిస్థితులు చూస్తున్నాం. అది సహజం, రాక తప్పదు. అలాంటి సందర్భాలలో తాము తమ రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని యుక్తితో వ్యవహరించి పార్లమెంటరీ సాంప్రదాయాలను కాపాడడంలో ముందువుంటారనీ, శాసన సభకు గౌరవాన్ని తెచ్చిపెడతారని ఆశిస్తున్నాను. మంత్రులు ఒక విషయం చెప్పారు. ఇది విమర్శించే సందర్భం కాదు. ఒక వైపున కొండయ్య చౌదరిగారు ప్రతిపక్ష పాత్రనుగురించి నిర్వచించారు. ఏదో మేము సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరించామని మరొక మిత్రుడు ఈ సందర్భంలో విమర్శ కూడా చేస్తున్నారు. ఈ విమర్శ న్యాయమైనది కాదని నేను చెప్పక తప్పదు. ఈనాడు బయటవున్న సంక్షోభ కరమైన, ఆందోళనకరమైన పరిస్థితులను మేము ఇక్కడ ప్రతిబింబించక తప్పదు. ఈ సందర్భాలలో ప్రతిపక్షాలను అర్థంచేసుకొని వ్యవహరించవలసిన బాధ్యత పాలకపక్షానికి వుంది. వాళ్ళు అలా వ్యవహరించేలా చూడవలసిన బాధ్యత మీకు వుంది. మీకు గల అనుభవంతో యుక్తిగా వ్యవహరిస్తారనీ దృఢమైన అభిప్రాయాలతో మీరు నిలబడి మీరు నిర్వహిస్తున్న పదవికి గౌరవాన్ని తెచ్చిపెడతారనీ, ఈ శాసన సభను జయప్రదంగా నడిపిస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామ మూర్తి (సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి):- అధ్యక్షా, మీరు ఈ సభను అలంకరించి సభాపతి అయిన సందర్భంలో హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ స్థానంయొక్క గౌరవాన్ని మీరు నిలబెట్టాలి. గత నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవా రంగాలలో మీకున్న అనుభవం, న్యాయ శాస్త్రంలో మీకున్న ప్రజ్ఞా—ఈ విధంగా మీకున్న బహుముఖ ప్రజ్ఞా, అనుభవం మీకు అనేక విధాలుగా ఈ సందర్భంలో తోడ్పడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఇంతకుముందు కొంతమంది మిత్రులు మాట్లాడుతూ ఉన్నత శ్రేణి కళాకారుడిగా మిమ్ములను ప్రస్తుతించారు. ప్రస్తుతం నేను సాంస్కృతిక వ్యవహారాల శాఖను నిర్వహిస్తున్న సందర్భంలో మీ ప్రత్యేకత మించిపోలేనిది, ఇది యావత్తు ఆంధ్ర జాతికి గర్వకారణమని మనవిచేస్తున్నాను. వివక్షత లేకుండా అందరినీ సమ దృష్టితో మీరు చూడగలుగుతారనీ, ఉన్నత సాంప్రదాయాలను నిలబెట్టగలుగు తారనీ, దేశంలో ఈ రాష్ట్రానికి ఇదివరకు వున్న గౌరవాన్ని నిలబెట్టి ఆదర్శ వంతంగా మీ విధి నిర్వహణ చేస్తారని విశ్వసిస్తూ మరొకమారు మీకు అభినందన తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

10-50 a. m. Sri H. Sathyanarayana (Adoni):—Mr, Speaker, Sir, I am doubly happy on this occasion—firstly, that you have been elected unanimously; secondly, you happened to be my class-fellow in Law College. The latter is the very very happiest thing in my life. I don't want to indulge in saying how the peaker should be have and how the Speaker should conduct the proceedings, because, I know the

you have come to this position by sheer dint of experience and merit. It may not be out of place that you have joined the grand galaxy of those two people—Mr. Ronald Reagon in America and Mr. M.G. Ramachandran in Madras. Both of them are actors, but you are an actor with difference. You are also a lawyer like our venerable Sri B. Raghava whose Ramadass you have enacted. That day I came and viewed it. You have reminded me of professional Sri Raghavachary. When I said it, you simply told it is a great compliment. It shows of what stuff you are made of. I am happy that you have occupied the place occupied by the geat Sri B. Sambamurthy, first of our Speakers and hope that you will certainly tread in that path equally if not far better than Sri B. Sambamurthy because I know while you are studying law you are a student of good strength.

Finally, you are a great sportsman. If I remember right, you won the Tennis championship of Bombay University. That sportsmanship, I hope, will stand in good stead and you should show that spirit of spoitsmenship particularly to the Opposition and also to this side. As I see you will certainly turn that side, you also turn this side. Leave alone Ministers, Ex-Minister and expected Ministers, there are also poor MLAs who want to speak. so, you have to bear in mind those poor MLAs also. I hope you will keep up the best traditions and you will raise this seat of judgment to those levels which your predecessors have raised. Thank you very much.

श्री शिवलाल [ कारवान ] :— माननिय अध्यक्ष महोदय, वास्तव में ताज का दिन विधांन सभा के लिये एक हर्ष का दिन है।इतना हीं नहीं बल्कि सोंने पर सोहाग यह कि आज आप इस सभा के अध्याक्ष पद पर सूशोभित हुए है। वैसे ही आप का जिला गुंटूर है जहां कि कृष्णा नदी हमेशा से आप के आप के जीयन को पावन करती रही है। आप के नाम में प्रभाकर का शब्द है चिसका अर्थ है रोशनी। आशा है कि इस रोशनी की ज्वाला यहां पर पडेगी और आप अपनी उत्तेजना से काम लेते हुए कांग्रेस आई और श्रीमती इन्दिरा गांधी खी अध्यक्षता ने जो कार्यक्रम चलरहा हे इसको नया रूप देंगे। हमारे अन्जय्या साहब और उनका जो मंत्री मंडल है वह हरिजनों गिरिजनों और आदिवासी लोगों खो ऊँचा उठाने के लिए काम करेगा। सदन में आंध्र-प्रदेश ही नहीं बल्कि सारे देश की जनता के पित के लिए उनके सुख के लिए काम करेंगे। मैं अंत में आपको आपके इस पद पर सुशोभित होने पर धन्यवाद देता हूं।

(శ్రీ) మొగల్ సైఫుల్లా బేగ్ (సీలేరు) :—అధ్యక్ష మహాశయా, ఈ నాడు మీరు అధ్యక్ష స్థానంలో ఏకగ్రీవంగా ఎన్నికై కూర్చుని ఉంటే మాకు నిజంగా ఎంత ఆనందంగా సంతోషంగా ఉన్నదో నాకు నేనే ప్రశ్న వేసుకొన్నప్పుడు నాకు మీతో ఎంతో పరిచయం వున్నది. ఎవరిని చూసినాకూడ మీతో చాలా పరిచయం వున్నదని అంటున్నారు. అయ్యదేవర కాళేశ్వరరావుగారు, బి. వి. సుబ్బారెడ్డిగారు, శశరధరామిరెడ్డిగారు, కొండయ్య చౌదరిగారు ఇదివరలో

స్పీకర్‌గా ఉన్నారు. మీకు కూడ తెలిసే ఉంటుంది. ప్రతిపక్షంలో పుచ్చలపల్లి సుందరయ్యగారు ఉన్నారు. ఇంకా యువకులు ఉన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వ పక్షం, ప్రతి పక్షం నిలబడి మైకులు తెగగొని అలాంటి పరిస్థితులలో కూడ వారు ఎంతో సహనం చూపించారు. కొండయ్యచౌదరిగారు హుందాతనంతో నడిపినారు. కష్టాలు పడి, కష్టాలలో నుంచి వచ్చిన పూజ్యులు అంజయ్యగారు నాయకులు మిమ్ములను గుర్తించడం చాల గొప్పతనమని భావిస్తున్నాను. ఈ సభను సహనంతో చాకచక్యంతో, హుందాతనంతో నడపాలని, భగవంతుడు మీకు ఐశ్వర్యము, ఆయురారోగ్యములు ప్రసాదించాలని కోరుతున్నాను. ఆ స్థానంలో ఉండి హుందాతనంతో నడిపినప్పుడే మేము కూడ తలఎత్తుకొని నడచుకొనేదానికి అవకాశం ఉంటుంది, ఒడుదుడుకులు లేకుండా శాంతిభద్రతలు కాపాడుకుంటూ నడిపించాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. సిద్దయ్య :—అధ్యక్షా, ఇది చాల సంతోషకరమైన విషయం. మన నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఆశీర్వాదంతో, ముఖ్యమంత్రి అంజయ్యగారు, పాలకపక్షం, ప్రతిపక్షం అందరి సహకారంతో ఏకగ్రీవంగా సభాపతి స్థానాన్ని అలంకరించిన ఈ సంతోషదాయకమైన సందర్భంలో ఒక విజ్ఞప్తి నేను చేస్తున్నాను. ఈ శాసనసభ ఏ కొందరికో, కొందరు నాయకులకో పరిమితం కాకుండా అందరు శాసనసభ్యులకు సరైన అవకాశం మీ అధ్వర్యం క్రింద కలుగుతుందని ఆశిస్తున్నాను. ఇదివరలో మన సభ్యులందరు తెలియజేసినట్లు మీరు బహుముఖ ప్రజ్ఞాశాలియే కాకుండా చాల అనుభవజ్ఞులు. నాటకరంగంలో పరిశీలిస్తే ఒక పాత్రతో పరిమితం కాకుండా ఒకే రకమైన పాత్రలే కాకుండా హీరో, విలన్, చారిత్రిక యాక్టర్ వంటి పాత్రలలో నటనతో మాత్రమే పరిమితం కాకుండా డైరక్టర్ కూడ అయినారు. తరువాత, క్రీడారంగములో ప్రవేశించి చాంపియన్ అయినారు. ఈనాడు సభాధ్యక్షు బాధ్యత స్వీకరిస్తున్నారు, ఇవాళ కూడా ఒక చాంపియన్‌గా. భారత దేశంలోనే ఒక ఆదర్శప్రాయమైన సభాపతిగా, యీ శాసనసభాకార్యక్రమాలను విజయవంతంగా నడిపించి, తద్వారా మన ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ సేవ చేసే భాగ్యం అందుకు అన్ని శక్తులూ భగవంతుడు మీకు ప్రసాదించాలని హృదయపూర్వకంగా భగవంతుని ప్రార్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—తరువాత వారి పేరు పిలిచే ముందు ఒక చిన్న మనవి. ఇంకా పది మంది ఉన్నారు. మీరందరూ నాటకాల గురించి, నా అనుభవం గురించే చెప్పాను, స్టేజీ పై పున్నప్పుడు సరియైన యాక్టర్ ఏమి చేస్తాడంటే ఆడియన్స్ రియాక్షన్ గమనిస్తూ ఉంటాడు, చక్కగా రిసీవ్ చేసుకుంటూ వుంటే బాగా నటిస్తాడు, అలాగే పబ్లిక్ ప్లాట్‌ఫారంపై మాట్లాడే వారు కూడా ఆడియన్స్‌ని గమనించి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ పూల సుబ్బయ్య :—తమరు చెప్పింది బాగానే వుందిగాని, యాక్టర్‌ను అయితే ప్రేక్షకులు చూస్తారు, డైరెక్టర్‌నయితే చూడలేరుగదా,

మిస్టర్ స్పీకర్—దయచేసి, క్లుప్తంగా చెబితే బాగుంటుంది.

శ్రీ పి. శేషావతారం—(పంచాయతీరాజ్ శాఖామంత్రి) అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా యీ విశిష్ట స్థానం అలంకరించినందుకు చాలా గర్వపడుతున్నాను. మీరు ఏ రంగములో పని చేసినా, దానిలో చాలా నిష్ణాతులుగా, ప్రత్యేకమైన వ్యక్తిత్వం నిలుపుకున్న వారిగా రాణించారు. గౌరవసభ్యులందరూ మిమ్మల్ని క్రీడాకారులుగా, కళాకారులుగా, అనేక విధాలుగా అభివర్ణించారు, ఈరోజున మీ పాత్ర మీరు మాట్లడడం కాదు, మాఅందరిచేత మాట్లాడిస్తారు, సభలో ఎప్పుడయినా ఉద్రేకాలు చెలరేగితే, శాంతియుతంగా, హాస్యధోరణిలో హాస్యరసాన్ని కురిపించి, సభను ఉల్లాసంగా, ఉత్సాహంగా సరియైన పద్ధతిలో నిర్వహించే బాధ్యత ఈనాడు మీపై ఉన్నది, ఇంక, ప్రజాస్వామ్యం అన్నప్పుడు ఒక జటిలమైన సమస్య వచ్చినప్పుడు—సంఘర్షణ, వివాదపూరిత వాతావరణములో గాక, అందరినీ ఒప్పించి, మెప్పించి, నిరంతరం సంప్రదింపుల ద్వారా, సమస్య పరిష్కరించే సాంప్రదాయం ప్రజాస్వామ్యంలో మౌలికంగా ఉన్నది, ఆ విషయంలో మీది, ప్రత్యేకంగా, పెట్టింది పేరు, ఏ సమస్యవచ్చినప్పటికి, తొణక్కుండా బెణకుండా. మీరు అనుకున్న అభిప్రాయానికి ఇతరులను తీసుకురావడంలో రోజుకొక కొత్త ఆలోచన, ఒక కొత్త పథకం రూపొందించి అందరి అభిమానం ఐక్యతను సాధించడంలో మీరు అనేక సమస్యలసందర్భంలో మీరు ప్రజ్ఞ చూపించారు, అదేవిధంగా, యీ లక్షణాలన్నీ యీ సభకు మీ ద్వారా లభించి, యీ సభ ఉత్తమ సాంప్రదాయాలు నెలకొల్పే విషయంలో ఉజ్జ్వల భవిష్యత్తును మీ పర్యవేక్షణలో సాధిస్తుందని మనసారా ఆశిస్తూ, మీ యీ ఉద్యోగ కాలములో మీరు అత్యున్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.వి. శేషారెడ్డి :— అధ్యక్షా, మిమ్మల్ని మరొకరితో పోల్చడం వీలు కాదు. ఎందుకంటే—ఎవరయినాసరే, ఏదో ఒకదానిలో ఆరితేరి ఉంటారు. కాని, మీరలా కాదు. అనేక రంగాలలో మీరు ఆరితేరినవారు. విద్యారంగమే తీసుకుంటే-మీరు మూడు యూనివర్శిటీలలో విద్యనభ్యసించారు. నాటక కళా రంగములో, సినిరంగములో యాక్టర్‌గా-హీరోగా, విలన్‌గా, కారెక్టర్ యాక్టర్‌గా, డైరెక్టరుగా, నిర్మాతగా కూడా మీరు రాణించారు. అంతేగాక, మీరు క్రీడారంగములో కూడ ఆరితేరినవారు. ఛాంపియన్‌షిప్ పొందారు. ఈ సందర్భంలో ఒక విషయం మీ దృష్టికి తీసుకువద్దామనుకుంటున్నాను, పూర్వం యీ ఉన్నత స్థానాన్ని అలంకరించిన స్పీకర్సు ప్రతిపక్షంపై ఎక్కువ అభిమానం చూపిస్తూ వచ్చారు. మిత్రుడు, సోదరుడు శ్రీనివాసులురెడ్డి చెప్పినట్లుగా, మాజీ మంత్రులేగాకుండా, ఎక్స్‌పెక్టెడ్ మంత్రులేగాకుండా, అందరు సభ్యులనూ మీరు సమానంగా చూస్తారని ఆశిస్తున్నాను, ముఖ్యంగా, ఉద్యమకారులకు, ఆందోళనకారులకు స్థానాలు లభించే రోజులు యివి. ఆ విధంగా కాకుండా, ఏ సభ్యుడు మీరిచ్చిన ఆదేశాలను క్రమశిక్షణతో అనుసరించి వ్యవహరిస్తాడో అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని అవకాశమిస్తారని, యీ పదవిలో మీరు స్పోర్ట్సుమన్ స్పిరిట్‌తో, హీరోగా, ఎటువంటి జటిల సమస్యలు ఎదురైనా స్పోర్ట్సుమన్ స్పిరిట్‌తో వ్యవహరించి, ఉత్తమ సాంప్రదాయాలను, ఉన్నతాశయాలతో

నెలకొల్పుతారని, ఇందిరాగాంధీగారు ప్రవచించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి ఆచరణలో నాంది పలుకుతారని ఆశిస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు మిమ్మల్ని మనసారా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామిరాజు (కైకలూరు):—అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు పెద్దలంతా అభినందనలు తెలిపారు. వారితో ఏకీభవిస్తూ కొద్ది నిమిషాలు, నా అభిప్రాయాలు కొన్ని మీకు తెలియజేయదలచుకున్నాను.

అధ్యక్షా, మీరు ఒక్కసారి మన సభ వెనకటి ప్రొసీడింగ్స్ చూస్తే ఒక విషయం తెలుస్తుంది—మినిమమ్ 25 పర్సెంట్ ప్రొసీడింగ్సులో-'ఆగండి, దయచేసి కూర్చోండి, నో నో నో' యిటువంటి వర్డ్సు వుంటాయి. మేము మాట్లాడడానికి ప్రయత్నించడము, అధ్యక్షులవారు నో నో నో అని అంటూవుండడము, కొన్ని సందర్భాలలో హౌస్ ఎడ్జర్న్ కావడము, తగాదా పడడము, యిటువంటి వన్నీ తమరు గమనిస్తారు. 25 పర్సెంట్ వరకూ యిటువంటివి మీకు కనబడతాయి. ఈ పర్సెంటేజ్ తగ్గించాలని నేను మిమ్మల్ని కోరుకుంటున్నాను. పూర్వం ఒకప్పుడు నేను కోరం విషయంలో చెప్పాను. హౌస్ ప్రొసీడింగ్సు టెలివైజ్ చెయ్యడం గురించి నేను సూచించాను. అప్పుడువున్న స్పీకరుగారు నాకు హామీ ఇచ్చారు. అప్పుడు పానెల్‌లో వున్నవారు స్పీకర్‌గారికి యీ సూచన తెలియజేస్తామని అన్నారు. వారు ఎందుకు చెప్పలేదో తెలియదు. దానిపై నాకు మాత్రం సమాధానమేమీ రాలేదు. ఇది టెలివైజ్ చేస్తే ఎట్లా ఉంటుందో మీకు తెలుసు. వేరే చెప్పనక్కరలేదు. అలాగే, మరొక విషయం, ఒకరు నాయకులు కాగానే, పదవిలోకి రాగానే అభినందించడం, దిగిపోయిన తరువాత వారిని మరచిపోవడం జరుగుతూ ఉంటుంది. దిగిపోయిన తరువాతకూడ వారిని గౌరవించే, అభిమానించే పరిస్థితి ఉండాలి. పదవిలోకి వచ్చిన మొదటిరోజునుంచి అభినందనలు చెప్పడం ప్రజా సమయాన్ని, ధనాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుంది. నేను ఎందుకు చెబుతున్నానంటే ఎవరైనా ఏదైనా చెబితే హాయిగా వుందాగా విని పరిష్కరించాలనే ఉద్దేశం కలవారు కనుక చెబుతున్నాను. లేకపోతే ఈ
11-10 a.m మాత్రం మాట్లాడవలసిన అవసరం లేదు. కండోలెన్స్ తీర్మానాలపై మనం ఇక్కడ మాట్లాడుకుంటున్నాం. మహానుభావులు మరణించిన సందర్భంలో వారిపట్ల మనం శ్రద్ధ చూపిస్తున్నాం. మన సమావేశాన్ని ఎడ్జర్న్ చేసుకోడంలో ఆ ఉద్దేశం కనబడుతుంది. అటువంటి వారు స్వర్గస్థులైన తరువాత వారు లేని లోటు తీర్చాలంటే శాసనసభ సమావేశాన్ని పొడిగించి మన సమస్యల గూర్చి ఇంకా మాట్లాడుకుంటే మంచిది కాని, వారు పోవడం ఒక లాస్. సభ సమావేశం ఎడ్జర్న్ కావడం మరొక లాస్. ఇటువంటి విషయాలలో క్రొత్త విధానం తమరు తీసుకురావాలని నా అభిప్రాయం. వారియెడల సానుభూతితో పాటు ఆ విలువను శాసనసభ ద్వారా ఇంకా పెంచుకోవాలని అటువంటి విధానం పెట్టాలని తమరిని కోరుతున్నాను. మనిషి అన్న తరువాత ఆలోచించుకోవాలి. యథార్థం చెప్పడానికి కూడా ధైర్యం కావాలి. రాను రాను అటువంటి ధైర్యం కోల్పోతున్నాను. కడుపులో ఉన్నది ఠకీమని చెప్పడం ఎంత అవసరమో చెబు

తున్నది ఎంతవరకు స్వీకరించుకుంటున్నారో అన్నది కూడా చూడాలి. అందువల్ల ఇంతటితో ముగిస్తూ మరొక అవకాశం ఇచ్చినప్పుడు మిగిలినది చెప్పేది ఏమైనా మనవిచేస్తాను.

శ్రీ ఎ. వీరప్ప:—అధ్యక్షా, ప్రారంభంలోనే మేము మాట్లాడానికి లేస్తే ఎందుకు లేవాలని జయపాల్ రెడ్డి గారి వాదన. కొండయ్య చౌదరి గారి దృష్టి ఎప్పటికి అటువైపే ఉండేది. ఇటువైపు వారు అక్కడ అళ్వార్ దాసు గారు గోల పెడుతూనే ఉండేవారు. అభినందనలు చెప్పడానికి లేస్తేనే అబ్జక్షన్ వచ్చింది కనుక తమరు మమ్మల్ని ఒక కంట కనిపెట్టి ఉండాలని కోరుతున్నాను. పదేపదే తమరు ఇచ్చే ఆదేశాలకు మేము బద్ధులమై ఉండేవారమే. అందువల్ల నేను ఎక్కువ మాట్లాడకుండా తమరు ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ శుభ సమయంలో నా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ పదవికి తమరు అన్ని విధాల తగిన వారని ఇతరులు చెప్పిన వాటితో నేనూ ఏకీభవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (నాగర్ కర్నూలు):—అధ్యక్షా, మీరు సభాపతి ఐనందుకు చాలా సంతోషిస్తున్నాను. 35 సంవత్సరాల నాడు మద్రాసులో మొట్ట మొదట 'మంగళ సూత్రం' సినిమాలో హీరోగా ముఖానికి రంగు పూసుకున్నప్పుడు చూసి చాలా అందంగా ఉన్నారనుకున్నాము. సాయంత్రం రంగు తీసివేసిన తరువాత నల్లగా కనిపించారు. మీ ప్రక్క నాయకురాలు ఎర్రగావున్నది. మీకూ మాకూ మిత్రుడు సినిమా తీయడం, చూడడం జరిగింది. ఇప్పుడు తల పండి వెంట్రుకలు నెరసి అనుభవంతో నిండిన మీరు ఆ కుర్చీకి ఈ సభకు మంచి సాంప్రదాయం కలుగచేస్తారనే విశ్వాసం నాకు ఉంది. ఒ విషయం తమ దృష్టికి తేవాలి. ఇక్కడ 295 మంది శాసన సభ్యులం ఉన్నాము. కొండయ్య చౌదరి గారి దృష్టి ఎప్పుడూ అటు ప్రక్కకే పోయేది. ఈ శాసన సభలో కాంగ్రెసు పార్టీ వారైనా వేరే పార్టీల వారైనా ప్రతి శాసన సభ్యుడూ తమ తమ జిల్లాలకు సంబంధించి నియోజక వర్గాలకు సంబంధించి ఏవైనా విషయాలు చెప్పదలచుకున్నప్పుడు సభాపతి దృష్టి అటు వైపుకు పోవడం, మేము చేతులు ఎత్తినప్పటికి వాటికి కనబడక పోవడం ఒక సాంప్రదాయమై పోయింది. దానిని మీరు సవరించాలి. తక్కువ సంఖ్యలో ఉన్న ప్రతిపక్షం వారికి అదనంగా కొంత సమయం ఇస్తే ఇవ్వవచ్చును. కాని పూర్తిసమయం వారికే ఇచ్చే ఈ బెంచీలలో ఉన్న వారిని ఖాళీగా కూర్చుండ చేసే పరిస్థితి తమరు తీసుకు రాలని అనుకుంటున్నాను.

Sri A. Eswara Reddy (Tirupathi):—Speaker sir, I heartily fecilitake you and congratulate you over this unanimous election of this August body ఇంత కాలం రాజకీయాలలో ఉంటూ చాలా కాలం శాసన సభ్యుడుగా ఉంటూ ఇప్పటికైనా తమ ఔన్నత్యాన్ని గమనించి ముఖ్య మంత్రి గారు కాని ఇతర పెద్దలు కాని అందరూ సహకరించి ప్రతిపక్షాలతో సంప్రదించి తమరు ఎన్నికకి ఏకగ్రీవంగా అయ్యేట్లు చేసారంటే అది తమ ఔన్నత్యానికి విశిష్టతకు నిదర్శనంగా నేను అనుకుంటున్నాను. ప్రతిపక్ష సభ్యులు చెప్పినట్లు, తమరు

స్పీకరు కాగానే ఏ పార్టీకి చెందనివారు అవుతారు. కాంగ్రెసు–ఐ పార్టీకి చెందిన వారైనప్పటికి తమరు స్పీకరు కాగానే అందరిని చూసుకోవలసిన బాధ్యత మీపై పడిం. మీ ఔన్నత్యాన్ని సభా సాంప్రదాయాన్ని నిలబెట్టగలుగుతారనే విశ్వాసం మా కందరకు ఉంది. మీరు మాతోపాటు శాసన సభ్యుడుగా ఉన్నప్పుడు తమరు అప్పుడప్పుడు పాయింట్స్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తూండేవారు. వాటిలో మిస్టేక్ ఆఫ్ ఫాక్ట్ కాని మిస్టెక్ ఆఫ్ లా కాని ఎక్కడా ఉండేది కాదు. ఏదో వేళాకోళం సభాదృష్టిని మళ్లించడానికి చేసే వారు కాదు. యువకులైన శాసన సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేనప్పటికి సభాపతి దృష్టిలోనికి రావడానికి సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడానికి ప్రయత్నం చేయడం జరుగుతూ ఉంటుంది. కాని మీరు విశిష్టమైన పద్ధతిలో పాయింట్ ఉంటేనే రెయిజ్ చేసేవారు. అధ్యక్ష స్థానంలో ఉండే వారు కూలంకషంగా గమనించే నిర్ణయం చేయవలసి వచ్చేది. ఇది నేను గమనిస్తూనే వచ్చాను. ఇప్పుడు ఎవరైనా ఏదైనా చెబితే అందులో న్యాయాన్ని
11-20 a.m. చూసి నిర్ణయించే భాగ్యం తమకు వచ్చింది తప్పకుండా ఈ విధిని మీరు నిర్వహించగలరని సభ్యులందరూ ఏకగ్రీవంగా తెలియచేసారు. మరొక విషయం. యువతరం పరిస్థితి ఎట్లా ఉందంటే బేబి ఆర్ ఎ కార్ ఏది కావాలని అడిగితే బేబీ వద్దు, కారు కావాలనే పరిస్థితిలో ఉన్నారు. ప్రతి ఒక్కరూ మంత్రి పదవినే కాంక్షించే ఈ రోజుల్లో శాసన సభకు రింగ్ మాస్టర్‌గా ఉంటూ అందరిని ఆడించే పరిస్థితి మీకు వచ్చింది. ఈ శాసన సభ ఔన్నత్యాన్ని మీరు పెంపొందిస్తారనే విశ్వాసం మాకు పూర్తిగా ఉంది. ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా తరఫున మా పార్టీ తరఫున అభినందిస్తున్నాను.

Since, I come from the very feet of Lord Venkateswara I invoke the blessings of the Lord Venkateswara for a purposeful tenure of office and purposeful career for you, Sir. Thank you.

శ్రీ శ్రీనివాసరావు:— అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మీ కాలంలో ఈ సభ ఉన్నత ప్రమాణాలు సృష్టించి తెలుగు ప్రజల సమస్యలు ఆశయాలు ప్రతిఫలించే విధంగా శాసన సభ కార్యక్రమాలు నిర్వర్తించబడి ఉన్నతమైన సాంప్రదాయాలు నిలబెట్టబడతాయని నాకు పూర్తిగా విశ్వాసం ఉంది. ఈ శాసన సభ సమావేశాలు కనీసం 172 రోజులైనా జరుగవలసి ఉండగా గత రెండున్నర సంవత్సరాలుగా అటువంటిది జరుగలేదు. ఇందుకు ఎక్కువ సమయం వినియోగించి ఉన్న చట్టాలను ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా చేయవలసిన కర్తవ్యం ఉందని మనవి చేస్తున్నాను. శాసన సభ గౌరవ ప్రతిష్టలు సభ్యుల గౌరవ ప్రతిష్టలు నిలబెట్టవలసిన అవసరము ఎంతైనా వుంది. సమాజంలో ఉంటున్న ఒడుదుడుకులు తమకు తెలిసినవే. వాటిని పరిష్కరించగలుగుతారనే విశ్వాసము మాకు వుంది. మరొకసారి నా శుభాకాంక్షలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటరావు (హుజూరాబాదు):— ఈ సభ ఏకగ్రీవముగా మిమ్ము లను అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు సంతోషిస్తున్నాను. హృదయపూర్వక ముగా మిమ్ములను అభినందిస్తున్నాను. ఆల్ఫబెటికల్ ఆర్డరులో మా పేర్లు వెను కకు వచ్చాయి కాబట్టి మేము వెనుక బెంచీలలో కూర్చొనవలసి వచ్చింది. బ్యాక్ బెంచర్స్‌కి అవకాశము లేదని తలంచకూడదని మేము కూడ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన విషయాలు ఎన్నో వుంటాయని మనవి చేస్తున్నాను. మేము మంత్రుల ఇళ్లకుపోతే వారు క్యాంప్‌కి వెళ్లారనో, లేక విశ్రాంతి తీసు కొంటున్నారనో చెప్పడం జరుగుతూ వుంటుంది. అందువల్ల మీద్వారా మంత్రుల దృష్టికి తీసుకువచ్చే అవకాశమును మాకు కూడ కలుగచేయాలని కోరుతున్నాను. పాలకవర్గ సభ్యులకు అవకాశము యిచ్చే అవసరం లేదనుకొంటూవుంటారు అప్పు డప్పుడు. ప్రతిపక్షాలవారికి మాత్రమే అవకాశం యివ్వాలనే అపోహ వుండ కూడదు. మాకు కూడ చెప్పుకొనే సమస్యలు వుంటాయి. వాటిని చెప్పే అవ కాశం మాకు కూడ కలుగచేయాలని మనవి చేస్తున్నాను. మీరు మంత్రిగా వున్న పుడు మీతో సంప్రదింపులు చేసిన సందర్భాలలో మీలో వున్న ఆవేశము, ఆర్ద్రత, మీ భావాలు నన్ను ఎంతో ముగ్ధుణ్ని చేసినవి. సభ సక్రమ నిర్వహణకు మీరు కృషి చేయగలరని నమ్ముతూ నాకు ఈ అవకాశం యిచ్చినందులకు మిమ్ములను మరొకసారి అభినందిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. నాగేశ్వరరావు (పొన్నూరు):— అధ్యక్షా, శ్రీ దివి కొండయ్య చౌదరిగారు, శ్రీ ప్రభాకరరెడ్డిగారు గత 8 సంవత్సరాలుగా అధ్యక్ష పాధ్య క్షులుగా వుండి చాల హుందాగా వ్యవహారం చేశారు. అదేవిధంగా మీరుకూడా చాల హుందాతనముతో మీకు వున్న ఒరిజినల్ ఐడియాస్‌తో ఆ పదవికి ప్రతిష్ట తీసుకువస్తారని ఆశిస్తున్నాను. గుంటూరు జిల్లాకు చెందిన శ్రీ నల్లపాటి వెంక ట్రామయ్యగారు గతములో స్పీకర్ అయినారు. మరల ఎన్నో సంవత్సరాల తరువాత మీరు స్పీకరుగా రావడం మా జిల్లా అదృష్టము. దేవుడు మీకు ఆయు రారోగ్యములు ప్రసాదించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— అధ్యక్షా, 14 సంవత్సరాల తమ శాసన సభా జీవితములో, ఆంధ్ర ప్రదేశ రాజకీయ జీవితములోని ఒడిదుడుకులను మెరుగు తరు గులను, బాగోగులను చూచి, వాటిలో భాగస్వామిగా వుండి, అనుభవించి, పండి పరిపక్వమయిన రాజనీతిజ్ఞులుగా పేరు ప్రఖ్యాతులు పొందిన ఈనాడు ఈ శాసన సభా అధ్యక్ష స్థానాన్ని అలంకరించడం మా అందరి అదృష్ట ముగా భావిస్తున్నాను. మా పార్టీ తరఫున మిమ్ములను సముచితముగా ఎంపిక చేసినందుకు మా ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెల్పుతున్నాను. అంతేకాక మీరు ఏకగ్రీవముగా ఎన్నికవడానికి దోహదము చేసిన ప్రతిపక్ష నాయకులకు ప్రతిపక్ష సభ్యులకు నా కృతజ్ఞతలు తెల్పుతున్నాను. మీరు విద్యార్థి దశలోనే 11-30 a.m. మంచి క్రీడాకారుడిగా పేరు ప్రతిష్టలు సంపాదించారు.

మీరు లయోలా కాలేజీలో బి.ఎ. పట్టా తీసుకున్న తరువాత, బొంబాయి యూనివర్శిటీ, పూనాలో లా పట్టాను పొందారు. ఆ సంవత్సరములో మీరు టెన్నిస్ ఛాంపియన్‌గా, బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌గా పేరు సంపాదించి

ఆంధ్ర విద్యార్థులు గర్వపడే రీతిలో మీరు మీ విద్యార్థి దశను ముగించారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన కొద్ది కాలములో మీ ప్రౌఢ యుగ కాలములో కళా రంగములో ప్రవేశించారు. సినిమాలను తీసారు. సినిమాలలో నటించారు. నాటక కళ పైన ప్రత్యేక అభిమానాన్ని చూపించారు. నాటక కళను పోషించిన మహనీయులలో బళ్ళారి రాఘవగారు పేరెన్నిక గన్నవారు. అలాంటి వారి శ్రేణిలో మీరు కూడ ఆ రోజులలో ప్రయాణం చేశారు. మిత్రులు సత్యనారాయణ గారు చెప్పినట్లు బళ్ళారి రాఘవ తరువాత రామదాసు పాత్రను పోషించగలిగిన నాటక కళాకారుడు మీరు తప్ప ఆంధ్రదేశములో వేరే ఎవ్వరూ లేరని చెప్పడం అతిశయోక్తి కాదనుకొంటాను. మీ రామదాసు పాత్రను చూసి ఆనందించే అవకాశం నాకు కలిగినది. ఈ సంవత్సరం బడ్జెటు సమావేశాల సందర్భములో శాసన సభ్యులు పాల్గొనేటట్లు స్పోర్ట్సు, వినోద కార్యక్రమాలు జరపాలన్నప్పుడు, అక్కడున్న మిత్రులు స్పీకరుగారి రామదాసు పాత్రను మనము చూసే అదృష్టము వుంటుందా అని ప్రశ్నించారు. అలాంటి అవకాశము మీరు మాకు కల్పిస్తే చాల సంతోషిస్తాము. మీ రాజకీయ జీవితము 14 సంవత్సరాల క్రితం ప్రారంభమైనది. ఈ సభలో పేరెన్నిక గన్న ఉపన్యాసకులలో మీరు ఒకరు. 1973లో ఆంధ్ర ప్రాంతములో ఝంఝూ ప్రభంజనము వీచినపుడు దానికి వ్యతిరేకముగా ఎదురొడ్డి నిలబడిన వారిలో అగ్రగణ్యులు మీరు. ఆ రోజులలో మీరు పడిన కష్టాలు, నష్టాలు నాకు స్వయముగా తెలుసు. మీ యింటి మీద దాడి జరగడం, మీ ఆస్తులను నష్టపరచడం, మీకు బాపట్లకు వస్తే మీకు ప్రాణహాని కూడ జరుగుతుందని బెదిరించడం, మీరు యిక్కడ వుండగా ఘెరావ్ చేయడానికి ప్రయత్నాలు జరిగినవి. వాటన్నింటిని మీరు అచంచలముగా ఎదుర్కొని ఆంధ్రుల ఐక్యతకు మీరుపడిన పాట్లు నిజానికి చరిత్రకు అందకపోయినా నా స్మృతి పథములో నిలిచివుంటాయి. 6 సూత్రాల పథకమును రూపొందించడములో మీరు ఢిల్లీకి చేసిన యాత్రలు, ఢిల్లీలో ఉన్న పెద్దలతో పడిన పాట్లు విద్యార్థులతో సంప్రదించి వారిని సరియైన మార్గానికి తీసుకువచ్చిన ప్రయత్నాలు, వేర్పాటు వాదులతో చేసిన మంతనాలు ఎక్కడా లిఖింపబడకపోయినా నా స్మృతిపథములో వున్నాయి. వాటిని యిక్కడ చెప్పి శాసన సభ రికార్డులలో వచ్చేటట్లు చేయడం నా ధర్మమని భావిస్తున్నాను. ఆ విధంగా సమైక్యతకు మీరు నిర్వహించిన పాత్ర మరువరానిది. సమైక్యతకోసము నిలువగలిగాము అయితే ఫలితము మీకు, నాకు దక్కలేదు: సమైక్యతకోసం కృషి చేసిన వారికి దక్కలేదు. అయినా నిరాశ, నిస్పృహ పడలేదు. కాని దాని ఫలితము ఈ రోజున చూస్తున్నాము. ఈరోజున ఆ గౌరవ స్థానమును మీరు అలంకరించినప్పుడు మీకు ఆనాటి త్యాగ ఫలితమే దక్కినదని సంతసిస్తున్నాను. ఈ సభా కార్యక్రమాలను సవిధంగా జరపాలనే మీమాంస పైన మీకు హిత బోధ చేసే సాహసం నాకు లేదు. రాజ్యాంగానికి, న్యాయశాస్త్రానికి సంబంధించిన విషయాలను సూక్ష్మముగా పరిశీలించగలిగిన బుద్ధి కుశలత, సభా హక్కులను భంగపరిచి, వ్యతిరేకించే వారి మీద క్రమశిక్షణను అమలుచేసే గంభీరత, శాసనసభ్యులు శాసన సభలో వ్యవహరించవలసిన సందర్భంలో వారిని ప్రోత్సహించి చర్చలలో పాల్గొనివ్వడంలో మీకు వున్న మధురత, సౌశీల్యత మీకు వెన్నతో పెట్టిన విద్య

అందువల్ల ఈ శాసనసభా కార్యక్రమాలు మీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా సాగుతాయనడంలో నాకు సందేహం లేదు. ఆరుకోట్ల ఆంధ్రప్రజల జీవితానికి అద్దం పట్టవలసిన ఈ ప్రజా వేదిక ప్రజాస్వామ్య పద్ధతిలో తీర్చిదిద్ది ఆంధ్రులు ప్రగతి పథంలో పయనించటానికి మీ చర్యలు ప్రభావితం చేయగలవనే విశ్వాసం నాకు వుంది. ఇంతకుముందు శివలాల్ యాదవ్‌గారు చెప్పినట్లు వృధా వాదోప వాదనలు, కాలయాపన దోషాలు పరిష్కరించి ఈ ప్రజాస్వామ్య వేదికకు కాంతిచేకూర్చే విధంగా ప్రభాకరుని నామాన్ని సార్థకం చేయగలరనే సంపూర్ణ విశ్వాసం నాకుంది. ఇంతకు ముందు స్పీకరుగా వున్న కోండయ్య చౌదరిగారు చాలా చక్కగా కార్యక్రమాలను నడిపించారు. తరువాత తాత్కాలిక స్పీకరుగా వున్న మూర్తి రాజుగారు కూడా తాము స్పీకరుగా వున్న కొద్ది కాలంలో సమావేశాలు లేని సమయంలో కూడా ఇక్కడకు వచ్చి ఆఫీసులో కూర్చుని ఎప్పటి కార్యక్రమములు అప్పుడు చూస్తూ గత రెండు రోజుల్లో కూడా చక్కగా కార్యక్రమాలను నెరవేర్చినందుకు, ఏకగ్రీవంగా ఎన్నికైన మీకూ మా పార్టీ తరపున, సభ తరపున నా కృతజ్ఞతలు తెలియచేస్తూ మిమ్ములను మరొకసారి నా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సభానాయకులు అంజయ్యగారూ, ప్రతిపక్ష నాయకులు 11-40 a.m
సుందరయ్యగారూ, ఎచ్చన్నగారూ, జైపాల్ రెడ్డిగారూ. రాజేశ్వరరావుగారూ, వెంకయ్యనాయుడుగారూ, మిత్రులారా ఈ కార్యక్రమానికి దాదాపు రెండు గంటలు పట్టింది. ఒకప్పుడు నేను కూడా ఇలాగే ఇక్కడ కూర్చున్న సభాపతిని శ్లాఘిస్తూ మాట్లాడిన వాడనే. ఒక ప్రముఖ న్యాయవాదిని నీవు హైకోర్టు జడ్జిగా వెడతావా అని అడిగితే ఆయన ఒక సమాధానం చెప్పాడు. ఎంత సమయం అయినా సరే నా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటానికి నాకు ఓపిక వుంది కాని ఇంకెవరో నాలుగు గంటలు మాట్లాడితే వినడం కష్టం అని సమాధానం ఇచ్చాడట. నా గురించి రెండు గంటల నుండి చెబుతూవుంటే కొద్ది బాధగా వుందనుకోండి అయినా తప్పదు. నన్ను ఈ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు మీ అందరకూ నా నమస్కారాలు. నన్నుగురించి మాట్లాడుతున్న సందర్భంలో మిత్రులు జైపాల్ రెడ్డిగారు ఒక మాట అన్నారు. "Like the Tower of Paisa, you may lean but do not fall" అని. నేను వారికి ఒక మాట మనవిచేస్తున్నాను. I may appear to lean but I do not lean. So I do not fall అని. అధ్యక్షస్థానంలో వున్నవారు ప్రతిపక్షం వైపు చూస్తారు, స్వపక్షం వైపు చూడరనే గ్రీవెన్స్ ఒకటి వుంది. ఇదివరకు ఎట్లా వున్నదో ఏమో కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఆ మూల నుండి ఈ మూల వరకూ స్వపక్షం వారు వున్నారు.

శ్రీ యం. ఓంకార్ :—మమ్మల్ని చూడకుండా వుండే ప్రమాదం లేకుండా చేయండి.

శ్రీ మిస్టర్ స్పీకర్ :—పూల సుబ్బయ్యగారు ఒక ముఖ్య విషయం చెప్పారు. ఇది చాలా కాలంగా [illegible] వేధిస్తున్న సమస్య. [illegible] అధ్యక్షుడు అయిన వాడు పార్టీ నుండి రాజీనామా చేసి ఏ పార్టీకి చెందనివాడుగా [illegible]

లేక పార్టీలో వుంటూనే నడిపించవచ్చునా అనేది ఆ సమస్య. కన్వెన్షన్స్ అటూ ఇటూ కూడ వున్నాయి. ఒక ఐడియాలజిని నమ్మిన వ్యక్తి ఆ పార్టీకి రాజీనామా చేసినంత మాత్రాన వాటిని నమ్మకుండా వుంటాననేది తప్పు. సూత్రప్రాయంగా రాజీనామా చేసినా నడిచే నడకలో ఏపార్టీనుండి వచ్చారో దానిని బలపరిస్తే అది హిపోక్రసి అవుతుంది కాని మరొకటి కాదు. నేను చాలాకాలం ఎడ్వకేటుగా పని చేశాను. ఎడ్వకేట్ వృత్తిలో వున్న గొప్పదనం ఏమిటంటే అబ్జెక్టివ్‌గా నడవాలి. సక్సెస్‌ఫుల్ కావాలంటే అబ్జెక్టివ్‌గా పని చేయాలి. సబ్జెక్ట్‌ను అబ్జెక్టివ్‌గా తీసుకొని, పార్టీ రహితంగా, పార్టీకి అతీతంగా సమస్యలను పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇస్తున్నాను. నాపై గురుతరమైన బాధ్యత వుందని అనుకుంటున్నాను. ఈ నాలుగు గోడల మధ్య వున్న ఈ సభకు అధ్యక్షుడుగా వున్న వ్యక్తికి తిరుగులేని అధికారం వుంది. హైకోర్టు జడ్జి కంటే ఎక్కువ అధికారాలు వున్నాయి. హైకోర్టు జడ్జి తప్పు చేస్తే దానికి అప్పీలు వుంది, డివిజనల్ బెంచికి పోవచ్చు. ఇక్కడ అధ్యక్షుడు తప్పు చేస్తే దానికి అప్పీలు లేదు. ఏదైనా నిర్ణయం చేసేటప్పుడు గురుతరమైన బాధ్యత అధ్యక్షుని పై వుందని నేను గుర్తించాను. ఆ మాదిరిగా వ్యవహరించటానికి నేను ప్రయత్నం చేస్తానని హామీఇస్తున్నాను. కొత్త పంథాను త్రొక్కతామా అన్న ఆలోచన అప్పుడప్పుడా వస్తూవుంటుంది. ఇక్కడ జరిగే కార్యక్రమాలకు సంబంధించి స్పీకరు ఒక రిఫరి. సక్రమంగా, ప్రశాంత వాతావరణంలో ఈ సభను నడవడంలో స్పీకరు డ్యూటీస్ పరిమితంగా వున్నాయి. అయితే నేను అనుకుంటున్నాను. రాజకీయంగా అనేక పార్టీలవారికి, వారి వారికి వున్నటువంటి ఐడియాలజీస్ వున్నా అందరి ధ్యేయం సమాజములో ప్రతి మానవుడియొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని చెబుతున్నారు గాబట్టి ఒక చోట కాంగ్రెస్ ప్రభుత్వం రావచ్చు, యింకొక చోట కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం గావచ్చు, మరొక చోట లోక్‌దళ్, యింకొక చోట బి.జె.పి రావచ్చు. ఎవరు వచ్చినా ఎవరు చెప్పినా మా కార్యక్రమం ప్రకారం మేము అనుకున్న పంథా ప్రకారం ప్రజలకు శ్రేయస్సు చేకూరుతుందని. ఆ అభిప్రాయముతోనే ప్రజలనుండి ఓట్లు తెచ్చుకున్నామని. ప్రజలు మన మనస్సులను నమ్మి మన మంచిని నమ్మి ఓట్లు యిచ్చారు. ఈ అయిదు సంవత్సరాల కొరకు ఏ ప్రభుత్వాన్ని అయితే ప్రజలు పంపారో ఆ ప్రభుత్వం యొక్క మ్యానిఫెస్టో అమలుపరిచి, అవకాశం కల్పించి వారి శ్రేయస్సుకు పూనుకున్నప్పుడు వారు చెప్పే సూత్రాలను నమ్మడానికి అవకాశం వుంటుందని నా అభిప్రాయం. కానప్పుడు, ప్రజలు, చూశారా మేము సహకరించాము, అయినా వారు చేయలేకపోయారు అంటారు. ప్రభుత్వానికి వచ్చిన మరునాడు మండే యీ ప్రభుత్వం ఎట్లా పోవాలని అనేక వాదనలు వస్తే ఎప్పటికప్పుడు మనస్పర్థలు, తగాదాలు వస్తే, అవి తగాదాలుగానే మిగిలిపోతున్నాయి. ప్రజలను మరిచిపోతున్నాము. ఈ పద్ధతిలో గాకుండా, నేను అనుకుంటున్నాను. నాలుగు గోడల మధ్యకంటే ప్రజలయొక్క సమస్యలు క్లిష్టమైనటువంటి సమస్యలు అపూర్వమైనటువంటి వాతావరణములో వచ్చినప్పుడు అన్ని పార్టీల మధ్యన అవగాహన తీసుకువచ్చి సరైన శాంతి మార్గములో పరిపాలన సాగేలా చేయడం మంచిది. బయట అల్లర్లు, సభలో అల్లర్లు జరుగుతూ వుంటే ప్రజాస్వామ్య

సూత్రాలపైన ప్రజలకు విశ్వాసం పోయే పరిస్థితి వస్తుంది. అందుకని అందరి బాధ్యత దీని మీద వుంది. ఇక్కడకు ఎన్నిక అయి వచ్చిన ప్రతివాడు రెండు లక్షల మంది ప్రజలకు ప్రతినిధి. తక్కువ వాడు యిందులో లేడు. నాకు స్వపర భేదం లేదు, నేను చూపించను, చేయను. సంవత్సరంలో మనం కలిసేది 90 రోజులు. అందులో 20 రోజులు ఏదో కారణంగా సెలవులు పోతున్నాయి. యాక్చువల్ గా కలిసేది 70 రోజులు. ఈ కార్యక్రమాలను డిసిప్లిన్ గా నడుపుకుంటే ప్రతివారికి సావకాశం రావడానికి ప్రయత్నం చేస్తాను. నాకు ముందు వున్న స్పీకర్సు చాలా పేరుప్రతిష్టలు సంపాదించారు. నేను సక్సెస్ ఫుల్ స్పీకరు కావాలంటే, సక్సెస్ ఫుల్ స్పీకరుగా పేరు తెచ్చుకోవాలంటే అది నా చేతిలో లేదు. మీ మీద వుంది. ఎంతవరకు సక్సెస్ ఫుల్ చేయడానికి మీకు ఉత్సాహం వుందో అంతవరకు సక్సెస్ ఫుల్ అవుతాను. నేను తెల్ల కాగితములాంటి వాడిని. మీరు మంచి వ్రాస్తే మంచి వుంటుంది, చెడు వ్రాస్తే చెడు వుంటుంది. ఆ బాధ్యత మీకు వదిలిపెడుతున్నాను. మీరు నా గురించి ఎన్నో మంచి విషయాలు చెప్పారు. దానికి తగినా తగకపోయినా మీకు నా థ్యాంక్సు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ANNOUNCEMENTS

re: (1) Constitution of the Business Advisory Committee

Mr. Speaker:—Under Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I nominate the following members to be on the Business Advisory Committees:—

1. Speaker .. Chairman
2. Sri E. Ayyapu Reddy
3. Sri G. Rajaram
4. Sri K. Prabhakar Reddy
5. Sri M. Manik Rao
6. Sri B.T.L.N. Chowdary
7. Sri Nallapareddi Sreenivasul Reddi
8. Sri P. Sundarayya
9. Sri Ch. Rajeswara Rao
10. Sri G. Latchanna
11. Sri S. Jaipal Reddy

The Committee will meet at 12.30 p.m. today in my chambers.

(2) Receipet of Amendments to Motion of thanks to Governor's Address.

Mr. Speaker:—I have to acquaint the House that on 20th February, 1981, the Governor was pleased to address the members of this House, a true copy of which has been placed on the Table of the House.

Amendments to the Motion of thanks to the Governor's address will be received by the Secretary, Legislature up to 3.00 p.m.on 25.2.1981.

(3) Arrest of Sri N. Narsimha Reddy, M.L.A.

Mr. Speaker:—I am to announce to the House that Sri N.Narasimha Reddy,M.L.A., was arrested on 18-2-1981 in connection with the agitation by the employees of Centeral Public Sector and immediately produced before the Metropolitan Magistrate for Railways at Secunderabad. He was convicted and sentenced till the raising of the Court.

## POINT OF ORDER

### re : Postponement of Assembly Session from 16th to 20th February, 1981.

Sri S. Jaipal Reddy:—Sir, I have a point of order in regard to legal validity of the Assembly Session. As you know, the Assembly was summoned to meet on 16th of this month by the Governor. The Governor, on the advice of the Cabinet cancelled the summons and he has once again summoned the Assembly Session to meet on 20th o this month. This matter arose on the fiour of the House a number of times earlier.

శ్రీ పి. అప్పారావు :—అధ్యక్షా, వారిని తెలుగులో చెప్పమనండి.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఇంతకు ముందు కూడా యీ సమస్య యీ అసెంబ్లీలో చర్చించబడింది. అప్పుడు సభాపతి చెప్పిన విషయం ఏమంటే సరైన కారణాలు వుంటే చేసేందుకు అధికారం వుందని దృష్టాంతం చెప్పారు. అప్పుడు కూడా మనవి చేశాము ఆర్టికల్ 174 క్రింద గవర్నరుగారికి మూడు ప్రత్యేక అధికారులు వున్నవి. 1. సమ్మన్ చేసేందుకు, 2. ప్రొరోగ్ చేసేందుకు, 3. డిసాల్వ్ చేసేందుకు. కాని సమ్మన్స్ క్యాన్సల్ చేసే అధికారం 174 క్రింద లేదు. ఇంతకుముందు వున్న ప్రిసిడెంట్సు చెప్పారు. అప్పుడు నేను చెప్పేది ఏమంటే ప్రిసిడెంట్సు వ్యాలిడేటు అయినప్పటికీ ఈ సందర్భంగా వర్తించవు. ఢిల్లీలో కిసాన్ ర్యాలీ వుందని సావరిన్ అసెంబ్లీని యింటరప్ట్ చేసే అధికారం వారికి వుందా ? నాలుగు రోజులు కాన్సల్ చేయడం తిరిగి పిలవడం అసెంబ్లీ హుందాకు బాగుందా ? మీ ఎన్నిక సందర్భములో చెప్పేది. పార్లమెంటరీ సిస్టం ఏదైతే వుందో దానిని డైల్యూట్ చేయాలని. సాబటేజ్ చేయాలని సిస్టమేటిక్‌గా జరుగుతూ వుంది. పార్లమెంటరీ వ్యవస్థను వమ్ము చేయాలని

* See Apendi for the address by Governor.

హత్య చేయాలని ఏదైతే కుట్ర జరుగుతుందో అందులో ఇది అంతర్భాగమని మనవి చేస్తున్నాను. కారణం లేకుండా క్యాన్సిల్ చేసిన తరువాత తిరిగి ఈ అసెంబ్లీని సమ్మన్ చేసే అధికారం గవర్నరు గారికి లేదు. కాబట్టి ఈ సెషను యొక్క వ్యాలిడిటీని క్వశ్చన్ చేస్తున్నాను.

శ్రీ బి. రామారావు :—అధ్యక్షా, వారి పాయింటు ఆఫ్ ఆర్డరు ఏమిటో అర్థంకాలేదు. ఎజండాలో లేని విషయం తెచ్చారు. గతములో కూడా ఇటువంటి ప్రస్తావన చేయడం జరిగింది. గవర్నరుగారికి పూర్తిగా అధికారాలు వున్నవని గత అసెంబ్లీలో చెప్పారు. దానిని మళ్ళీ ఎందుకు లేవనెత్తారో అర్థం కావడం లేదు. బిజినెస్ రూల్సులో ఇతమిద్ధంగా వుంది. దీనిని గురించి లేదు. గవర్నరు గారికి అధికారం వుందని మనకు తెలిసిన సమాచారం.

Sri Ch. Parasurama Naidu:—Mr· Speaker Sir,this proposition of law has already been thrashed out in this House several times and the rulings are there. It has been covered by successive chairmen and yet I want to make it clear that there are not only the rulings of this Honse but there is a judicial prononcement on this very point whereby it has been made clear that an authority which has the power to convene the the Assembly, or a Committee or a Samithi, has the authority also to postpone that meeting- When there is that judicial pronouncement of the highest tribunal of this State, I think there canont be any more agistation over this point by anybody. I therefore invite the attention of the honourable Chair to the position reported in Andhra Weekly Reporter 1967 at page 74. I will not take much time of this House. I will read a port of it which will certainly make things clear. It is true that there is no provision either in tne Act or in the Rules made thereunder which expressly permits the President to postpone a meeting which has alredy been summoned to meet on a specified date. But, it is not in doubt that a President who has pewer to convence a meeting, has by necessary implication, power to postpone the meeting which he has already convened. So, under section 22 of ths Panchayat Samithis Act a President had been authorised to convene meetings and he has convened the meeting and also postponed it. It was taken to the High Court and it was held. So, here the Governor of Andhra Pradesh in exercise of his powers under Constitution of India has convened. Here, the inherent, implied power is there. Therefore there is absolutely no doubt as to the validity of the sitting of this House.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, ఆర్టికల్ ,174 ప్రకారం గవర్నమెంటుకు సమన్ చేసే హక్కు ఉంది. గతసంవత్సరం ఈ పాయింటు గురించి రెయిజు చేస్తే స్పీకరుగారు ఒక రూలింగు ఇచ్చారు. If there are specific compelling reasons the summons may be cance-

and the session may be postponed. గవర్నరు సమన్సు ఇచ్చినా, క్యాన్సిల్ చేసినా మనకు ఇంటిమేట్ చేసేది ఎవరు? We have been intimated by the Governor through the Secretary Legislative Assembly, that the Assembly was summoned to meet such and such date. మన రూల్సు ప్రొసీజరు చూడండి. రూలు 8లో 'The Secretary shall issue a notice informing each Member of the summoning of the House by the Governor specifying the time, date and place for the session of the House: అంతవరకు చెప్పారు. సెషను పోస్టుపోన్ చేస్తే, కాన్సిల్ చేస్తే మెంబర్సుకు ఇంటిమేట్ చేయాలని No where it was mentioned in the Rules. That means there was no cancellation, there was no postponement of the session by the Governor. అధికారం ఉంది కనుక, గవర్నరు పోస్ట్‌పోన్ చేసారు కనుక ఏవరూ క్వశ్చన్ చేసేది లేదు అనేది కాదు He must be satisfied that there are compelling reasons to postpone the session. We would like to know from the Chair or would like Chair to convey to the Governor as to what are the compelling reasons that forced the Governor of Andhra Pradesh to postpone the session or cancel the summon, What are the compelling reasons for postponing or cancelling the summon.

Mr. Speaker:— There is one anamoly here, మీరు చెప్పేది— గవర్నరుకు కాన్సిల్ చేసే అధికారం లేదు అన్నది ఒక భాగం అటువంటప్పుడు ప్రశ్నే లేదు. కంపెలింగు రీజన్సు ఉన్నప్పుడు చేయవచ్చు అంటున్నారు.

Sri S. Jaipal Reddy:—Our position is that the Governor is not competent to cancel. The earlier rulings given stated that if the compelling reasons are there, if they are stated it can be done. Even going by that proposition we would like to be enlightened about the compelling reasons that prompted the Governor.

12-00 Noon శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, తమరు న్యాయ శాస్త్ర వేత్తలుగా నాతో ఏకీభవిస్తారనుకొంటున్నాను. నేను ఒక ప్రతిపాదన కాకుండా 2వ ప్రతిపాదనగా 3వ ప్రతిపాదనగా నా వాదన మీ ముందు ఉంచుతాను. ఏదో ఒక ప్రతిపాదనలో న్యాయం ఉందని చెప్పే అధికారం నాకు ఉందికనుక ఇవన్నీ నేను చెబుతాను. ఈ వేళ గవర్నరుగారికి శాసనసభను పిలిపించే అధికారం, స్థగిత చేసే అధికారం ఉన్నప్పటికీ పిలిచిన శాసనసభను రద్దు చేయడానికి లేదు కనుక అది లేదు ఒకవేళ ఉన్నది అని చెప్పి వాదించినా శాసన సభను పిలవడానికి ఎవరికైతే అధికారమున్నదో అదే వ్యక్తికి దానిని వాయిదా వేయడానికి రద్దుచేయడానికి కూడా స్వాధికారమున్నది అని వాదించే వారు ఉన్నారు. కాని గవర్నరు అనే టటువంటి పదవి రాజ్యాంగంలో చెప్పబడింది, మనం మన రాజ్యాంగాన్ని అనేక ప్రజాస్వామ్యదేశాల రాజ్యాంగాలనుంచి తీసుకుని దీనిని రూపొందించుకున్నాము అని జ్ఞాపకము చేస్తున్నాను ప్రపంచ వ్యాపితముగా ప్రజాస్వామ్య దేశములో

గవర్నరు. అధ్యక్షుడు అనేది లక్షల కోట్ల మంది హృదయాలలో మెలిగే ప్రజాస్వామ్య వ్యక్తి అనే విషయాన్ని మరచిపోకూడదు. గవర్నరు అబ్రహాము గారు ప్రభుత్వ ఉద్యోగి, మా నిర్ణయాన్ని అమలు పరిచే అధికారి అనే దృక్పథం కాకుండా ఈ రాష్ట్రంలో ఉన్న 5, 6 కోట్ల మంది ప్రజల పట్ల ప్రజల యొక్క ప్రత్యక్ష పరోక్ష సంపూర్ణ విశ్వాసాన్ని మేళవించుకొన్న ప్రతినిధి గవర్నరు. కాని ఆ గవర్నరును అధికార పార్టీ నియమిస్తున్నది కనుక ఆ అధికార పార్టీ నిర్ణయాలను అమలు పరిచే అధికారిగా మాత్రమే గవర్నరును పెట్టుకొని ఆయన ఎగ్జిక్యూటివ్ యొక్క నిర్ణయాలను అమలు చేసే అధికారి అని మాత్రమే అర్థము చేసుకొని ఆ గవర్నరుకి ఎగ్జిక్యూటివ్ నిర్ణయాలను అమలు పరచడానికి మాత్రమే బాధ్యత ఉంది కదా మిగతాది రాజ్యాంగంలో వ్రాసి లేదు కదా అని ఆ గవర్నరు పదవిని అంత క్రిందకు తగ్గించి చూస్తే బాగుండదు. ఏదో ప్రకృతి వైపరీత్యాల వల్లగాని మానవాతీతమైన కారణాలు ఏమైన వచ్చినప్పుడు మాత్రమే ఇట్లా ఈ పద్ధతిని వాయిదా వేయడం దీనిని ఎంతో స్పెరింగ్‌గా అరుదుగా ఉపయోగిస్తే సంతోషము. అది నేచురలుగా ఉంటుంది. అంతేగాని మా అధికారి పార్టీ యొక్క ఊరేగింపు జరుగుతోంది కాబట్టి సమావేశాలు వాయిదా వేస్తాము అంటే-అంటే గవర్నరు కారణాలలో అది చెప్పకపోవచ్చు. కాని అన్ని పత్రికలలోను వచ్చింది. 16వ తేదీన ఒక రైతు రాలి జరుగుతోంది అని అంటే దాని మంచి చెడ్డలకు నేను పోదలచుకోలేదు. ఒక అధికార పార్టీ తరపున ఆ రైతు రాలీ నిర్వహించడానికి దానికి తోడ్పాటు యివ్వడానికి, దానికి సహకరించడానికి శాసన సభ సమావేశాన్ని వాయిదా వేయడానికి గవర్నరుని ఉపయోగించిన రీతి ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధంగా ఉందని అటువంటి విశ్వాసంతో నేను భాగస్వామిని కాకూడదని ఈ దేశం భాగస్వామి కాకూడదని గవర్నరు స్థానాన్ని ఒక హుందా గల స్థానంగా చూడాలని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ :—పాయింటాఫ్ ఆర్డరు ఏదైనా రైజు చేసినప్పుడు దానిని గురించి మాట్లాడేప్పుడు ఖచ్చితముగా క్లియరైన స్పష్టమైన అభిప్రాయాలు కొద్ది కాలములో పాయింటాఫ్ ఆర్డరు సరి అయినది కాదు అని చెబితే దానిని గురించి ఒక నిర్ణయం తీసుకోడానికి వీలుంటుంది కనుక అలా చేయమని కోరుతున్నాను.

శ్రీ గౌతులచ్చన్న :—అసలు సమావేశ పరచిన వారికి రద్దు చేసే అధికారం ఉన్నప్పుడు కాన్స్టిట్యూషనులో అది కూడా వ్రాయవచ్చును కదా, ఎందుకు వ్రాయకూడదు? అందువల్ల కాన్స్టిట్యూషను వ్రాసిన పెద్దలు వ్రాయలేదు అని అర్థము చెప్పడానికి అవకాశము లేదు అని నేను అనుకోవడము లేదు. కోర్టుల జడ్జిమెంటులు ఉన్నాయని పెద్దలు పరశురామనాయుడుగారు చెబుతున్నారు. అది ఒక విషయం. ఇక్కడ స్పీకరుగారి రూలింగు ఒకటి ఉన్నది. ఏవైనా బలమైన కారణాలు ఉన్నప్పుడు గవర్నరుగారికి రద్దు చేసే అధికారం ఉన్నదని ఒకటి ఉన్నది. ఏ కారణాలు ఇవ్వకుండానే ఈ సమావేశాన్ని రద్దు చేసి మరొక సారి నోటీసు ఇవ్వడం తప్పు కదా. ఈ రెంటిని దృష్టిలో కూడా ఇప్పుడు ఈ సమావేశము అక్రమ సమావేశముగా నడుపుకుంటున్నాము

స్పీకర్‌గారు అంగీకరిస్తారో లేదో కాని, ఈ గవర్నరు పదవిని ఒక చీప్ ఏజంటుగా మెసేజి కేరియర్‌గా భావించే విషయం జరుగుతోంది. ఇప్పుడు స్పీకర్‌గా మీవాదాని గుర్తించినట్లుగా ఈ మంత్రివర్గం గవర్నరు పదవి హుందాతనాన్ని గూడా కాపాడవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :— ఈ శాసన సభయొక్క ఈ నాలుగు గోడల మధ్యన సర్వాధికారం శాసన సభది. మీది. ఇక్కడ మీరు ఏ నిర్ణయం చేసినా దానిమీద అపీలు లేదు: ఈ నాలుగు గోడల మధ్యన. దానికి అర్థము ఏమిటి? గవర్నరు సర్వాధికారి కాదు. మనకు ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జుడిషియరీ అని మూడు విభాగాలుగా ఉన్నాయి. శాసనాలు చేసేదానికి మన శాసన సభకు సర్వాధికారాలు ఉన్నాయి. దురదృష్టవశాత్తు మన లెజిస్లేచరు ఆఫీసు గవర్నమెంటు చేతిలో ఉంది. దానిని వేరే చేయాలని చెప్పి ఒకటి ఉంది. ఇప్పుడు గవర్నరుగారు పిలిచారు. గవర్నరు కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్సు చెప్పినట్లు పిలవవలసి వస్తుంది. ఆ గవర్నరుకి ఏమీ అధికారం లేదు. గవర్నమెంటు ఏ పని చేసినా గవర్నరే చేయవలసి వస్తుంది. గవర్నరు అంటే ఎగ్జిక్యూటివ్. లీగలుగా కరెక్టేగాని, శాసన సభ హక్కుని, లెజిస్లేచర్ హక్కుని తీసి పారేసి ఈ విధంగా అగౌరవ పరచారు. ఇప్పుడు పరశురామ నాయుడుగారు చదివారు. అప్పుడు ఎందుకు వాయిదా వేశారు. పార్లమెంటు ఎన్నికలు జరుగుతూ ఉన్నప్పుడు అదే రోజులలో శాసన సభ జరగడం కష్టమని అప్పుడు వాయిదా వేశారు. ఆ రోజు ఎవరూ ఒబ్జక్షన్ చేయలేదు. తరవాత సంజయగాంధీగారు చనిపోయారు అనే కారణంతో రెండు గంటలముందు ఇట్లాగే శాసన సభ సమావేశాలు వాయిదా వేయడం జరిగింది. ప్రధాని కొడుకు చనిపోయాడు అని చెప్పి వాయిదా వేస్తే మాకుకూడా సంతాపం తెలుపుకునే అవకాశం ఉన్నప్పటికి కూడా మాతో ఏమి చెప్పకుండా రెండు గంటల ముందు చేశారు. ఇది తప్పని ఆరోజు చెప్పాము. లీగలుగా పిలిచిన వారికి అధికారం ఉంది. ఇప్పుడు కూడా 16 వ తేది కాంగ్రెస్ పార్టీ రాలి కొరకు రద్దు చేశారు. అట్లా చేస్తే ఈ శాసన సభకు ఏమైనా గౌరవం ఉంటుందా? మీతో కూడా సంప్రదించకుండా, వారి ఆఫీసులమీద ఏలాంటి అధికారం వారికి ఉందో అదే విధంగా ఈ శాసన సభను కూడా చేయడం మన శాసన సభ సంప్రదాయానికి విరుద్ధం. ఈ హౌసు అని కానిస్టిట్యూషనలుగా అయింది అంటే శాసన సభయొక్క గౌరవాన్ని నాశనము చేసే ఈ పద్ధతి ఇకముందు జరగకుండా చూడాలి. దీనిని ఏదో మెజారిటి ఉంది కదా అని చేయడం ఇది బాగా లేదు. శాసన సభా సాంప్రదాయాలను కాపాడుకోవాలి అంటే ఈ పద్ధతి మానుకోవాలి. దీనికి మీరు రూలింగు ఇవ్వాలి. ఒక పర్యాయం పిలిచిన తరువాత స్పీకరుతో సంప్రదించకుండా వాయిదా వేయడానికి వీలు లేదు. తగినంత కారణం ఉంటేనేగాని ప్రజలందరికి అవసరం అనుకుంటేనే గాని సీకరు దానిని శాంక్షను ఇవ్వకూడదు.

12-10 p.m.

శ్రీ బి. సీతారామయ్య (సుజాత్‌నగర్) :—అధ్యక్షా, ఈ సమావేశాన్ని గురించి లీగాలిటీ మీద శ్రీ జైపాల్‌రెడ్డిగారు సమస్య లేవనెత్తారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 174 క్రింద గవర్నరుకు పిలిచిన సమావేశాన్ని వాయిదా వేసేందుకు స్పష్టమైన అధికారం ఉన్నట్లు వ్రాయలేదని చెప్పారు. అది నిజం అయితే ఏ చట్టమైన, రాజ్యాంగమైన ఏ విషయంలో అయినా సైలెంటుగా ఉంటే, స్పష్టంగా వ్రాయనట్లయితే-న్యాయవాదుల, కోర్టుల అభిప్రాయం ప్రకారం-ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ స్టాట్యూట్స్ అండ్ ఏక్ట్సు సెక్షను 24 క్రింద ఏమి ఉందంటే-ఎవరికైనా ఆర్డర్సు పాస్ చేసే అధికారం ఉంటే వారికి కేన్సిల్ చేసే అధికారం, అబేయన్సులో పెట్టే అధికారం కూడా ఉందని స్పష్టంగా వ్రాసి ఉంది. ఒక పీనల్ లాకు మాత్రమే దానినుంచి మినహాయింపు ఉంది. రాజ్యాంగం పీనల్ లా కాదు. కనుక సెక్షను 24 క్రింద ఇల్లీగల్ కాదు లీగల్ అని చెపుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి :—అధ్యక్షా, గవర్నరుగారిని ఈసభలో ముద్దాయి అని చెప్పారు. గౌరవనీయులైన శ్రీ అచ్చన్నగారు. గవర్నరును ఛీఫ్ ఏజంటు అనడం, మెసెంజరు అనడం డిగ్నిఫైడ్‌గా లేదు. వారిపై అస్పిగ్షన్సు కేసు చేయడం సముచితంగా లేదు. ఆ భాషను ఎక్స్‌పంజ్ చేయమని కోరుతున్నాను. గవర్నరు గురించి ఇక్కడ అవిధంగా మాట్లాడటం మంచిది కాదు. న్యాయం కాదు. లీగాలిటీ ఆస్పెక్టు గురించి ఆలోచించినట్లయితే ఎవరు సమన్ చేస్తే వారికి కేన్సిల్ చేసే అధికారం ఉందని ఇంతకు ముందు స్పీకరు ఇచ్చిన రూలింగ్ వుంది. కనుక లీగల్ ఏస్పెక్టు సరిపోతుంది. అందువల్ల ఈ చర్చ ఇంతటితో ముగించి, గవర్నరు మీద వాడిన ఆ భాషను ఎక్స్‌పంజ్ చేయమని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :—అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష పక్ష్యాలు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెస్తూ ఒక బలమైన కారణం ఉంటేతప్ప పిలిచిన సమావేశాన్ని వాయిదా వేయడానికి వీల్లేదు అన్నారు. ఆ బలమైన కారణం ఏమంటే కిసాన్ రాలీ కోసం ఈ సెషన్ వాయిదా వేశారు అని అన్నారు. కిసాన్ రాలీ కోసం వాయిదా చేసారనడం ఏమాత్రం సబబు కాదు. గవర్నరు వాయిదా వేస్తూ కిసాన్ రాలీ కోసం వాయిదా వేస్తున్నట్లు చెప్పలేదు. ప్రతిపక్షాలు ఆరోపించినట్లు కిసాన్ రాలీ అనుకొన్నా కూడా దేశానికి చెందిన కోట్లాది రైతుల అభివృద్ధిని, మేలును ఉద్దేశించి ఏర్పరచిన మహోత్తరమైన రాలీ అది. దానికోసం వాయిదా వేసినా అది ప్రబలమైన కారణమే. అది ఎంతో ప్రాముఖ్యమైన కార్యక్రమం. రైతాంగం శ్రేయస్సుకోసం ఇందిరా కాంగ్రెసు నిర్వహించిన అంతటి ప్రాధాన్యతగల ర్యాలీ కోసం వాయిదా వేయడానికి అభ్యంతరము లేదు.

Sri M. Venkaiah Naidu :—Now they have come to their true colours. People will understand whether this is a Kisan Rally or Keerai rally. Everybody knows. These are the people who down

graded the position of the Governor by forcing him to cancel the Session. కిరాయి మనుషులు ఎవరో అందరికి తెలుసు. ఢిల్లీకి వెళ్లిన కిరాయి మనుషులు ఎవరో తెలుసు. They have no right to find foult with Sri Gouthu Latchanna, I will challenge and resign. My membership I will challange and prove that it is not a Kisan rally but is only a Keerai rally.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పటివరకు మంచి వాతావరణం ఉంది. ఇప్పుడు ఉద్రేకాలు ఎందుకు ? ఇప్పటిదాకా మంచిగా సరదాగా నడిచిపోతున్నది అందరి అభిప్రాయాలు తెలుసుకుంటున్నాము. దయచేసి కొంత ఉద్రేక వాతావరణం తగ్గించండి. దానివల్ల సభ సమయం వృథా అవుతుంది తప్ప వచ్చేది ఏమీ లేదు. ఇప్పుడు శ్రీ అయ్యపురెడ్డిగారు మాట్లాడుతారు.

Sri E. Ayyapu Reddy:—Mr. Speaker Sir, it is no doubt that under Article 327 a point of order can be with regard to the interpretation on enforcement of the rules or such articles of the constitution as regulate the business of the House. So, this point of order related to the Article of the constitution. But fortunately for us and unfortunately for the Opposition Party this article has already been interpreted judicially and it is well said that the Governor has the right to cancel or amend the notification issued by him. Apart from the judicial interpretation, in this House itself, your predecessor has already given a ruling on this poiut. He has gone to the extent of saying that the Governor need not even mention the reasons as to why he has cancelled. Therefore on these two points there is no substance on the point of order.

With regard to propriety, I may say that we took care to see that we inform all the members of the Opposition. This notification cancelling the previous notification was issued on February 5th. Even on the 3rd February we consulted the Hon'ble Speaker and he gave his consent. It is therefore not correct to say that the cancellation took place without consulting anybody. The file was routed only through the Speaker and apart from that, on the 3rd February itself, I attempted to inform all the opposition leaders. I informed Sri Jaipal Reddy, Sri Gouthu Latchanna and Sri Rajeswara Rao. Of couree they did not accept or did not give their consent; but I did my duty of informing them about cancelling and postponing the sesstion to 20th of this month. The reasons, we postponed here also obvious. It was no doubt that the Kisan Rally was organised and most of the Ministers and Members wented to attend the Kisan Rally. We did attend the Kisan Rally ? Because number of people were going from various constituencies. As representatives of the people we had to see had make their arrangements. We had also to attend the rally on behalf of the people. Therefore on account of these, we took into

consideration the wishes of people as well as the wishes of the majority of the members and had to request the Governor to change the date from 16th to 20th.

Therefore there has been no misinterpretation with regard to this. I may also say that at is the instance of our Chief Minister, it was agreed that the Ministers who at tended the Kisan Rally must not draw any T.A., or D.A., at the cost of exchequer. Therefore I do not think we have committed any irregularity morally, legally or ethically.

శ్రీ డి. చిన్న మల్లయ్య :—అధ్యక్షా, ఈ ఎరువు తెచ్చుకున్న భాషలో మాట్లాడడం వల్ల చాలా గందరగోళంగా ఉంటోంది. ఇక్కడ మన మధ్య 12 20 p.m. తెలుగు మాత్రమే వచ్చిన వారు, సగము ఇంగ్లీషు అర్థము చేసుకునే వారు ఉన్నారు. మీ అధ్యక్షతలో అయినా తెలుగులోనే మాట్లాడాలనే రూలింగు మీరు ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—కొన్ని కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఒక విషయాన్ని ఎఫెక్టివ్‌గా చెప్పాలన్నప్పుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క భాషలో కమాండు ఉంటుంది. పాయింటు ఆఫ్ ఆర్డరులో లీగాలిటీ మేటర్ రెయిస్ చేశారు. దాని మీద ఎఫెక్టివ్‌గా చెప్పడానికి ఇంగ్లీషులో చెప్పారు. దయచేసి మిత్రులందరు వీలైనంత వరకు ఎక్కువగా తెలుగులోనే మాట్లాడడం మంచిదని నా అభిప్రాయం.

ఇప్పుడు జైపాల్ రెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశారు. దాని మీద వారు ఏదయితే ప్రజల హృదయాలలో హత్తుకోవాలో అది చేశాక ఆ పర్పస్ అయిపోయింది. మన లచ్చన్నగారు, రాజేశ్వరరావు గారు, వెంకయ్యనాయుడుగారు, సుందరయ్యగారు వగైరా మాట్లాడిన తరువాత ఆ మాట్లాడిన కారణము నెరవేరిన తరువాత దీని మీద నేను రూలింగు చెప్పవలసిన అవసరం లేదు. ఇందులో కాంప్లికేటెడ్ సిట్యుయేషన్—ఒక నోటిఫికేషన్ ఇచ్చారు, దానిని కేన్సిల్ చేశారు, మరల నోటిఫికేషన్ ఇచ్చారు. మొదట చేసిన నోటిఫికేషన్ కేన్సిల్ అంటే అది అమలులో ఉన్నట్లా-వాహ్యామ్ లేదు. Even if it is there or if it is not there, కొత్తగా ఈ విషయములో నోటిఫికేషన్ చేస్తున్నాము అంటే అది టెక్నికల్. చిన్న చిన్న విషయాలలో సభను చులకన చేస్తున్నారు అని అభిప్రాయపడ్డారు. అది వారి వాగ్దాటిలో చెప్పడం జరిగింది. వారిని పాయింటు ఆఫ్ ఆర్డరు విత్‌డ్రా చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

Sri M. Venkaiah Naidu :—Sir, there are three or four papers to be laid and they are regarding Ordinance and others about Sales Tax and Land Revenue etc.; మీరు సభాపతిగా కొత్తగా వచ్చారు. జనసామాన్యానికి ప్రభుత్వం తప్పు చేస్తున్నదన్న విషయం చెప్పవలసిన బాధ్యత మామీద ఉంది;

There is a point of order. According to the article 213 of the Constitution, "If, at any time except when the Legislative Assembly of a State is in session, or whether is a Legislative Council in a State, except when both Houses of the Legislature are it Session, the Governor is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action, he may Promulgate such ordinances as the circumstances appear to him to require. . . . . . ."

So, I am raising a point of order. What are the special circumstances that have compelled the Government to approach the Governor to issue the Ordinance to abolish the Marketing Committees—because they were appointed by the Previous Chief Minister. Here the Marketing Committees are abolished by an Ordinance. What was the urgency. Unless there is some urgency or the Cabinet takes a decision and the paper goes to the Government, what are the circumstances to force the Governmenr to approach the Governor to issue the Ordinance. It is the Government that created the condition.

ఆర్డినెన్స్ ఇష్యూ అయినప్పుడు అది సక్రమంగానే ఇష్యూ చేయబడ్డాయా అనిచూడవలసి బాధ్యత లెజిస్లేచర్ కి ఉంది.

The Session was due to meet in November But the Session was postponed at the instance of the Government.

ఆర్డినెన్స్ ఏదయినా వెల్ ఫేర్ మెజర్ గా జనసామాన్యానికి సంబంధించి ఇష్యూ చేయబడ్డాయా అన్నది చూడాలి. సెషన్ లేకుండా చేయడం అన్నది ఉద్దేశ పూర్వకంగా చేసినది. When the Session was postponed, the Ordinance was issued. Were there any directions or instructions given by the Chair ?

I request the Chair to give new direction to the new Chief Minister not to adopt such practices here after atleast.

Sri S. Jaipal Reddy :—Sir it is not exactly the legality or it has the question of propriety.

ఇంతకు ముందు లోక్ సభ స్పీకర్, మన స్పీకర్స్ అందరూ కూడా ఈ ఆర్డినెన్స్ ద్వారా లెజిస్లేషన్ అన్నది తప్పని చెప్పారు. ఆర్డినెన్స్ ను కండెమ్ చేస్తూ వచ్చాము. ఇకముందు చేయమని చెంపలు వేసుకొని ప్రతి ముఖ్యమంత్రి తిరిగి చేస్తూనే వచ్చారు. ఈ అసెంబ్లీ గత 10 నెలలలో ఏడు రోజులు మాత్రమే కూర్చొంది. In the last ten months the Assembly had occasion only to meet for one week. సరి ఈ విధంగా అసెంబ్లీని పిలవకుండా ఎప్పటి కప్పుడు ఆర్డినెన్స్ తెచ్చే పరిస్థితులు సృష్టించడానికి కారణం ఏమిటి? ఈ సందర్భంలో గవర్నమెంటు ఇక ముందయినా చేయమని తమ ద్వారా అస్యూరెన్సు ఇవ్వవలసిన అవసరం ఉంది.

Sri E. Ayyapu Reddy :—Sir, it is not exactly the Point of Order. This is the speach which the Opposition will normally make against the Governor's address.

Sri P. Sundarayya: —Then, is it appropriate to issue the Ordinance without any reasons ?

Sri Ch. Parasurama Naidu .—Sir, the Market administration has come to a stale-mate because of the decision of the High Court and there was an Appeal against it and how long are the matters to go on like that ? Why should the people be continued to suffer without benefits. So, the Government thought of benefitting the people and therefore the Government thought it proper that the Ordinance should be issued. In the interest of the people it is done.

శ్రీ గౌతు లచ్చన్న .—పెద్దలు పరశురామ నాయుడు గారు చెప్పిన తరువాత మా ప్రభుత్వం మార్కెట్ కమిటీలకు నామినేట్ చేయడంలో తప్పు చేసినదనే అర్థం అందులో ఉందని నేను భావిస్తున్నాను. అందుచేత ఆ తప్పు పనికి రద్దు చేశాము అన్నది ప్రభుత్వ ఉద్దేశమా అన్నది తమరు క్లారిఫై చేస్తే బాగా ఉంటుంది.

Sri Ch. Parsurama Naidu ;—The Court decision was already there for the first time . . .

Sri M. Venkaiah Naidu :—Sir, This is more dangeruse. Sri Parasurama Naidu is a better Advocate. He can argue for both the sides. So is it the view of the Government only to deviate the High Court?

Mr. Speaker:—Your point of order appears to be more on the propriety side—not on the technical side. This is a matter which can be agitated otherwise when you are going to discuss the Governor' Address?

Sri S. Jaipal Reddy:—We merely do not want to indulge in condemnation of the Government—which anyhow we will do.

Mr. Speaker:— You have already done. So there is no point of order.

Sri S. Jaipal Reddy:—We want a pron uncement from the Chair on the question of propriety.

Mr. Speaker:—I am not here to say which is good or which is bad. I have only to conduct the proceedings in a methodical manner.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఇది ఏ సందర్భంలో వచ్చింది అనే 12 30 p.m.
విషయం తమకు తెలుసు. పేపర్సు హౌస్ టేబిల్ మీద పెడుతున్న సందర్భంలో ఈ ఆర్డినెన్సు బిల్లు రూపంగా టేబిల్ మీద పడుతున్నప్పుడు ఇది వచ్చింది. ఈ ఆర్డినెన్స్ బిల్లులు తెచ్చే సాంప్రదాయం తప్పు కాదా అనే విషయం మీ దృష్టికి తెచ్చి మీవల్ల ప్రభుత్వం, మేము కూడా తగిన సలహా పొందాలనే ఉద్దేశంతో మీ

దృష్టికి తెచ్చాము. శాసన సభలో చర్చించి నిర్ణయించవలసిన అవకాశం వుండగా పదే పదే ఆర్డినెన్సులు తేవడం మంచి సాంప్రదాయమో కాదో తమరు సెలవు ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—రూల్ 218 క్రింద ఒక ప్రొవిజన్ ఉంది. అసెంబ్లీ సెషన్ లేనప్పుడు ఆర్డినెన్స్ చేసిన తరువాత సభ ముందు పెడుతున్నారు. అంతమటుకే తరువాత మన రూల్స్‌లో wherever a paper is laid on the Table of the House, you can serve a notice of objection and on that there may be discussion, That is a different idea altogether, ఇప్పుడు దానికి సంబంధించి ప్రొసీజర్ గురించి మాట్లాడే సంధర్భం పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాదు.

Sri S. Jaipal Reddy :– I tabled a motion under Rule 329 about the crack in Srisailam dam–it tantamounts to a crack in the development system of Andhra Pradesh itself.

Mr. Speaker :—We will discuss it.

Papers laid on the Table.

Mr. Speaker :—Sri N. Janardhana Reddy, Minister for Revenue will lay the papers on the Table.

(Sri N. Janardhana Reddy was not present in the House and there were interruptions and protests from the Opposition Benches when Sri Amarnatha Reddy, Hon'ble Minister for Cooperation wanted to lay the papers on behalf of Sri N. Janardhana Reddy.)

Mr. Speaker: –I request the Leader of the House as also the Leader on the floor to ensure that persons who are entrusted for specific business must be present at the time. If they are not able to be present they must seek the permission of the Chair.

Sri E. Ayyapu Reddy:—We will assure the Speaker, we will obey.

శ్రీ సి. దాస్ (చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి):- కౌన్సిల్ కూడా వుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— కౌన్సిల్ వుంటే ఆ ప్రకారంగా ఎడ్జెస్టు చేసుకోవాలి.

Mr. Speaker:—There are two persons who came to me and said they have got business in the other House and sought my permission. That is why if there any unavoidable circumstance, please seek the Permission of the Chair earlier.

Sri S. Jaipal Reddy:—In the instant case, the Revenue Minister should have obtained prior permission from the Speaker. The permission of the Chair was taken for granted by the Minister concerned and another Minister anticipating your permission was trying to move; Therefore what I suggest is that particular thing may not be moved now.

Sri B. Ayyapa Reddy:—We will have them placed on the table tomorrow.

Mr. Speaker:—Yes; item 1 and 2 will be taken up tomorrow.

Smt. B. Sarojni Pulla Reddy:—Sir, on behalf of the Minister for Commercial Taxes and Khadi and Village Industries I beg to lay on the Table a copy of the Andhra Pradesh General Sales Tex (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No.2 of 1981) as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

Mr. Speaker:—Paper laid on the Table.

Smt. B. Sarojini Pulla Reddy:—I beg to lay on the table a copy of the Hyderabad Municipal Corporations(Second Amendment) Ordinance, 1980(Andhra Pradesh Ordinance No. 12 of 1980) as required under sub-clause (a) of clause (2) of article 213 of the constitution of India.

Mr. Speaker:—Paper laid on the table.

Sri B. Sri Ram Murthy:—Sir, on behalf of Sri Parakala Seshavataram, Minister Panchayat Raj, I beg to lay on the table a copy of the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Amedment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 1 of 1981) as required under Sub-cluase (1) of c'ass (2) of article 213 of the Constitution of India.

Mr. Speaker:—Paper laid on the table.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR.

Sri G.V. Anjaneya Sarma (Guntur):— Sir, I move;

"That an address be presented to the Governor as follows"

'That the members of the Andhra Pradesh Legislative Assembly assembled in this session are deeply greatful to the Governor for the address which he has been pleased to deliver to both the Houses of the Legislature on the 20th February, 1981".

Mr. Speaker:— Motion moved.

Sri G.V. Anjaneya Sarma:— While moving this motion, Sir, I would like to express my particular thanks to His Excellency for making mention of two most important events in the history of the Telugu-speaking people, viz; Silver Jubilce Celebrations of the formation of Andhra Pradesh State and secondly the proposed International Telugu Conference in Malasia. It is a matter of great rejoice for us to celebrate our Silver Jubilee celebrations for the intergrated State- as it finally emerged as a truncated or moth-eaten State in so far as we have been illegally and unjustly deprived of the contiguous Telugu speaking Ganjam, Koraput, Bastar and Bellary. This injustice has been done to us mainly on account of Andhras' large scale participation in the freedom struggle at the time of Simon Commissions, boycott.

A result of Simon Commissions delibrations the Government of India Act, 1935 came into existende whereby the new State of Orrissa wite wo Telugu speaking districts Ganjam and Koraput were incorporated herein and we were deprived of those areas. As far as these two evens are concerned, all of us must feel proud that His Excellency has made a gracious reference to them.

(Sri A.E. Swara Reddy in the Chair.)

Regarding the nature's fury against our people in the form of floods or in the form of drought or cyclone, the Government has taken adequate relief measures and all those measures have been mentioned in detail in the White Paper placed before the House. In such cases, it is always possible to say that adequate relief has not been given, but the point is whether the Government has done its best in the existing circumstances according to the availability of resources. As far as this matter is concerned, taking into consideration the availability of resources, the Government seems to have done its best. There is always scope for demanding more relief and it is ture there is inadequacy or relief; but no Government can totally and fully compensate the losses suffered by victims of natural calamities Hundreds of thousonds of people may die and it is impossible for the Government to bring them back to life. In these circumstances, the relief measures that have been effected by the Government must be considered to be satisfactory.

Then, His Excellency was gracious enough to say that the law and order situation has been satisfactory; this is a relative statement of the state of affairs. In the first instance, we must congratulate the Goverdment for avoiding an agitation by the guardian of law and order-the policeman-because such agitations have rocked many other States and our Government by its tactical handling has avoided such a situation. In the earlier days of the formation of the present Government, three agitations have threatened the stability of the State. Firstly, the N.G.G.Os have gone on agitation and secondly regarding bus fares the Opposition parties have started mass agitation and thirdly the farmer's agitation was also in the offing, but by tactfus handling the Government has successfully the warded off the crisis and the incidents are very minor in nature and the law and order situation must be considered to be satisfactory.

Then, His Excellency has also observed that the State suffered from tensions created by extremist politics, students unrest and communal tensions; that is also true. But the problem relating to extremist politics is not confined to mere policeman alone; it is not a policeman's job nor is it with his capacity to control extremist politics. It is a politico-law and order situation and I wish the Government makes an in-depth study about the situation that exists in particular parts of our Andhra Pradesh starting from Bastar and

some portions of Srikakulam, protruding in to Khammam, Warangal, Karimnagar where there are excitable tribal population who are subject to various types of exploitation and with the successful implementation of the 20-point plan you will have to isolate the people from the so-called extremist politician and then only the police will be able to tackle the activities of the extremists in the form of undesirable violence

The Sixth 5 year plan and the approval by the Planning Commission is a matter of credit for the Government. The outlay seems to be double that of the Fifth 5-year plan and the reorientation of priorities is also relevant, viz., provision of larger employment opportunities minimum needs programme and schemes intended for economically and socially weaker sections. I must congratulate the Government on deciding upon these priorities. This plan of creating better employmen- opportunities in the rural areas and the guarantee scheme for creation. of employment this is a very bright idea of the Government. The guaranteemployment scheme envisages activity in the rural p rts by giving a ance to unemployed people to be absorbed in gainful countries like chaina have used vast reservairs of Man-power whenever power whichernment's idea is to ensure employment and the scheme is towards that ther than the scheme of throwing out doles for unemployment. are unemployed in constructing gigantic projects and dams and the Government Idea is to insure employment and scheme is to wards that direction the Government has to be congratulated. It is certainly better than them schemeof throughing out doles frsm unemployed people by payment of meagre allowance which satisfies neither the problem nor the receiver.

Then the Government's plans relating to education have been enumerated in his Excellency's address and I need not recount or repeat them. But one point we have to admit that in the matter of eradication of illiteracy our country is lagging behind. Prior to our getting freedom, the people were engaged in the spread of literecy and adult education but since Independence, it has become our tendency to compare with what has been aehieved in U.S.S.R. or China and in the matter of literacy our position seems to be very satisfactory. I sugget the Government may consider the question of creating an autonomous Adult Education Board which would tackle the problem on a warfooting.

With regard to industrialisation also, our Governments, record is creditable. In this connection I would like to mention that the large consumer public of the Circar districts district do not have a single Vanaspathi manufacturing unit in the entire Circar area from Srikakulam to Nellore. I request the Government may make a special effort to get a letter of intent for Vanaspathi manufacturing unit for the Circars.

Then great stress has been laid on the relief to be given to the farmers. A decision regarding tax exemption for land holdings of 10 acres dry and 5 acres wet has been taken. It was the late Andhra Kesari Sri Prakasam Pantulu who had spoken about the tax exemption in respect of holdings of 10 acres dry and 5 acres wet, but unfortunately we never had a concrete picture before as till today, when our Hon'ble Chief Minister, Sri Tanguturi Anjaiah has declared some figure. Rs. 9 crores would be the total amount involved in benefiting the farmers on account of tax exemption. The foldings also were estimated. This is the first time when we have given concrete expression for tax. exemption, but the implementation is not without difficulties because most of the holdings are under joint pattas and they have to be split in to seperate pattas. It is a herculean task and with the present village officers system it is impossible. In this connection I would like the Hon'ble Chief Minister to consider the question of total abolition of land revenue because of the fact that what we get by way of land revenue is largely eaten away by expenditure on collection of land revenue. The total abolition is a practical and feasible proposition; it could be replaced by graded income-tax ; any land holder getttng less than Rs. 10,000/- annual income must be totally exempted. The higher income-groups can be levied the agricultural income-tax.

Regarding marketing, the Government has embarked upon an ambitious programme of evolving a market system for the producers and measures have been announced. In this connection I would like to make one special point-the very concept of agricultural market yard is to eliminate the middle-man and to bring the grower and the bulk purchaser face to face in a Government yard and enable them to agree upon a remunerative price so that the benefit goes to the farmer. It is for the elimination of the Commission Agents that this market-yard has been introduced, but even then the agricultural market-yard and market houses suffer by the commission agents and through them the producer is exploited. So the existence of the commission agents in the market should be strictly prohibiteb and the agricultural market-yard must be able to maintained by technical staff. The technical staff should be paid so that this technical staff may not negotiate with the black-market and commission agents.

Regarding the public distribution system, i.e., about the essential commodities, the Government is planning and has implemented already to some extent the system of public distribution system in essential commoditics by opening several fair-price shops. By the recent arrests of four noted black-marketers, one from (Visakhapatnam) and three from Hyderabad, it is true that the Government's intention is to use NSA to attack the anti-social elements but not against the legitimate political opposition. The Government's recommendation to

the Tribunal to punish the Black-marketers itself shows that the Government is trying to root-out the black-market and arranging for development of distribution of essential commodities throughout the State through several fair-price-shops under statutory consumers. All such fair-price-shops should be supervised by a supervisory jurisdiction All such arrangements are made through legislation only for the betterment of the people. Due to lack of administrative organisation some individual beneficiaries are enjoying. If the authorities do not take proper steps for implementing the supervisory system, we cannot totally run the administrative services well, to carry out the good intension of the Government. the Government's intension cannot be put into practice. So, I suggest that every fair-rice-shop of the State should be placed under the supervisory jurisdiction by a Consumers' council.

Coming to the most important point- the water supply Scheme, by the Municipal Administration Department, I am very glad that the special water supply schemes have been taken up in four towns. Out of those four, Guntur is one, from where I have been representing. It is known to all that Guntur has got terrific hardship for water and the people had suffered enough. Now that this scheme as been sanctioned, I am sure that withthe present Minister of Municip l Administration, who is a very able and efficient lady, the scheme will be successfully achieved within the stipulated time,

Regarding the slum problem which is more in the State, my main suggestion is either to convert the existing slums into beautiful residential clonies or must be replaced in beautiful localities. For doing this, I suggest that a Statutory Slum Clearance Board should be created to co-ordinate and to monitor and to supervise the construction of such colonies.

Another important matter is providing Houses and award of House-sites and it is in very bed position. It is a matter of very very disappointment that the work on the question of acquisition of house–sites is not progressing as it should progress. Because there is financial limitation. In this connection I would like to bring to the notice of the Government through you Sir, that the Government of India, in the year 1975 have announced that they were Prepared to give matching grant, if any State Government under takes to acquire house-sites for house-less people to whichever caste they belong. For this the Government should embark upon the progress and make certain allotment of funds and the Government of India would give matching grant. I wish the Government would take the above assignment and make allocation of funds and can get crores of rupees from the Central Government, whereby they can pursue and skyrs the

limit and the words-want of funds-should not Com. in the way. This is a very important item in 20 Point Programme. Regarding acquising land, there are lot of administritave hurdles.For this whynot the Government change the procedure and sua-moto conduct survey of every village and draw out a list of eligible persous? By this procedure, it can acquire the land or site and hand over to the needy people, instead of waiting for the reports from every village. At the time of the inspection itself the needy people's list can be prepared and the suitable site may be handed over. If there is any dispute with the land-owners then and there its if it can be settled and with this type of Programme. I think 20% of the house-less people will be provided with House-sites. About this also I would like to impress upon the Government.

His Exallcency Governor also made a mention about introduction of LOKAYUKTA&UPALOKAYUKTA.I do not have much experience about this. To our Hon. ble Minister for law, I would appeal that these Bills should be taken up. He has attained sufficient experience, at Bar and with his great distinction and skill and with his experience, I hope, we will be able to evolve a system. I know that In Sweeden this system was the biggest suceess and our system should be also comaparable with Sweeden. The Government also purpose taking up revision of court fees on a rational basis. I am glad that issue is under consideration and on that point also the reorganisation of the reforms are worthy to be taken up, and I hope the Hon"ble Law Minister will do it very successfully.

If a poor man needs Legal Aid he is not expected to pay the Court fees. He has to go Informa paparis but it will take a long time to do this.

A clean, honest and efficient administration is undouedly a vital input for any developmental programme. I am very thankful to His Excellency for saying -"cleanness and efficiency" these two characteristics are essential for any good Goveanment or of any good governmental programme. But I submit sir,that these are relatiputerms. Cleanliess implies absence of corruption' absence of nepotism, absence, of poverty these three things should be there and it is very difficult to visualise any Government completely free from all kinds of these maladies. It is also very difficult for any administration to be free from these three things, but I think it is possible and I belive that the present Government headed by a person with whom I have the privilege of close association of 25 years, who suffered as an

ordinary industrial worker, who knew that "Want" is, and what poverty is and who passed through the mills and reached heights-landed on the Everest, occupied the highest position, the man who is endowed with tremendous ground-to-earth commonsense-he knows the sufferings of the down-trodden and undoubtedly he will act for the downtrodden. The Government under such a gentleman, I am confident, would be more cleaner administration than what we have seen.

With regard to the efficiency, the problem is to reconcile the politics and the Civil Serivces. There two should be maintained with impartiality and balance. This problem of proper relationship between administration and the politician is a long standing problem. We have heard our great leader Smt. Indira Gandhi's speech recently, to the I.A.S. selected batch. She exhorted them not to submit themselves to political pressures and that is the fundamental duty of the Civil Servants. But we always maintain our party positions, we have our own demands and committments. We made certain promises to our political constituencies in the administration and the administrators should not totally immune to our pressures-because our pressures are not for personal benefits. The Policy and Programmes should be ours and its implementation should come from us and the routine administration should be done by the Civil Servants. We must amend the beaurocracy we must bring pressure on the administrative machinery. For this kind of political pressure the Civil Servant should be free. But ofcourse there are cases and so it is a question of a nice balance. There should be routine and impartial administration. So, I hope this Government would bestow some thought on proper reconciliation and proper relationship between the Administration and between the Politician; and this Government would make contribution towards that kind of efficiency and I hope we will have a cleaner and more efficient Government during the year, which will successfully implement the Plans mentioned in His Excellency's address and once again I thank His Excellency the Governor and I beg to resume my seat.

(శ్రీ) సి.హెచ్. కాశయ్య (కొత్తగూడెం) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞత తెలుపుతూ గౌరవసభ్యులు అంజనేయశర్మ గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. మన రాష్ట్రంలో నూతనంగా వేరే నాయకత్వం క్రింద ప్రభుత్వం ఏర్పడి 100 రోజులుగా పని చేస్తున్న విషయం మన మందరం గమనించినాము. గవర్నరుగారు తమ ప్రసంగంలో అంజయ్యగారి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం అవలంభించే విధానాలను అమలు చేయబోయే కార్యక్రమాలను, వాటి వివరణతో కూడిన అనేక విషయాలను క్లుప్తంగానే ఐనప్పటికి సమగ్రంగానే వివరించడం జరిగింది. ఇంకా ఎక్కువ వివరాలలోనికి పోతే చాలా పొడుగు ప్రసంగంగా అయ్యేది. అంత సుదీర్ఘమైన ప్రసంగం కాకుండా అన్ని విషయాలను క్రమంగా కూర్చి తమ ప్రసంగంలో గవర్నరుగారు 1-00 p. m.

ప్రస్తావించడం జరిగింది. ప్రజా స్వామిక వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనప్పటికి, నాయకత్వం వహించే వారెవరైనప్పటికి, ఏ మార్పులు వచ్చినా వాటి ఫలితం ఏ విధంగా ఉంటుంది అనేది మన దేశ ప్రజలు ఆలోచించే దశకు వచ్చారనేది గత చరిత్ర మనకు రుజువు చేసింది. మధ్యలో జరిగిన ఎన్నికల ఫలితంగా అనేక సంవత్సరాలుగా పరిపాలించిన ప్రభుత్వాలు పడిపోవడం, ఇతర ప్రభుత్వాలు రావడం, ఆ ప్రభుత్వాలు చేసిన పనులను కూడా ప్రజలు పరిశీలించడం, తరువాత ప్రజలు మరల నిర్ణయాలు తీసుకోడం మనం ఇటీవల కాలంలో గమనించాము. చాలా సంవత్సరాల తరువాత ప్రజా స్వామిక విధానంలో పెట్టుబడిదారీ వ్యవస్థ బలంగా ఉన్న భారతీయ వ్యవస్థలో ఒక సామాన్యమైన వ్యక్తి, సామాన్యమైన కార్మిక నాయకుడు ఆంధ్రప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా రావడం ప్రజలకు ఎంతో సంతోషాన్ని ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసాన్ని కలుగ చేసింది. ప్రజా స్వామికం పట్ల సామాన్య జనానికి విశ్వాసం ఇంకా పెరగడానికి దోహదం చేసిందని కూడా చెప్పవలసి ఉంది. అంజయ్య గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత రాష్ట్రంలో ఉన్న కోట్లాది సామాన్య ప్రజానీకంలో వచ్చిన ఒక విధమైన నూతన ఉత్సాహాన్ని మీరూ గమనించారు, మేమూ గమనిస్తున్నాము. ప్రజలలో విశ్వాసం ఏర్పడి ఆశలు పెరిగాయి. అనేక సంవత్సరాలుగా తమ ఆర్థిక, సాంఘిక అభ్యున్నతి కోసం, గుర్తింపు కోసం పోరాటం చేస్తూ వచ్చిన శక్తులు నోరు లేని మూగజీవాలుగా ఆశలతోనే జీవించే సామాన్య ప్రజానీకంలో, తమ ఆశలు తీరతాయనే భావం, విశ్వాసం మన రాష్ట్రంలో కలిగిందంటే అతిశయోక్తి కాదు. సామాన్య ప్రజానీకం స్థానిక కారణాల వల్ల ఏ పార్టీలతో సంబంధం కలిగి ఉన్నప్పటికి, ఏ పార్టీలతో కలిసి పని చేస్తున్నప్పటికి, మొత్తం ప్రజానీకంలో ఇటువంటి ఆశలు ఉన్నాయంటే ఏమీ అతిశయోక్తి కాదు, ఈ ఆశలు నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది. ముఖ్యమంత్రి ఏ విధంగా ఆలోచిస్తున్నారనేది కూడా ప్రజలు గమనిస్తున్నారు. వందరోజులు ఈ ప్రభుత్వం నడిచిన తరువాత ప్రజలలో ఉండే మనోభావాలు చూస్తే వారి విశ్వాసం పెరుగుతున్నదే తప్ప తగ్గటం లేదు. సన్నగిల్లడం లేదని నేను ధైర్యంగా చెప్పగలను. అంజయ్యగారు నాయకత్వం చేపట్టిన తరువాత ఏ పెద్ద సమస్య వచ్చినప్పటికి ఆ సమస్యను సత్వరం పరిష్కారం చేయాలనే ఆదుర్దా వారిలో కనిపించింది. సమస్యలను వాయిదా వేసి వాటంతట అవే పరిష్కారం అవుతాయనే ధోరణి, కాలానికి వదిలిపెట్టే ధోరణి, లేకుండా అర్ధరాత్రి వరకయినా, తెల్లవారుజాము వరకయినా, సంప్రదింపులు జరిపి సమస్యలను పరిష్కారం చేయాలనే పట్టుదల, దీక్ష అంజయ్యగారు ఈ కొద్దికాలంలో ప్రదర్శించడం పేర్కొనదగిన విషయం అని మనవిచేస్తున్నాను.

రైతులకు సంబంధించిన సమస్య వచ్చింది. ఈ సమస్యలు చాల కాలముగా వుంటున్నవి. ప్రపంచ వ్యాప్తముగా వచ్చిన ఆర్థిక సంక్షోభఫలితముగా మన దేశములో అందులో మన రాష్ట్రములో వచ్చిన ఈ గడ్డు పరిస్థితిని, రైతులలో తీవ్రమైన ఆందోళన వున్న పరిస్థితిని గమనించిన తరువాత ఆ సమస్యలను ఇటు కాంగ్రెస్ పార్టీ వారు, అటు ప్రతిపక్షాలవారు తీసుకొని ముందుకు వస్తున్న

సమయములో సమస్యలను వాయిదా వేయడమనే ఉద్దేశ్యము లేకుండా ప్రతిపక్షాల నాయకులతో కొన్ని రోజులుగా సంప్రదింపులు జరిపి భారతదేశములోనే మొట్ట మొదటిసారిగా రైతుల న్యాయమైన కోర్కెలను పరిష్కారము చేసిన కీర్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి దక్కినదని మనవిచేస్తున్నాను. మన సమస్యలను ఏ ప్రభుత్వమూ పట్టించుకొనడంలేదనే నిరాశ, నిస్పృహ రైతులలో కన్పిస్తున్న సమయములో ఆంధ్రప్రదేశ్‌లో వున్న కాంగ్రెస్ ఐ ప్రభుత్వము మన సమస్యలను పరిష్కారం చేస్తుంది. ఈ దేశానికి నాయకత్వము వహిస్తున్న ఇందిరా గాంధిగారు చాల ఆదుర్దాతో వున్నారనే అభిప్రాయము రైతులకు కల్గినది. చెరుకు పండించే రైతు స్థితి ఎంతో కఠినముగా వుంది. వడ్లు పండించే రైతుకు గిట్టుబాటు ధర లేక ఎంతో తీవ్రమైన యిబ్బందులలో వున్నాడు. 2, 3 సంవత్సరాలనాడున్న పరిస్థితిని అర్థము చేసుకొంటే పరిస్థితి అర్థమవుతుంది. ఈ ప్రభుత్వం వెంటనే వారిసమస్యలను పరిష్కారముచేసి రైతులు, వ్యవసాయ వృత్తిపైన ఆధారపడివున్న కోట్లాది కూలీలకు ఒక రకమైన ఊరడింపు కలుగచేసింది, యన్.జి.ఓ.ల సమస్య. వారి సమస్యలను ఎట్లా పరిష్కారము చేస్తారు, అసలు పరిష్కారము చేయగలరా? చేయగలిగిన తాహతు ఈ ప్రభుత్వానికి వున్నదా అని ప్రశ్నించినవారు, అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని హేళన చేయాలనే ఉద్దేశ్యముతో వున్నవారు ఎన్నో ఆశలతో ఎదురు చూశారు. కాని మన ముఖ్యమంత్రిగారు చాలా చతురతతో 200 రూపాయలు జీతము సంపాదించే చిన్న ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి తెలిసిన వ్యక్తి కాబట్టి సమస్యను పరిష్కరించి సమ్మెను నివారించగలిగారు. ఉద్యోగులు సమ్మెచేసినా 2, 3 మాసాలు సమ్మె చేయడం సాధ్యము కాకపోవచ్చు. ఆ సమ్మెవల్ల లక్షల కుటుంబాలు బాధ పడడమే కాకుండా, ప్రభుత్వ యంత్రాంగం స్తంభించిపోవడమే కాకుండా, అనావృష్టితో కొన్ని ప్రాంతాల ప్రజలు బాధపడుతున్న సమయములో ఈ ప్రభుత్వము చక్కగా వారి సమస్యలను పరిష్కరించడం జరిగింది. ప్రభుత్వానికి వున్న పరిమిత వనరులను చూసుకొని పంపిణీ చేయవలసిన అవసరంవుంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించారు. అన్నింటికన్న ముఖ్య సమస్యలు ఉదయం 8 గంటలనుంచి 2 గంటల వరకు వున్న పనివేళల మార్పులు, వారానికి 5 రోజుల పని వల్ల ప్రజలలో ఒకరకమైన ఆందోళన వుంటూ వచ్చింది, ఈ యిబ్బందులను తొలగించి రాష్ట్ర ప్రజలకు ఈ ప్రభుత్వము ఊరట చేకూర్చినది. వారానికి 6 రోజులు ప్రభుత్వ కార్యాలయాలు పని చేయడం వల్ల ప్రజలలో చాల సంతృప్తి ఏర్పడింది. ఇది ఒక ప్రజా విజయమని మనవిచేస్తున్నాను. దీనిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి అంజయ్యగారు ఈ రాష్ట్రానికి సాధించి పెట్టడం జరిగింది. ఆరవ ప్రణాళిక పెట్టుబడి, దానిని అమలుచేసే తీరుపైన ఆధారపడి వుంది. వీటి కార్యక్రమాలను 5వ ప్రణాళికతో పోల్చుకొని చూస్తే సగము కంటే ఎక్కువ పెట్టుబడిని ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు ప్లానింగ్ కమీషనుతో చర్చించి 3100 కోట్ల రూపాయలతో ప్రణాళిక పెట్టుబడిని సాధించగలిగినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం వుంది. ఈ ప్రణాళికలో క్రమబద్ధమైన కార్యక్రమాలను తీసుకొని ఈ సమాజములో వున్న ప్రజల పరిస్థితులను అర్థము 1-10 p. m.

చేసుకొని ఏ కార్యక్రమాలకు ప్రాధాన్యము యివ్వాలనేది అన్వేషించవలసిన అవసరం వుంది. అన్ ఎంప్లాయిడ్ యూత్ పెద్ద సమస్యగా ఏర్పడిన పరిస్థితి వుంది. పని చేయడానికి శక్తి వున్నప్పటికి చేయడానికి అవకాశం లేకుండా వున్న కోట్ల అన్ ఎంప్లాయిడ్ అగ్రికల్చరల్ లేబరును దృష్టిలో పెట్టుకొని ఎంప్లాయిమెంటుకు ప్రాధాన్యము యిచ్చి 6వ ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఇది చాల సముచితమైనది. ఎక్కువగా ప్రయోజనము కల్గించేదని మనవిచేస్తున్నాను. ఈ ప్రణాళికలోనే బలహీనవర్గాల వారి కార్యక్రమాలపై మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకరించే పని చేస్తున్నది. ఇంకాఎంతో చేయవలసివుంది. వారి ఆర్థిక స్థితి మెరుగు కావాలనే కోరిక వుంది. ఈ కార్యక్రమాన్ని అమలు చేయకుండా వాయిదా వేస్తే సమాజములో తీవ్రమైన సంఘర్షణలు వచ్చే ప్రమాదము వుంది. దీనిని అమలు చేయడంద్వారా సమాజములో అశాంతి లేకుండా, ఆందోళన పెరగకుండా కాపాడడానికి అవకాశము వుంటుంది. బలహీనవర్గాల అభివృద్ధికి 6వ ప్రణాళికలో ప్రాధాన్యము యివ్వడం జరిగింది. 3 లక్షలమందికి ప్రతి సంవత్సరం ఇళ్ళ సౌకర్యము కలుగచేస్తామన్నారు. ఇల్లు కట్టుకొనడానికి ప్రస్తుతం యిచ్చే రు. 400 లు చాలదు. పెరిగిన ధరల దృష్ట్యా దానిని రు. 1000 ల వరకు యివ్వాలనే నిర్ణయాన్ని ఈ ప్రభుత్వం చేయడం చాల సమంజసము, సముచితము. ప్రతి జిల్లాలో ఈ సంవత్సరం 5 వేల హరిజన కుటుంబాలలో వున్న యువకులకు ఉపాధి కల్పించే కార్యక్రమాలను తీసుకొనడం జరిగింది. దానివల్ల క్రింది స్థాయిలోవున్న వారికి మంచి జరగడానికి అవకాశం ఉంది. ఇర్రిగేషన్ అండ్ పవరు కు హెచ్చు ప్రాధాన్యము యిస్తున్నాము. సామాన్య ప్రజలను దారిద్ర్య రేఖనుంచి పైకి తీసుకురావాలంటే ఇరిగేషన్ అండ్ పవరుకు ఎక్కువ కేటాయించి గ్రామాలలో జీవించే ప్రజల స్థితిగతులను మెరుగుపరచడము అవసరం. ఇర్రిగేషన్‌ను 188 కోట్లు వరకు కేటాయించినప్పుడు చిన్న చిన్న నీటివనరుల అభివృద్ధితోబాటు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న శ్రీశైలం, కుడి కాలువ, పోలవరం ప్రాజక్టులను పూర్తి చేయాలని సంకల్పించడం జరిగింది. దిక్కు లేని ముసలివారిగురించి ఎవ్వరూ పట్టించుకోరు. కాని ఈ ప్రభుత్వం లిబరల్ గా ఫండ్స్ కేటాయించి, వయస్సుతో నిమిత్తం లేకుండా ఓల్డ్ ఏజ్ పెన్షన్ సౌకర్యమును కలుగచేయాలనే నిర్ణయం తీసుకొనడం జరిగింది, బలహీన వర్గాలకు, సమాజములో వున్న యితర వర్గాల వారికి మేలు చేయాలనే ప్రయత్నం ఈ ప్రభుత్వంచేస్తున్నది ఎలక్ట్రిసిటీ విషయంలో ఒకమాట చెప్పవలసి వుంటుంది. 7, 8 సంవత్సరాలుగా మన రాష్ట్రములో బాగానే పురోగమిస్తున్నాము. ఈ సంవత్సరం విజయవాడలో థర్మల్ స్టేషన్‌ని ప్రారంభించడం, నాగార్జునసాగర్ దగ్గర పంప్డు స్టోరేజి ద్వారా 100 మెగావాట్లు సాధించడం ద్వారా ఇతరరంగాలలో అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదము చేస్తుంది. అంజయ్యగారి నాయకత్వంలో మన రాష్ట్రప్రభుత్వం అన్ని రంగాలలో ప్రత్యేకమైన కృషి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ చిత్తశుద్ధికి ఒకే ఒక నిదర్శనను చెప్పుకొనవచ్చు. లోక్ ఆయుక్త, ఉప లోక్ అయుక్త బిల్లును ఈ సమావేశంలోనే తీసుకువచ్చి

చేస్తామని నిర్ణయం తీసుకోనడం విశేషమైన విషయం. ప్రజాస్వామ్యంలో మంచి వాతావరణం కలిగించడానికి దోహదము చేస్తుందని చెబుతూ శ్రీ అంజనేయశర్మ గారు ప్రవేశపెట్టిన గవర్నరుగారి ప్రసంగానికి తెలుపు అభినందన తీర్మానమును బలపరుస్తూ శలవు తీసుకొంటున్నాను.

1-20 p. m.

శ్రీ గౌతు లచ్చన్న :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం సాంప్రదాయ సిద్ధంగా ప్రభుత్వం చేసిన పనుల గురించి కంటే ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చు కొనటానికే ఉపయోగపడుతున్నది. ఇప్పుడు ప్రత్యేకంగా నేను మనవిచేసేది గవర్నరుగారు గత పదిమాసాలలో ఏడు రోజులపాటే శాసనసభను పిలువవలసిన పరిస్థితి ఎందుకు కల్గిందో వారి ప్రసంగంలో చెప్పకపోవడం లోపమని మనవిచేయక తప్పదు. రాజ్యాంగ చట్ట నిబంధనలను పాటించటానికి శాసనసభను సమావేశ పరుస్తున్నారు తప్ప రాష్ట్ర జనాభాలో మూడింట రెండు వంతులు కరువు కాటకాలతో, వరదలతో ఈతిబాధలు పడుతుంటే వారి సమస్యలను చర్చించటానికి ఇక్కడ అవకాశం కల్పించలేకపోయారు. రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారు తప్ప ప్రజా సమస్యలను చర్చించటానికి ఉపయోగించుకోవడం లేదని మనవిచేస్తున్నాను. ఇంతకుముందే పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద జరిగిన చర్చలో అయ్యపురెడ్డిగారు చాలా చక్కగా మాట్లాడుతూ మేమంతా ప్రజా ప్రతినిధులం, ప్రజలందరూ ఢిల్లీ వెడుతున్నప్పుడు మేమూ వెళ్ళకపోతే ప్రమాదము కాబట్టి వాయిదా వేసుకున్నామని చెప్పారు. కిసాన్ ర్యాలి జరగడం మంచిది కాదని నేను చెప్పడంలేదు. అధిక ధరలలో గిట్టుబాటు ధర ఇవ్వటానికి అంగీకరించకుండా, 200 రూపాయలు టన్ను చెరకు ధర నిర్ణయించండి అంటే 185 రూపాయలే వుండాలి అని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం, గిట్టుబాటు ధరల గురించి ఏమీ చెప్పని కేంద్రప్రభుత్వం కిసాన్ ర్యాలి జరుపుతున్నదంటే వారి నేదో ఉద్ధరిస్తారని ఆశపడ్డాను. తీరా అక్కడ చూస్తే మీరు ఆందోళన చేస్తే లాభంలేదు, మీ గురించి మేము బ్రతికి వున్నామని నమ్మండి, మేము వున్నంతవరకూ మీరు బ్రతికి వున్నట్లే అనుకోండి అని చెప్పడం తప్పితే కిసాన్ ర్యాలిలో ఏమి జరిగిందో చెబితే సంతోషిస్తాను. అధికార పక్షం కూడా రైతు సేవలో పోటీ పడుతున్నందుకు సంతోషిస్తాను. కాని రైతులను మోసం చేయటానికి ఇలాంటి మాయలు చెప్పడం న్యాయంకాదు. 205 నుండి 350 రూపాయలకు పంచదార రేటును పెంచటానికి ఒప్పుకున్న ప్రభుత్వం చెరకు ధరను పెంచటానికి ఎందుకు ఒప్పుకో లేదు? గత శాసనసభ బడ్జెటు సమావేశం తరువాత ఈ సమావేశం లోపు ఏడు రోజులు మాత్రమే సమావేశం జరిపి సభపట్ల చూపవలసిన గౌరవం చూపకపోవడం గర్హించవలసిన విషయమని మనవిచేస్తున్నాను. అఖిలపక్షం కార్యాచరణ సమితి వారితో మొట్టమొదట మాట్లాడవలసి వచ్చినప్పుడు ప్రతిపక్షం వారి సంఖ్య మా మంత్రివర్గంలో సగం కూడా లేదు. వారితో మాట్లాడవలసిన అవసరం ఏమున్నది అని భీకరమైన మాటలు చెప్పారు. అఖిల పక్ష కార్యాచరణ సమితి మద్దతు ఎంతో తెలుసుకున్న తరువాత సంప్రదింపులకు వచ్చారు. ఒక ఎగ్రిమెంటుకు వచ్చారు కాని అది అమలులోకి రాలేదు. అమలు చేసిన జి. ఓ.లు టేబుల్ మీద పెడతామని అన్నారు. 20వ తేదీ పెడతారని అనుకున్నాము కాని 24వ తేదీన కూడా పెట్టలేదు. దుర్భర పరిస్థితులపై ఒక వైట్ పేపర్ ఇస్తామని గవర్నరు

గారి స్పీచ్‌లో చెప్పారు కాని ఎప్పుడు ఇస్తారో తెలియదు. అధికార పక్షం ఒక పని చేసి, తరువాత చెప్పాలి కాని చెప్పింది చేయకుండా చేశామని అబద్ధం ఆడటం పొరబాటని మనవిచేస్తున్నాను. ప్రతి ముఖ్యమంత్రి రాగానే మొదటగా పంచాయితి సంస్థలకు, సహకార సంఘాలకు ఎన్నికలు జరుపుతాం ఆరు మాసాలలో జరుపుతాం అని చెప్పడం అలవాటయిపోయింది, జరపకపోవడం దురలవాటుగా మిగిలిపోయింది. గవర్నరుగారి ప్రసంగంలో వాటి గురించి ఏమైనా చెబుతారేమోనని ఆశించాను. సర్పంచుల జీవితాలను సర్పాలుగా పెంచుతున్నారు. కొత్తగా వచ్చిన పంచాయితిరాజ్ మంత్రిగారు చురుకుగా పనిచేసేవారు, పట్టుకుంటే వదలని వారు. ఈ స్థానిక సంస్థల గురించి ఏమి చేస్తారో ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నారు. ఎన్నికలు జరుపుతారో లేదో లేక మార్కెటింగ్ కమిటీల మాదిరి రద్దు చేస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. మేము చాలా ఆశాభంగం చెందాము, 62 మంత్రులను చూడగలిగే అదృష్టం వచ్చిందనుకున్నాము. ఇప్పుడు 45 మందిని కూడా చూసే అవకాశం కల్పించడము లేదు. కొంతమంది వున్నారు, కొంతమంది వెళ్ళిపోయారు. 62 మందిని ఎందుకు వేశారో, 45 కు ఎందుకు కుదించారో అర్థం కాకుండా వుంది. ఎందుకు కుదించవలసివచ్చిందో ప్రజానీకానికి చెప్పవలసిన అగత్యం వుంది. కొంతమంది మంత్రులయిన వారు ఈరోజు మాజీ మంత్రులుగా శాసనసభకు రావడం జరిగింది, మంత్రులయిన వారిని మంత్రులుగా శాసనసభకు చూపకపోవడం ప్రివిలేజ్ క్రిందకు వస్తుందేమోనని అనుకుంటున్నాను. ఈ విషయంలో లా తెలిసిన శ్రీనివాసులు రెడ్డి గారు నాకు సలహా ఇస్తే నేను ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయటానికి ఆలోచిస్తాను. మంత్రులను శాసనసభకు చూపకుండా రద్దు చేయడం ఎంతవరకూ సబబో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వారియొక్క మంత్రివర్గ నిర్మాణంతో మన రాష్ట్రంలోని కరువుకాటక పరిస్థితులు గాలికి కొట్టుకుపోయాయి. సుదీర్ఘంగా పని చేస్తున్నామని వ్రాస్తున్నారు. ఏమి చేస్తున్నారో తెలియదు. శాసనసభా సాంప్రదాయలను గురించి మాట్లాడుకొన్నప్పుడు శ్రీనివాసులురెడ్డి గారు చాలా యుక్తియుక్తంగా, లాలో వారికి వున్న అనుభవాన్ని బట్టి వారు సమాధానం చెప్పారు. ప్రతిపక్షంలో వుండి ప్రతిపక్షముగా కాకుండా అధికార పక్షానికి మద్దతు ఇస్తున్న వారికి పదవులు యిచ్చాము కాని ప్రతిపక్షంగా వ్యవహరించిన వారికి ఇవ్వలేదు. ఇప్పుడూ ఇవ్వలేము అని వారు అన్నారు. డిఫెన్సును బలపరచడానికి దీనిని ప్రజాస్వామ్య సాంప్రదాయముగా పాటిస్తున్నట్లు వారు భావిస్తున్నారేమో నాకు తెలియదు.

1-30 p.m. శ్రీ బి. రామారావు:— అధ్యక్షా, శ్రీనివాసుల్ రెడ్డిగారు పక్షుస్మారంలో మా పార్టీలో.........

శ్రీ గౌతు లచ్చన్న:—వారు శ్రీనివాసులు రెడ్డిగారి తరఫున వకాల్తా పుచ్చుకున్నారా? శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పింది, ప్రతిపక్షములో వుండి రూలింగు పార్టీకి మద్దతుగా వున్నప్పుడు డిప్యూటి స్పీకరు పదవి యిస్తారనే వుద్దే

శముతో మాట్లారేమో తెలియదు. ప్రజాస్వామ్యములో యిది తప్పుడు సాంప్రదాయం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— నేను ఆ ఉద్దేశముతో మాట్లాడలేదు.

శ్రీ గౌతు లచ్చన్న:— పోతే ఒక సాంప్రదాయం గురించి మనవి చేయాలి. వెనుక ఎన్ని సార్లు చెప్పినా అది అమలు జరుగడం లేదు. శాసన సభ్యులు మంత్రులకు లెటర్సు వ్రాస్తే ఎక్నాలెడ్జ్‌మెంటు రావడం పరిపాటి అయింది. పరిశీలించి చర్య తీసుకో బడుతుందని సెక్రటరీకి పంపించామని వస్తుంది తరువాత పరిశీలన ఏమి అయిందో మంత్రిగారికి తెలియవలసిన అవసరం లేదు. ఏదో ఒక అసిస్టెంటు సెక్రటరీ లేక డిప్యూటి సెక్రటరీ నుండి సంవత్సరం, సంవత్సరమున్నర తరువాత ఫలానా సమయంలో యిచ్చిన దాని పరిస్థితి యిది అని జవాబు రావడం. ఇప్పటికైనా పరిస్థితిని మార్చండి— శాసనసభ్యుల మీద గౌరవం వుంటే....

మిస్టర్ చైర్మన్:—లచ్చన్నగారు, మీరు రేపు అర గంట మాట్లాడండి.

శ్రీ గౌతు లచ్చన్న:—అదేమిటండి, గవర్నరుగారు నోటీసు యిచ్చి రద్దు చేసినట్లుగా నాకు 1-45 నిమిషాలవరకు మాట్లాడవచ్చని, యిప్పుడు ఇట్లా చెబుతున్నారు. అసలు న్యాయంగా మాట్లాడవలసింది సుందరయ్యగారు. నేను వూరు వెడుతున్నాను. రేపు వుండడం లేదు.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు:— లచ్చన్నగారు మాట్లాడి వెళ్ళిపోతే ఎట్లా? మా మాటలు వారు వినరా ?

శ్రీ గౌతు లచ్చన్న:— విని విని విసిగిపోయినాము. మీ మాటలు ఎవరు అధికారములో వుంటే వారి భజన చేసే మాటలే గదా. అందరికి తెలుసు. అందుకని యీ సాంప్రదాయం గురించి చాలా సీరియస్ మేటర్‌గా మనవి చేస్తున్నాను. ఫ్లోర్ లీడరు లేరు. వరాప్ లీడరు లేరు. వారిద్దరి దృష్టికి వస్తే బాగుంటుంది. శాసనసభ్యుడు వ్రాస్తే—ఆ పార్టీయా పార్టీ అని కాదు—కనీసం అయిన మర్యాద—వచ్చిన వుత్తరానికి ఎక్నాలెడ్జ్‌మెంటు కాదు, స్పష్టమైన రిప్లయి మంత్రిగారి సంతకముతో రావాలి. అది మర్యాదను పాటించినట్లువుతుంది. సాంప్రదాయాల గురించి స్పీకరు గారికి చెప్పవలసిన అవసరం లేదు. శివషణ్ముఖపిళ్ళెగారు స్పీకరుగా వుండేవారు. 1948లో నేను మొట్టమొదట శాసనసభ్యుడిని అయినప్పుడు చూచిన వారి సాంప్రదాయాల గురించి చెప్పాలి. ఎవరైన మెంబరు క్వశ్చన్ యిస్తే కాల్ఎటెన్షన్ యిస్తే ఎడ్జర్న్‌మెంటు మోషను యిచ్చినా, యిది సరిగా లేదని సెక్రటేరియట్ త్రిప్పి పంప లేదు. ఆ మెంబరును తన ఛాంబరులోకి పిలిపించి యిలా వ్రాయాలని చెప్పేవారు. సభ్యులు వ్రాసినవి వంటివి. టెక్నికల్‌గా కూల్చుతు సరిపోలేదని రిటర్న్ చేయడం వారు స్పీకరుగా వున్నపుడు జరుగలేదు. ఆయన స్పీకరుగా వున్నపుడు మేము ఆదరం పొందాము. ఆయన స్పీకరు కావడముతోనే స్టాన్ పార్టీ పొజిషన్ తీసుకున్నారు. 46లో కాంగ్రెస్ వారైనా లేరు. 52లో యిండిపెండెంట్‌గా వుంటానన్నారు.

అయినా కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోలేదు, పోటీపెట్టింది. అయినా ఆయన యిండిపెండెంట్ గానే గెలిచారు, తరువాత మళ్ళీ స్పీకరు అయినారు. తరువాత సర్వీస్ కమీషనులో చేశారు, ఇప్పుడు స్వర్గస్తులైనారు. నాన్ పార్టీగా వుంటూ హుందాతనంగా ఏ భేదం లేకుండా ప్రభుత్వానికి యిబ్బంది కలగకుండా సభ్యులను గౌరవిస్తూ చక్కగా నడిపారు. ప్రస్తుత స్పీకరు గారు కూడ వారి పద్ధతులను అవలంభిస్తారని వారిని మరపించ గలుగుతారని ఆశిస్తున్నాను.

పోతే యీ ప్రసంగములో వంశధార వరదల గురించి చెప్పారు. భీభత్సం గురించి చెప్పారు. కాని ప్రత్యామ్నాయంగా చేయవలసిన కనీస కార్యక్రమాల గురించి. వంశధార రెండవ దశ గురించి ప్రస్తావనే లేదు యీ గవర్నరు ప్రసంగములో. ఎందుకు మరిచిపోయినారో తెలియదు. ఇందులో విశాఖపట్నం ఫ్యాక్టరీ గురించి చాలా మాటలు చెప్పారు. కాని ఆరవ ప్లానులో పోలవరము ప్రాజక్టు గురించి ఎలాట్ మెంటు లేదు. అది లేనప్పుడు ఏ విధంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి చేయగలుగుతారు? విశాఖ ప్రథమ దశ ఎలాట్ మెంటు 70 కోట్లు వుంటే 35 కోట్లకుతగ్గించింది కేంద్ర ప్రభుత్వం. దాని గురించి ప్రస్తావన లేదు. అటువంటప్పుడు విశాఖకు ప్రాథమిక చర్యలు సాగుతున్నాయంటే అర్థం లేని మాట. పారిశ్రామికంగా పురోగమించబోతున్నాము, త్వరగా పోతున్నామన్నారు. జనతా పార్టీ కాలములో జిల్లాపారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేశారు. అవి ఇప్పుడు ఏమి అయినవో తెలియదు. ప్రతి తాలూకాకు చిన్న తరహా, తాలూకాకు జిల్లాకు మధ్యన వుంటే అటువంటి ప్రదేశములో మధ్య తరహా, మరి జిల్లాకు భారీ పరిశ్రమ అన్నారు. మరి ఆ ఏర్పాట్ల గురించి స్కీమ్సు లేవు, ఏదో చేశామంటున్నారు. బీబీ నగర్—నడికూడె రైల్వే లైను కనస్ట్రక్షను పూర్తి అయిపోయింది. మంత్రిగారికి వ్యవధి లేక దానిని వాయిదా వేస్తున్నారు. ఆ మంత్రిగారు కాకపోతే మరో మంత్రిగారు రావచ్చుగదా. ఆ మంత్రి గారికి సమయం లేకపోతే ఆ పని ఆగవలసిన అవసరం ఏముంది? మనకు ఎలక్ట్రిక్ రైల్వే లైను వచ్చింది. కొత్త యింజన్లు వున్నవి. కాని 14 సంవత్సరాలు వాడుకున్నవి మనకు యిక్కడికి పంపించారు. రైల్వే డిపార్టుమెంటుకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముకు కేంద్ర స్థాయిలో ఏమీ వున్నట్లు లేదు. ఆలాంటి దానికి సర్వీసు కమీషను వుంది. ఆరు కోట్లు వున్నారు ఆంధ్ర ప్రదేశ్ లో మరి యిందాక స్పీకరుగారు అన్నట్లు ఏ ప్రక్క చూచినా స్వపక్షం—వారు స్పీకరు అయిన తరువాత స్వపక్షం అన్నారు. సర్వీసు కమీషనుకు పనికి వచ్చే తెలుగువాడే కన్పించడం లేదా? ఆంధ్ర ప్రదేశ్ లో సర్వీసు కమీషను చైర్మన్ కు పనికి వచ్చే తెలుగువాడు లేడా? ఇందిరా కాంగ్రెస్ వారు లేరా? దీనిని గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించదని అడుగుతున్నాను.

ఉపాధి కల్పనా పథకాల గురించి వ్రాసారు. బ్రహ్మాండంగా చేస్తున్నామని అన్నారు. స్టీల్ ప్లాంటులో జరిగే రిక్రూట్ మెంటులో ఆంధ్రులకు ఏమి న్యాయం జరుగుతున్నదో చూడండి. ఇదే విధంగా ఒరిస్సాలో కాని బీహారులో కాని జరిగితే అక్కడినుంచి అధికారులు కదలి వెళ్ళగలరా? అసలు ప్రాంతీయ వారీగా పరిశ్రమల పంపకం ఎందుకు? ఆ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగాని

తీర్చడానికి ఆ పద్ధతి పెట్టామని కేంద్ర ప్రభుత్వ పాలసీగా అంగీకరించినా అమలులో న్యాయం జరగడం లేదు. కనిపించడం లేదు. భవనంపాడులో ఫిషింగు హార్బరు పనులు జరుగుతున్నాయని చెప్పారు. అచ్చట 8 సంవత్సరాల క్రితం ఎప్రోచ్ రోడ్డు ప్రారంభించారు, కాని ఇంతవరకు అది పూర్తి కాలేదు. అక్కడ సోడా యాష్ తయారు చేయుటకు ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషను వారు ఒక ప్రోగ్రాంను తలపెట్టి పెట్టుబడి పెట్టారు. కాని అక్కడ యాష్ లేదు. మట్టి లేదు. ఈ విషయంలో ఒక ప్రతినిధి వర్గం ఢిల్లీ కూడా వెళ్లింది. కేంద్ర ప్రభుత్వం సోడా యాష్‌కు పర్మిషను వచ్చింది. దీని విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

స్టీలు ప్లాంటుకు ఫౌండేషను స్టోన్ వేసిన తరువాత ప్రిలిమినరీ ఎస్టిమేట్సు అయిన తరువాత-శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని కుదించడం జరిగింది కాని అది ముందుకు వెళ్లడం జరుగలేదు. అక్కడ అల్యూమినియం ప్రోజక్టు గురించి ఇంకా ప్రిలిమినరి రిపోర్టు కాలేదు. దీని విషయం గురించి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

ప్రతి 2,000 మంది జనాభాకు ఒక చౌక దుకాణం చొప్పున రాష్ట్రమంతటా తెరవడం ద్వారా ప్రభుత్వ పంపిణీ విధానం పటిష్టవంతం చేయబడిందని చెప్పారు అది ఎక్కడైనా రుజువు చేయచేగలరా? చేయలేరు. ఇటువంటి తప్పుడు బుద్ధి ఎప్పుడు పుట్టింది మీకు? ఈ నాడు సిమెంటు వ్యవహారం చూడండి. వ్యవహారాన్ని కోర్టులో పడేసారు, ఈ నాడు బస్తాకు 75 రూపాయలు పెడితే ఎన్ని బస్తాలు అయినా దొరుకుతున్నవి బజారులో. అలాగే కిలోకు 12 రూపాయలు పెడితే కావలసినంత పంచదార దొరుకుతున్నది.

ఒక విషయం పేపర్లలో చూసి ఉంటారు. శ్రీకాకుళం, వైజాగ్ డిస్ట్రిక్టులలో 8 కోట్ల రూపాయలు విలువచేసే పామాలిన్ ఆయిల్ దుర్వినియోగమైనట్లు పేపర్లలో వచ్చింది. కొంత మందిని అరెస్టు చేసినట్లు కూడా వచ్చింది. దీనిలో ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టరు శ్రీగోపాల్ రెడ్డి గారు ఉన్నారని, వారిని కూడా అరెస్టు చేసినట్లు వచ్చింది. ఈ దేశంలో ఈ విధంగా జరిగిపోతున్నది. గ్రామాలతో డెలివరి ఇమ్మనే పద్ధతి ప్రవేశ పెట్టారు. అది ఎంత తక్కువ బరువు వున్నా డీలర్ ఒప్పుకోవాలి అందులో మరింత బ్లాక్ మార్కెట్ జరిగిపోతున్నది. సివిల్ సప్లయిస్ వారు సరఫరా చేసే నిత్యావసర వస్తువులన్ని అలాగే ఉంటున్నవి. వాటిలో అరాచకం జరిగిపోతున్నది. అధిక ధరలు ఉంటున్నవి.

శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని చెప్పారు. కాని అక్కడక్కడ కొన్ని సంఘటనలు లేకపోలేదని కూడా చెప్పారు. గవర్నరుగారి సందేశం యొక్క పవిత్రతను కాపాడాలని కోరుతున్నాను. అందులో తప్పులు, అబద్ధాలు వ్రాయడం ఉండకూడదు. జరిగినవి జరిగినట్లు వ్రాయండి. ఈ తీర్మానాన్ని అభినందించాలని తీసుకొని వచ్చారు. అభినందించడానికి ఇందులో అవకాశం కల్పించలేదు. అందుచేత ఇకముందైనా జరిగినవి జరిగినట్లు, చేసినవి చేసినట్లు చెప్పడం మంచిదని జరగనివి జరిగినట్లు చెప్పడం, చేయనివి చేసినట్లు చెప్పడం మంచిది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Chairman ;-The House now stands adjourned to meet again at 8.30 a. m. on 25th February, 1981.

(The House, then adjpurned till 8.30 a. m. on 25th Febry, 1981.)

## Appendix

### Addressed by Sri K. Abraham Governor of Andhra Pradesh

Mr. Chairman, Mr. Speaker and Hon'ble Members Of TheLegislature It is with great pleasure that I welcome you to this joint session of both Houses of Legislature which is special in more than one way. This year happens to be the Silver Jubilee Year of the formation of Andhra Pradesh. While we cannot fail to recall the services of great men like Sarvashri Potti Sriramulu, Swami Ramananda Tirtha and Tanguturi Prakasam Pantulu, through whose singleness of purpose and dedication the Stare has come to occupy the pride of place today among the States of the Indian Union; it is also an occasion to renew our pledge to the people to strive harder for their economic and social betterment. I am glad that the Silver Jubilee Celebrations have been planned in such a way as to focus attention on at least one important item of social or economic development every month so that during that month there is an intensive drive towards fulfilment of the targeted objective. Besides this the celebrations would also highlight the integrity and cultural unity of over 5-crore Telugus. It is also a matter of jubilation that the 2nd World Telugu Conference is proposed to be held at Kuala Lumpur from 15th April 1981, with the Andhra Association of Malaysia having agreed to host the conference.

We appear to be the special target of nature's fury every year in recent times. While in September the unprecedented floods in Vamsadhra in Srikakulam distrtct caused heavy damage to private and public property, the creeping shadows of drought have caused severe hardsihp to the people in larrge areas of the State, particularly in the Rayalaseema and Telangana regions. To mitigate the distress caused by these natural disasters, Government have been implementing a pakage of relief measures both immediate and long term providing work to the unemployed, intensifying programmes for the provision of drinking water and supplying fodder to cattle among other relief programes, details of which are set out in the white paper on Drought to be placed on the Table of the House. I have no doubt that in the coming months there would be a further acceleration in the tempo of execution of such programmes.

It is gratifying to note that the economy of the State has been able to withstand the strain caused by these natural calamities and is well set on road to progress and prosperity.

The Law and Order situation has been satisfactory. However the year did not pass off without its share of extremists trouble, students' agitation and communal tensions. Thanks so the timely and effective measures taken by Government, peace and public tranquillity have been generally maintained.

Against this backdrop, it has been possible to formulate the State's Sixth Five Year Plan at an impressive outlay of Rs. 3,100 crores and obtain Planning Commission's approval. This level of investment would be more than double the plan expenditure during the Fifth Five Year Plan. I am glad that in the formulation of the Sixth Plan, are-orientation of priorities with accent on provision of larger employment opportunities, a aevision minimum needs programme and schemes intended for the benefit of economieally and socially weakea sections have been.

The attainment of the Sixth Plan objective of a progressive reduction in the incidence of poverty and unemployment is possibie only through a well orchestrared programme of rural development designed to improve the economic and social life of the rural poor. My Government have devised a three pronged strategy to achieve this by (a) development of rural infrastructure through utilisation of existing resources; (b) provision of social consumption through a minimum needs programme such as safe-drinking water, education and medical and health facilities; including family welfare, and (c) transfer of rural poor out of low productivity agriculture into secondary and tertiary sectors.

Government's proposal to introduce the Employment Guarantee Scheme is a step in this direction. This scheme contemplates creating the required rural infrastructure by way of roads, school buildings, water supply. etc. The Employment Guarantee Scheme while generating purchasing power to the unemployed through productive employment would also create durable assets in the countryside.

The educational policy envisages an orientation of the educational system for social transformation, economic growth and modernisation. An important objective of the Government in the field of general education is the universalisation of elementary education which is proposed to be achieved in a phased programme. To facilitate mobility from primary to secondary education in a big way a number of upper primary schools have been upgraded into high schools. Government have also been paying special attention to school-less and backward areas of the State.. Government have introduced vocational

courses in 48 Government junior and degree colleges and in 23 private junior and degree colleges. Scholarships being given to the economically poor but meritorious students have been made substantial and a crore of rupees has been allocated for this purpose in 1980-81. It is proposed to maintain this tempo next year also. The Andhra Pradesh Residential Educational Institutions Society has expanded its activities by opening its 7th school in Keesaragutta in Rangareddy District from the current academic year. A masterplan for the development of sports has been formulated and will be implemented under the supervision of the Andhra Pradesh Sports Council. The Andhra Pradesh Government,s scheme of awards which are being given to college teachers has been extended to Oriental Colleges as well as Jawaharlal Nehru Technological University teaching staff. During the current year, 14 degree colleges have been permitted to be opened, 8 by Government and 6 by private management. An All India seminar on Examination and other Educational Reforms was held to have important aspects of Education examined by eminent educationists and administrators and to evolve guidelines for adoption by the Government. Three new polytechnics have been established at Nalgonda, Adilabad and Warangal. The one at Warangal is exclusively meant for women. An Institute of Leather Technology has also been established at Hyderabad.

My Government propose that at least 70% of the outlays of Medical and Health Department, out of the proposed Sixth Plan provision would be devoted to improve rural facilities under the minimum needs programme and other medical relief and Public Health schemes. With the sanction of the World Bank assisted India Population Project—II at an outlay of about Rs. 24 crores, the maternity and child health and family welfare programmes in the project districts would receive a new fillip.

With a view to providing all villages with assured supply of safe drinking water within the Sixth Plan period, rural water supply programmes have been strengthened. It is programmed to take up 2,351 bore-wells, 100 open wells, 918 mini/major P. W. S. schemes costing about Rs. 23.51 crores. Government have also re-organised the department by bringing all the Water supply Programmes under one Executive Engineer at the district level.

In the industrial sphere impressive progress has been achieved During the year about 107 letters of intent/registrations were received for establishing various chemical, engineering, electrical, electronic and mineral industries. Two major cement plants each of one million tonnes capacity are under construction. Sponge Iron India Limited, Paloncha, a joint venture of Central and State Governments went into

production during the year. A High Power Project Clearance Committee has been set up for expediting clearance of projects. Creation of infrastructural facilities for the Visakhapatnam Steel Plant has been progressing according to schedule. Land required, i.e. nearly 20,000 acres is being handed over to SAIL authorities and rehabilitation of 6,000 families in the first phase has been taken up.

Thanks to the sustained interest and the provision of required infrastructural facilities by Governmeet, work on the Carriage Repair Workshop at Tirupati has commenced.

With preparatory action having been completed at Kakinada, Nagarjuna Fertilizers and Chemicals Ltd. is at a decisive stage of its establishment.

Efforts are also being made for the location of an alumina plant with a capacity of 600,000 M. T. per annum with Russian collaboration in the Sixth Five Year Plan itself.

My Government have been laying considerable emphasis on irrigation in the State Plan. With an outlay of Rs. 136. 50 crores during 1980-81, it is programmed to create additional irrigation potential of 2.04 lakh hectares. Besides the on going projects, three major projects namely, *(i) Priyadarshini Jurala Project; (ii)* Polavaram Project; and (iii) Srisaliam right bank canal scheme are proposed for execution to correct regional imbalances in the State. The Department of ground water has accorded technical clearance for the sinking of 16,249 dug wells, 2,345 tube wells and the installation of about 29,000 pumpsets for implementation by Andhra Pradesh Co-operative Central Agricultural Development Bank and other financial institutions.

A Vital economic infrastructure for rapid industrialisation is the availabity of power. The power situation has shown improvement this year with the addition of 410 mega watts capacity which is the highest achievement so far in any year. The first pumped storage unit of 100 MW at Nagarjunasagar, the first of its kind in the country was commissioned in April, 1980 and the second unit in January, 1981. Under the Rural Electrification Programme 829 villages were electrified bringing the total number of villages electrified in the State to 17,200.

There is no gainsaying the fact that despite a deliberate structural shift towards industries, the State will have to rely mainly upon agriculture for some more years to come.

With recurrent droughts, floods and cyclones effecting large areas of the State and increasing costs of agricultural inputs, farmers in the atate have been facing considerable difficulty in keeping agriculture as

a productive and profitable occupation. With a view to keeping agriculture at the vanguard of our economic development, a package of relief measures benefiting the farmers and the agricultural labour was announced by the Government recently, the details of which are set out in the White Paper on Farmers Welfare to be placed on the Table of the House. The benefits include re-scheduling of short term and long term loans, exemption from payment of land revenue of holdings below, 10 acres dry or 5 acres wet, increase in the support prices of paddy, groundnut, sugarcane, etc. I have no doubt that these measures would benefit a great majority of the farming community and enthuse them for higher production and productivity.

About the current agricultural scenario, the foodgrains production this year, despite the adverse seasonal conditions, is expected to be as high as about 100 lakh tonnes against a target of 103 lakh tonnes A target of 104 lakh tonnes has been fixed for the year 1981-82. A major step that is being taken will be the introduction of the Training and Visit system of extension throughout the State with assistance from the World Bank. A massive programme is being undertaken for construction of 3,000 rural godowns and 100 marketing godowns at selected places at a total cast of Rs. 22.54 crores to provide storage facilities for farmers. The State has accepted as a Policy, building of agricultural market yards, within a distance of 25 kms each to provide necessary infrastructure for marketing of agricultural produce. A total number of 570 markets have been notified so far under the provisions of the Market Act.

Hon'ble Members will be happy to know that the National Dairy Development Board has sanctioned a vegetable oils project. Also a Federation of Co-operative Societies has been formed which will ensure distribution of vegetable oil in villages at a reasonable price. Timely supply of imported edible oils through the system has checked the rising prices and helped particularly the weaker sections. State District, Taluk and Village level committees have been constituted to ensure effective functioning of these fair price shops. The public distribution system has been revitalised by opening fair Price shops throughout the State at the rate of one shop for 2,000 population. Essential commodities like rice, wheat, sugar, edible oils, kerosene, soaps, matches are being distributed through these shops.

Under the Social Forestry Programme identified Scheduled Caste beneficiaries are being helped to earn an income of about Rs. 400 per month by raising tree seedlings. A scheme for the Andhra Pradesh State Civil Supplies Corporation making available firewood at a fair price through retail sale counters in twin cities and other selected centres

is being implemented and it is proposed to extend this to all other districts. Another notable feature is the grounding of a World Bank assisted cashew project in our State.

With a view to improving marine fishing, an integrated marine fisheries project has been launched with World Bank assistance. The Government of India have also cleared construction of a fishing harbour at Bhavanapadu in Srikakulam district for which model studies are being conducted in Central Water Research Station, Pune. The Andhra Pradesh Meat and Poultry Development Corporation with the assistance of Scheduled Caste, Backward Classes Corporation and Andhra Pradesh State Socialwelfare Board have undertaken establishment of sale booths for eggs and chicken in Hyderabad city.

Dairy development in the State is poised for a big leap forward with the signing of the agreement with the India Dairy Corporation, Barod for the formation of Andhra Pradesh Dairy Development Federation at the State level and Co-operative Societies at Village and district level in a phased manner for implementation of the operation flood-II programme. It is envisaged that the Corporation will provide a sum of Rs. 50 crores finalcial assistance for dairy development in the State with which seven major dairy processing units will be established. At the end of the programme in 1986, the liquid milk processing capacity will be increased from the present level of 6 lakh litres per day to 19 lakh litres per day in the whole State.

As a result of the policy announced by Government of India since October, 1980 all Panchayat Samithis in the State are covered under the Integrated Rural Development Programme, merging other programmes like SFDA except the Drought Prone Area programmes. It is envisaged that about 600 families will be covered per year block under the integrated programme. It is programmed to bring during 1981-82, 2 lakh families above poverty line with an investment of Rs.15 crores from State plan budget tapping another Rs. 15 crores from Government of India and raising institutional credit to the tune of Rs. 30 crores.

The centre-piece of our developmental efforts however continues to be the weaker section of the society. It is on this context that my Government accord paramount importance to the implementation of the 25-point Economic Programme. While the basic objective of this programme is comprehensive and integrated development, its central theme is the amelioration and upliftment of the weaker sections of the society. My Government believe that economic Independence for the weaker sections of the society particularly the Scheduled Casts, Schedued Tribes and Backward Classes is the key to their ultimate social

emancipation. As a part of this effort to bring about their economic independence, the Prime Minister has said down that 50% of Scheduled Caste families should be helped to crosi the poverty line in the Sixth plan period. Consistent with this, planned efforts are being made to assist at least 5,000 Scheduled Caste families in each district during the year 1980-81 by mobilising finance through the Andhra Pradesh Scheduled Caste Finance Corpration. For the year 1980-81, Rs. 4.31 crores are being made avilable to the Corporation to enable mobilisation of Central Assistance. A total sum of Rs. 75.82 crores has been earmarked under the Special Component plan for Scheduled Castes by various development departments out of the States plan. Our basic startegy for the Backward Classes and Scheduled Tribes being the same, increased outlays will be earmarked to the concerned Finance Corpration to help them mobilise institutional finances so shat they can ground viable schemes to provide increased income and gainful employment to a large number of people.

A clean living environment is essentlal for the development of Scheduled Castes, Scheduled Tribes and other Backward Classes. Hence my Government attach importance not only to the acquisition of houses sites for the needy but also the construction of houses for them. Under the sites and services programme, Government have enhanced the financial ceiling on construction of low cost houses from Rs. 400 to Rs. 1,000. With a view to augmenting housing facilities in urban areas, the guidelines for exemptions from the provisions of Urban Land (Ceiling and Regulation)Act,1976 have been liberaiised enabling persons without a house or house site in any of the urban Agglomerations in the State to acquire house sites not exceeding 300 sq. mts in extent from any surplus land holder. Under the Housing programme about 50,000 houses have been sanctioned in urban and rural areas involving a total outlay of nearly Rs. 25 crores.

1980-80 is also the International Year of the Disabled. While several programmes for this unfortunate group is under implementation, economicrehabilitation of handicapped persons and the oldand indigent would receive the special attention of Government. My Government have decided to provide an enhanced pensons of Rs. 30 under the old age pension scheme uniformly allover the State and to cover 1,50,000 pensioners each year. My Government have also fulfilled a long standing commitment by extending the benefits available to backward classes to Harijan converts regardless of generation.

In the field of housing and municipal administration, the Government have given the highest prority to environment schemes. The municipalities and corporation as well as the Hyderabad Urban